
ఛైర్మన్:– ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు· చెప్పాక మీ సూచనలు యివ్వండి· ముందుగా గవర్నమెంటు యాక్షను వినండి· హోం మినిస్టరుగారిని చెప్ప నివ్వండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– రాజేశ్వరరావుగారు, అందరూ చెప్పేక సమయం వృధా కాకూడదని, ఆ విధంగా యిమ్మీడియెట్‌గా టేకప్ చేయమన్నాం· స్టేట్‌మెంటు యిచ్చేక డిస్కస్ చేద్దాం· చాలాసార్లు గవర్నమెంటు ముందుకు రాకుండా, సమాధానం లేకుండా వుందని చాలా సమయం వృధా చేస్తూ అనేవారు· ఇప్పుడు గవర్నమెంటు ముందుకు వచ్చి చెబుతామంటే ప్రోసీజరు అంటూ, కాలయాపన చేయడం సమంజసం కాదు· స్టేట్‌మెంటు యిస్తారు· We will take action;. చర్చ చేద్దాం·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు మా ప్రతిపక్షపార్టీల మీద బురద చల్లుతూ చెప్పారు· కాలయాపన అన్నారు· నేను మనవిచేసేది, యిటువంటి యిన్సిడెంట్సు ఎప్పుడూ రాష్ట్రంలో జరగలేదు· నేను మనవిచేసేది, ముందుగా స్టేట్‌మెంటు కాదు· అడ్జర్న్‌మెంటు మోషన్ అలవ్ చేయండి· అందరి అభిప్రాయాలూ తీసుకోండి· మా కాంగ్రెస్ పార్టీ అభిప్రాయమేకాదు· ఇది యింపార్టెంటు· ముందు స్టేట్‌మెంటు యివ్వడం ఏమిటి?

ఛైర్మన్:– చర్చ జరుగుతుంది· మీకు ఏం కావాలి?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– దీనికి ప్రాధాన్యత నివ్వండి· తప్పులన్నీ గవర్నమెంటు అంగీకరించేక అడ్జర్న్‌మెంటు మోషను ఎందుకు అంగీకరించలేదు· దానిని అలవ్ చేయండి· ఇది చాలా యింపార్టెంటు· మహిళలకు, ప్రాణాలకు రక్షణ లేదు·

ఛైర్మన్:– ప్లీజ్, ప్లీజ్ కూర్చోండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ప్రతిదీ రాజకీయం చేసి లబ్ధి పొందాల్సిన అవసరం లేదు· తేది 10·4·98న ···

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– చర్చ సామరస్యంగా జరగాలన్నది మా ఉద్దేశ్యం· పట్టింపులకు పోకండి· అడ్జర్న్‌మెంటు మోషను యొక్క ప్రాముఖ్యత ప్రపంచానికి, రాష్ట్రానికి తెలియాలని మేము మూవ్ చేశాము· ముఖ్యమంత్రిగారు అదే స్పిరిట్‌తో అడ్జర్న్ మెంటు మోషనును దృష్టిలో పెట్టుకుని సబ్జెక్టు చాలా సీరియస్ అయినది కాబట్టి, దీని పైన చర్చించుదామని ఒప్పుకున్నారు· ఇదీ పరిస్థితి· టెక్నికల్‌గా ప్రశ్నలు వాయిదా వేస్తున్నారో, సస్పెండు చేస్తున్నారోగాని, అడ్జర్న్‌మెంటు మోషన్నును దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రిగారు దీనిని చర్చనీయాంశంగా తీసుకున్నారు· స్టేట్‌మెంటు యిస్తున్నారు· దీనిమీద మేము మాట్లాడుతాము·

10.00 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పెద్దలు రాజేశ్వరరావుగారి వంటివారు కూడా ఫార్మాలిటీస్‌కు పోతున్నారో ప్రొసీజర్‌కు పోతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇదే హౌస్‌లో ఇంకా పెద్ద పెద్ద విషయాలు చర్చించిన ప్రిసిడెంట్స్ ఉన్నాయి. దీనివలన కాలయాపన అవుతుంది. ఇది చాలా ముఖ్యమయిన విషయం. చర్చించడానికి మేము సిద్ధంగా వున్నామని చెబుతున్నాను. మనం ప్రొసీడింగ్స్‌లోకి వెళ్ళడం మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను అపార్థం చేసుకొంటున్నారు. నా ఉద్దేశ్యం ఈ అనుమానాలు, అపోహలు తొలగించాలని కోరుతున్నాను. పట్టింపులకు గానీ రూల్స్‌కుగానీ పోవడంలేదు. ప్రొసీజర్‌గా మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఆధారం చేసుకొని చర్చిస్తున్నారు అనే అభిప్రాయం మాకు అక్కరలేదా? మా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ స్పిరిట్, మ్యాటర్, కంటెంట్స్‌పై ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తున్నారా? దీనిపై మేము చర్చిస్తాము. ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వ వద్దని అనడంలేదు. మీరు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం అయింది. దానిని తమకు డిసెలౌ చేశారు. ఇప్పటికి క్వశ్చన్ అవర్ అయింది. ముఖ్యమంత్రిగారు సమయం వృధా కావద్దనే ఉద్దేశ్యంతో అన్నారు, చర్చ కావద్దనే ఉద్దేశ్యం కాదు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు ఏమి మాట్లాడినా ప్రభుత్వం దానిని కన్సిడర్ చేస్తుంది. మీరు సలహాలు ఇవ్వవచ్చు. ఆ సలహాలు ఉపయోగపడతాయని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎప్పుడు దేనికి కూడా పర్మిషన్ లేకుండా తమరు డిసెలౌ చేసిన విషయాన్ని పట్టుకొని సమయం వృధాచేయడం న్యాయం కాదు. దయచేసి స్టేట్‌మెంట్ కానివ్వండి. తరువాత ఎవరు మాట్లాడతారో మాట్లాడండి.

## హోంశాఖామంత్రి స్టేట్‌మెంటు:
## హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్ పోలీసుస్టేషను పరిధిలో జరిగిన సంఘటన గురించి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 10.4.98 తేదీ ఉదయం సుమా 5.30 గం.లకు ఉస్మానియా జనరల్ ఆసుపత్రినుండి షంషేర్‌గంజ్ పోలీసులకు టెలిఫోను సమాచారం అందింది. హైదరాబాదు రియాసత్‌నగర్‌లోని 18.8.299/13లో నివసిస్తున్న 32 సంవత్సరాల వయస్సు కలిగిన మహ్మద్ హబీబ్‌ఖాన్ కుమారుడు మహ్మదిఫరీద్‌ఖాన్ అనే పేరుగల రోగిని, ఫరూక్‌నగరులో 04.00 గంటల సమయంలో పత్తిపల్లి వద్ద ముగ్గురు పోలీసులు తగుల బెట్టారని ఆరోపిస్తూ యాక్యూట్‌బర్న్స్ కేర్ (ఎబిసి) వార్డులో అతన్ని చేర్పినట్లు ఆసుపత్రి వర్గాలు తెలియజేసారు. సమాచారం అందిన మీదట, ఇన్‌ఛార్జి స్టేషను హౌసు అధికారి షంషేర్‌గంజ్ పోలీసుస్టేషను ఇన్స్పెక్టరుకు తెలియజేసారు. ఆయన ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని బర్న్స్ వార్డుకు వెళ్ళి 95 శాతం కాలిన గాయాలతో బాధపడుతున్న మహ్మద్ ఫరీద్‌ఖాన్ స్టేట్‌మెంటును రికార్డు చేశారు. ఆ సమయంలో స్పృహలో వున్న మహ్మద్ ఫరీద్‌ఖాన్ ఈ క్రింది విధంగా తెలియజేసారు. 9.4.98న దాదాపు 19.00 గంటల ప్రాంతంలో పత్తిపల్లిలోని తన సోదరుడు రషీద్‌ఖాన్ ఇంటివద్ద గౌస్, అక్బర్, మహబూబ్‌ఖాన్ అనే ముగ్గురుపోలీసులు తనను పట్టుకుని రషీద్‌ఖాన్ జాడను

గురించి చెప్పవలసిందిగా కోరారు. నాకు తెలియదని చెప్పగా, వారు తనను కొట్టి, రషీద్‌ఖాన్‌ను వెదకటం కొరకు నాంపల్లి, రియాసత్‌నగరు తీసుకెవెళ్ళారు. జహంగీరు నడుపుతున్న అదే ఆటోలో తనను వెనుకకు తీసుకుని వచ్చారు. జహంగీర్ ఆటోకు పర్లాంగు దూరంలో నిద్రిస్తుండగా, కానిస్టేబుళ్ళు ఆ సమీపంలోనే నిద్రపోయారు. తెల్లవారుఝామున కానిస్టేబులు గౌసు తనపై కిరోసిను పోయగా, కానిస్టేబులు అక్బర్ తనకు నిప్పుపెట్టాడని, ఫలితంగా తనకు కాలిన గాయాలు అయ్యాయని, కానిస్టేబుళ్ళు జహంగీరును నిద్రలేపి సయ్యద్ అలీ చబుత్రా వరకు అతనిని తీసుకు వెళ్ళిపోయారని ఆయన స్టేట్‌మెంటులో తెలియజేసారు.

ఫరీద్‌ఖాన్ స్టేట్‌మెంటు ఆధారంగా, షంషేర్‌గంజ్ పోలీసుస్టేషను ఇన్‌స్పెక్టరు, ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్ళు అంటే గౌస్, అక్బర్, మహబూబ్‌ఖాన్‌లపై ఐ.పి.సి.307 సెక్షను క్రింద నేరం నెం. 47/98 కేసును (హత్యా ప్రయత్నం) నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. 13వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు 10.4.98న ఉదయం మరణవాఙ్మూలాన్ని రికార్డు చేశారు. పోలీసులపై ఆరోపణలు వున్న దృష్ట్యా 10.4.98 తేదీననే, తదుపరి దర్యాప్తు కొరకు కేసును సి.ఐ.డి. ఈ కేసును దర్యాప్తు చెస్తున్నది.

బాధితుని పరిస్థితి క్లిష్టంగా వున్నందున ఆయనను హిమయత్‌నగర్‌లోని సి.ఐ.డి. ఆసుపత్రికి తరలించగా 11.4.98 తేదీ సాయంకాలం 6.00 గంటల ప్రాంతంలో కాలిన గాయాలవల్ల ఆయన మరణించారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, విచారణ పెండింగుతో వుండగా నిందితులను 10.4.98న సస్పెన్షనులో వుంచడం జరిగింది. దగ్గర బంధువులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియాను, మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించ వలసిందిగా ప్రభుత్వం ప్రకటించింది. సి.డి.ఆర్. ఆసుపత్రినుండి ఫరీద్‌ఖాన్ మరణించిన సమాచారం అందినమీదట చట్టంలోని సెక్షనును ఐ.పి.సి. 302కు మార్చడం జరిగింది. హైదరాబాదు సిఐడి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నది.

నిందితులను 13.4.98న సి.ఐ.డి. అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించడం జరుగు తున్నది. నిందితులైన పోలీసు సిబ్బందిని భారత రాజ్యాంగంలోని 311వ పరిచ్ఛేదం క్రింద డిస్మిస్ చేయడమైనది.

## మహబూబ్‌నగర్ జిల్లా, మాచారం గ్రామంలో పోలీసు కానిస్టేబుళ్ళు శ్రీమతి హుస్సేన్‌బీ మానభంగం చెసారన్న ఆరోపణ గురించి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 8/9-4-98 తేదీ మధ్య రాత్రి సుమారు 02.00 గంటల సమయంలో పి.సి. - 994 గోబ్రియా నాయక్ పి.సి. - 1882 వెంకటయ్య (ఇద్దరూ మహబూబ్‌నగర్ సాయుధ రిజర్వ్ పోలీసులు), అన్నాసాగర్ పి.ఎస్.కు చెందిన పి.సి.-785 శ్రీనివాసులు (ఎగువ పీఠభూమి, నల్లమల ప్రాంతాలలోని తీవ్రవాదుల గురించిన సమాచారం సేకరించడానిక్కై ఇతర ముగ్గురు కానిస్టేబుళ్ళతోపాటు స్పెషల్ డ్యూటీమీద నియమించబడ్డారు.) (అమ్రాబాదు మండలం మాచారం గ్రామంలోని ఈడెన్న భార్య అయిన శ్రీమతి హుస్సేన్‌బీ ఇంటికి వెళ్ళారు. సుల్తానా వద్ద శ్రీమతి జహానా బేగం, మహమ్మద్ ఖాజాబీలపై దౌర్జన్యం చేసి, శ్రీమతి హుస్సేన్‌బీపై అఘాయిత్యం జరిపి, బలాత్కారంగా ఆమెను తీసుకువెళ్ళారు. సుమారు 30 మంది గ్రామస్తులతో కలసి

సమాచారం గ్రామం సర్పంచ్ శ్రీ వి. నారాయణ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా, ఆర్మ్డ్ రిజర్వుపోలీసు కానిస్టేబులు 994 గోబ్రియా నాయక్ తన ఏ.కె. 47తో గాలిలోకి (ఒక రౌండు) కాల్పులు జరిపాడు.

2. పి.సి. 1882 వెంకటయ్య నడిపిన మోటారు సైకిలుపై బలవంతంగా తీసుకు వెళుతున్న శ్రీమతి హుస్సేన్‌బీ వెనుక కూర్చున్న ఏ.ఆర్.పి.సి.-994 గోబ్రియా నాయక్ ఆ ఆమెను లైంగిక వేధింపులకు గురి చేసాడు. వారి వెనుక మరొక పీ.సి. 785 తన మోటారు సైకిలుపై ఫాలో అయ్యాడు. శ్రీమతి హుస్సేన్ బీ ను నల్లమల అడవికి తీసుకువెళ్ళారు. అక్కడ ఏ.ఆర్.పి.సి. 994, గోబ్రియా నాయక్ ఆమెను మానభంగం చేసి వదిలివేశాడు. 09-4-1998 తేదీ ఉదయాన్నే ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్ళు మోటారు సైకిళ్ళపై వెళ్ళిపోయారు.

బాధితురాలైన శ్రీమతి హుస్సేన్ బీ చేసిన లిఖిత పూర్వకమైన ఫిర్యాదుపై అమ్రాబాద్ పోలీసుస్టేషన్‌లో ఐ.పి.సి. 365, 376 (II) (ఎ) సెక్షన్లక్రింద క్రైమ్ నం. 15/98గా కేసును రిజిస్టరు చేయడమైనది. స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వైద్య పరీక్షకోసం ఆమెను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు పంపి, ఉచితంగా చికిత్స చేశారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో నేరస్థులైన ముగ్గురు పోలీసు సిబ్బందిని 10-4-1998 తేదీన అరెస్టు చేసి, నాగర్‌కర్నూలు, ఫస్ట్‌క్లాస్ జుడీషియల్ మేజిస్ట్రేటు ముందు 11-4-1998 తేదీన హాజరుపరచడం జరిగింది. క్రిమినల్ చర్య తీసుకోవటమే కాకుండా, ఏ.ఆర్.పి.సి-994 గోబ్రియా నాయక్ ఏ.ఆర్.పి.సి. 1882 వెంకటయ్య, అన్నసాగర్ పోలీసు స్టేషనుకు చెందిన పి.సి. నెం. 785 శ్రీనివాసులును సస్పెండు చేయడమయింది. 311వ పరిచ్ఛేదము క్రింద వారిని బర్తరఫ్ చేసే విషయం పరిశీలనలో ఉన్నది. ఈ కేసును సి.ఐ.డి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనంతపురం జిల్లా-కదిరి ఎక్సైజు పోలీసు స్టేషనులో శ్రీమతి ముంతాజ్‌ను మానభంగం చేశారనే ఆరోపణ గురించి.

10.10 ఉ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మద్యం దుకాణం యజమానులైన రత్నమయ్య, నాగభూషణం, ప్రభాకర రెడ్డిలతోపాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు 2వ బెటాలియనుకు చెందిన ఎక్సైజు కానిస్టేబుళ్ళు రాజ్‌గోపాల్ అలియాస్ వేణుగోపాల్ పి.సి. నెం. 1823, శ్రీనివాసరావు పి.సి. నెం. 1889. వేణుగోపాల్‌రెడ్డి పి.సి.నెం. 1115లు మరియు కదిరి ఎక్సైజు పోలీసుస్టేషను కానిస్టేబుళ్ళు గౌరిశంకర్ పి.సి. నెం. 107, రఫీక్ పి.సి. నెం. 120, 04.4.1998 తేదీ అర్ధరాత్రి సుమారు 1.00 గంటకు తన ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి సారాయి ప్యాకెట్లకోసం సోదా చేశారని కదిరి నివాసి హారూన్ భార్య 40 సంవత్సరాల ముంతాజ్, 07-04-1998 తేదీన ఉదయం 11.00 గంటలకు కదిరిలోని జుడీషియల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటుకు ఒక పిటీషన్‌ను దాఖలు చేసింది. తిరిగి అదేరోజు సుమారు రాత్రి 8.00 గంటలకు రఫీక్, గౌరిశంకర్, వేణుగోపాల్ ఆమెను ఎక్సైజ్ పోలీసుస్టేషనుకు తీసుకొని వెళ్ళి కదిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు రామచంద్రారెడ్డి సమక్షంలో ఆమెను మానభంగం చేసి, సిగరెట్టు ముక్కలతో

కాల్చి, లాఠీలతో కొట్టారని ఆమె పిటీషన్లో తెలియజేసింది. ఆమెను 06-4-98 తేదీవరకు ఎక్సైజ్ పోలీసుస్టేషనులో ఉంచి, ఆ తర్వాత వదలివేశారు. జుడీషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు ఆ ఫిర్యాదుపై ఎండార్సువేసి దర్యాప్తు నిమిత్తం కదిరి డి.ఎస్.పి. కి పంపారు. కదిరి టౌన్ పోలీసుస్టేషన్‌లో ఐ.పి.సి. 34తో పాటు, ఐ.పి.సి. లోని 448, 341, 324(బి) క్రింద నెం. 96/98 నేరంగా కదిరి ఎస్.డి.పి.ఓ. తదనుసారంగా ఒక కేసును నమోదు చేశారు.

కదిరి ఎస్.డి.పి.ఓ. ఆమె ఫిర్యాదును పరిశీలించి, వివరణను రికార్డు చేశారు. ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్.)లోని విషయాలను ఆమె బలపరిచింది. అంతే కాకుండా, రమణమ్మను కూడ ఎక్సైజ్ పోలీసు కానిస్టేబుళ్లను కొట్టి, గాయపరిచారని ఆమె తెలియజేసింది. రమణమ్మను కొట్టిన విషయానికి సంబంధించి, రమణమ్మ వివరణ ఆధారంగా ఐ.పి.సి. 34తో పాటు 448, 324, 341, విభాగాల క్రింద రఫిక్, శ్రీనివాస రావు, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులపై కదిరి టౌన్ పోలీసుస్టేషనులో నెం. 95/98 నేరంగా ఒక ప్రత్యేక కేసును నమోదుచేయడమయింది. 06-4-1998 తేదీన రాత్రి సుమారు 10.00 గంటలకు రత్నమయ్య, మెహబూబ్ ఆలీ ఎక్సైజ్ పి.సి. నెం. 30, రఫిక్ ఎక్సైజ్ పి.సి. నెం. 120లు ఆమెను ఎక్సైజ్ పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లారని, గౌరీశంకర్, శ్రీనివాసరావు, వేణుగోపాల్‌రెడ్డి, మెహబూబ్‌అలీ లాఠీలు, ఇనుపమువ్వలతో పిరుదులపైన, తొడలపైన కొట్టి గాయపరిచారని రమణమ్మ తన వివరణలో తెలియజేశారు. కదిరిలోగల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి సలహాపై తగిన చికిత్స నిమిత్తం రమణమ్మను బెంగుళూరుకు తరలించారు. ఆమె బెంగుళూరునుండి తిరిగి వచ్చింది. ఆమె ప్రస్తుతం మామూలు పరిస్థితిలో వున్నది.

ఎక్సైజ్ కానిస్టేబుళ్ళు రఫిక్ అహ్మద్, శ్రీనివాసరావు అదేరోజు సాయంకాలం 5.00 గంటలకు నెం. 96/98 కేసులో అరెస్టు అయ్యారు. మద్యం దుకాణ యజమాను లయిన రత్నమయ్య, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, ఎక్సైజ్ పోలీసు కానిస్టేబులు గౌరి శంకర్‌లను 12.4.98 తేదీన అరెస్టుచేసి జుడీషియల్ రిమాండుకు పంపడమయింది. మిగిలిన వ్యక్తులను అరెస్టుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ కేసు విషయంలో సి.ఐ.డి. దర్యాప్తును చేపట్టింది. రాజ్యాంగంలోని 311 పరిచ్ఛేదం క్రింద నిందితులయిన ఉద్యోగులను తొలగించే విషయం పరిశీలనలో వున్నది.

**8-4-98 మరియు 9-4-98లలో పెదకూరపాడు గ్రామంలో ఇద్దరి వ్యక్తుల మరణానికి దారితీసిన రెండువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణల గురించి. .**

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 1994లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పెదకూరపాడుకు చెందిన నేలకుడితి బుజ్జి (టి.డి.పి.) మరియు భాష్యం ఆంజనేయులు (కాంగ్రెస్-ఐ) సర్పంచ్ పదవికి పోటీచేశారు. ఆ గ్రామ సర్పంచ్‌గా భాష్యం ఆంజనేయులు ఎన్నికయ్యారు.

హోంశాఖామంత్రి స్టేట్‌మెంట్స్: 8-4-98 మరియు 9-4-98 లలో పెదకూరపాడు గ్రామంలో ఇద్దరి వ్యక్తుల మరణానికి దారితీసిన రెండువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణల గురించి.

పెదకూరపాడులో రెండువర్గాల మధ్య దీర్ఘకాలంగా విభేధాలు ఉన్నాయి. బుజ్జి అలియాస్ నేలకుడిత ప్రసాద్, టి.డి.పి. మండల ప్రెసిడెంటు, ఆయన టి.డి.పి. వర్గానికి నాయకుడు, కాగా బెల్లంకొండ రాంబాబు కాంగ్రెస్-ఐ వర్గానికి నాయకుడు.

1998లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ రెండువర్గాల మధ్య స్వల్పంగా తగాదాలు తలెత్తాయి. రెండు కేసులను (కేసు కౌంటరు) రిజిస్టరుచేయడం జరిగింది. 08-04-1998 తేదీన రాత్రిసుమారు 10-30 గంటలకు షేక్ చాంద్‌బాషా, కచేరి సెంటరులో ఉన్న వీరయ్యకు చెందిన బ్రాందీషాపుకు వెళ్లి, మద్యం సేవించి, అక్కడ ఉన్న యువకునితో దుర్భాషలాడాడు. ఆ సమయంలో చాంద్ బాషా, బత్తుల రత్తయ్య మొదలయిన వారి మధ్య మాటమాట పెరిగింది. గ్రామస్తులు జోక్యం చేసుకొని, వారిని విడిపించారు.

09-04-1998 తేదీన ఉదయం సుమారు 9-30 గంటల సమయంలో చాంద్‌భాషా మరల బ్రాంది షాపుకు వెళ్లి మద్యాన్ని సేవించాడు. ఆ సమయంలో కచేరి సెంటరు వద్ద క్రితం రాత్రి ఎందుకు దుర్భాషలాడారని అక్కడ ఉన్న ముక్కపల్లి సదాశివరావు, బత్తుల రత్తయ్య, మరి కొంతమంది యువకులు చాంద్‌బాషాను అడిగారు. అతనిని కొట్టారు. అక్కడనుండి చాంద్‌బాషా వెళ్లిపోయాడు. వినుకొండ మస్తాన్ అలియాస్ సయ్యద్ ఖాదర్ మస్తాను ఉదయం సుమారు 10-30 గంటలకు వైనుషాపుకు వెళ్లగా అతన్ని కూడా బత్తుల రత్తయ్య, ముక్కపల్లి సదాశివరావు మొదలగు యువకులు కొట్టారు. వినుకొండ మస్తాన్ తాను ఉండే ప్రాంతానికి వెళ్లి, ఆ సంఘటన గురించి తమ వర్గం యువకులకు తెలియచేశాడు.

మధ్యాహ్నం సుమారు 12.00 గంటలకు బుజ్జి అలియాస్ పటాన్ ఇబ్రహీం, షేక్ చినబుడే, షేక్ సుభాని, షేక్ వినుకొండ మస్తాన్, మరియు దాదాపు 40 మంది ముస్లింలు కర్రలు, సోడా సీసాలు వంటి ఆయుధాలతో కచేరి సెంటరుకు వెళ్లారు. ఈ పరిస్థితిని గమనించి ముక్కపల్లి సదాశివరావు, బత్తుల రత్తయ్య, బత్తుల శ్రీను, ఏటుకూరి సిద్దయ్య, నేలకుడిత బుజ్జి మరియు దాదాపు 20 మంది ఇతరులు కర్రలు, కత్తులు, గొడ్డళ్లు, నాటు బాంబులతో కచేరి సెంటర్‌లో వారిని ఎదుర్కొనేందుకు తయారయ్యారు. అదేవిధంగా ముస్లిములపై బాంబులను విసిరారు. బాంబు దాడిలో పటాన్ ఇబ్రహీం అక్కడి కక్కడే మరణించాడు. సయ్యద్ బుజ్జిని బల్లెంతో గాయపరిచారు. ఆయనను సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనిరాగా ఆయన అప్పటికే మరణించినట్లు ప్రకటించారు. ఈ సంఘటనలో ఆరుగురు ఇతర ముస్లిముల యువకులకు కూడా ఆయుధాలవల్ల చేలిన గాయాలయ్యాయి. వారిని చికిత్సకోసం సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోను, గుంటూరులోని జి.జి. ఆసుపత్రిలోను చేర్చారు. వారికి ప్రాణాపాయం లేదు. ఇది ఇ.ఎస్. చట్టపు 3, 5 సెక్షను ఐ.పి.సి. 149లతో పాటు 147, 148, 324, 307, 302 విభాగాల క్రింద నెం. 24/98 నేరంగా రిజిస్టరు చేయబడిన పెదకూరపాడు పోలీసు స్టేషనుకు సంబంధించిన విషయం. పెదకూరపాడుకు అదనపు బలగాలను తరలించడమైనది.

పరిస్థితి అదుపులో ఉన్నది. తదుపరి సంఘర్షణలను నివారించేందుకు గ్రామంలో పికెట్లను ఏర్పాటు చెయడమైనది.

40 మంది నిందితులలో 15 మంది నిందితులను 13.4 1998 తేదీన అరెస్టు చేసి, జుడీషియలు కస్టడికొరకు కోర్టుకు పంపడం జరుగుతున్నది మిగతా నిందితులను పట్టుకొనేందుకు చర్యలను కొనసాగించడం జరుగుతున్నది.

## హోంశాఖామంత్రి స్టేట్‌మెంట్‌పై చర్చ

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్):- కరీంనగర్‌లో జర్నలిస్టులకు సంబంధించిన స్టేట్‌మెంట్ ఇవ్వలేదు.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ముందు స్టేట్‌మెంట్ అన్నారు. తరువాత 4 కావాలన్నారు. ఇవన్నీ అడుగుతారని నాకు కల రాలేదు. అయినా ప్రిపేర్ అయివచ్చాను. కరీంనగర్ విషయం చెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడాను. తప్పకుండా ఆ విషయాన్ని కూడా చర్చిద్దాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో నా పేరు మొదటిగా ఉంది. నేను మూడు రోజుల క్రితము ఇచ్చాను. నా పేరే మొదట ఉంది....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదులో జరిగిన సంఘటనగాని, అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనగాని, మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సంఘటన గాని, పెదకూరపాడు, గుంటూరు జిల్లాలో జరిగిన సంఘటనగాని, కరీంనగర్ జిల్లాలో జర్నలిస్టులపై పోలీసు అత్యాచారాలు మొదలైన సంఘటనలు ఇప్పటివరకూ రాష్ట్రచరిత్రలో జరగలెదు. ఏవో కొన్నికొన్ని సంఘటనలు జరిగాయి. కాని ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత ఇటువంటి సంఘటనలు జరిగాయి. ఈ సంఘటనలు వారి దృష్టికి తీసుకువచ్చాము. వారు సరయిన చర్యలు తీసుకున్నట్లయితే ఇటువంటివి మళ్ళీ కాకపోయెవి. ఈనాడు అసలు చనిపోయినవారు ఎవరనేది బాగా ఆలోచించినట్లయితే బీదవారు, మైనారిటీవారు ఉన్నారు. స్టేట్‌మెంట్ చూసినట్లయితే రషీద్‌ఖాన్ అనేవ్యక్తిని పాత పట్టణంలో పోలీసువారు వెదకడం జరుగుతోందని అన్నారు. అతనొక నేరస్థుడు. పాత పట్టణంలో అతను ఉన్నాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. ఒక నెల నుండి పోలీసు వారు పట్టుకుందామని వెదుకుతున్నారు.

10.20 ఉ. ఖాజా బేగమ్ అనే ఆమె తన పిల్లలను కూడా పోషించుకోలేని పరిస్థితులలో ఇబ్బందులు పడుతుండెది. ఆ సమయంలో గౌస్ అక్బర్, మహబూబ్‌ఖాన్, మరో కానిస్టేబుల్ ఆమె ఇంటికి వెళ్ళి మానసికంగా, శారీరకంగా చాలా ఇబ్బందులకు గురిచేసినట్లు ఆమె ప్రెస్‌వారికి చెప్పడం జరిగింది. ఫరీద్‌ఖాన్ అనే వ్యక్తి హోటల్లో వంట మనిషిగా పనిచెస్తుండెవాడు రషీద్‌ఖాన్ లేనందుకు పోలీసులు హెరాస్ చేస్తుండేవారు. ఫరీద్‌కాన్ వచ్చి రషీద్‌ఖాన్‌కి ఏదో చెప్పి వెళ్ళాడన్న అనుమానంతో ఆ విధంగా ఏదో

పోలీసువారు చెబుతున్నారు. యాకుత్పురాలో జరిగిన సంఘటన గురించి ఖాజాబేగం స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆమెను మానసికంగా వేధించడం జరిగింది. ఆమెపై అత్యాచారం చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. రషీద్‌ఖాన్ పేరు చెబుతూ మూడు నెలల నుండి వీరు ఆమె ఇంటికి వెళుతూ ఆమెను మానసికంగా, శారీరకంగా వేదింపులకు గురిచేస్తూ ఉన్నారని తెలియజేస్తున్నాను. ఆ రాత్రంతా రషీద్‌ఖాన్ తీసుకువెళ్ళి, ఫరీద్‌ఖాన్నే ఆటోలో దింపిన తరువాత... ఒక కానిస్టేబుల్ అట్లా చేస్తూ ఉంటే బాధపడి వారిని హెచ్చరిస్తే అతనిపై పెట్రోలు పోసి కాల్చి చంపడం జరిగింది. ఒక మైనారిటీ వ్యక్తిని, పేద కుటుంబీకుణ్ణి పెట్రోలు పోసి కాల్చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాల్చిన తరువాత పోలీసులు పట్టించుకోకపోతే జహంగీర్ అనే డ్రైవరు అతనిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. అక్కడ సరైన ట్రీట్‌మెంట్ లభించకపోతే శ్రీ అమానుల్లాఖాన్‌గారు అతనిని అపోలో ఆసుపత్రికి తరలించడం జరిగింది. అసదుద్దీన్ ఒవైసీ, ముంతాజ్‌ఖాన్‌లు వేరే వారు కూడా వెళ్ళి రావడం జరిగింది. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు, ప్రజాప్రతినిధులు సమస్యా పరిష్కారానికి వెళితే రాష్ట్రప్రభుత్వం ఆయా ఎం.ఎల్.ఎ.లను సెక్షన్ 307 క్రింద అరెస్టుచేసి ముషీరాబాద్ జైలుకి పంపుతున్నారు. ఇది ఎక్కడి న్యాయం అని అడుగుతున్నాను. పోలీసు కానిస్టేబుళ్ళు ఆమెను రేప్ చేసి నానా విధాల హింసించి ఆమె బావను కాల్చిచంపారు. ఆమెకు చిన్నపిల్లవాడు ఉన్నాడు. ముసలి తల్లి ఉంది. అతను హోటల్లో పని చేస్తున్నాడు. అటువంటి వారిని ఈ విధంగా బాధ పెడుతుంటే ఈ రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతలు ఎట్లా కాపాడుతుందో అర్థం కావడం లేదు. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగాయి. 28.1.97న అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాపురం వద్ద దళిత అమ్మాయిని అల్వాల్ పోలీస్‌స్టేషన్‌కి చెందిన కానిస్టేబుల్ రేప్ చేయడం జరిగింది. 26.4.1997న నలుగురు అమ్మాయిలను ఏలూరులో 14 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్స్ వ్యాన్‌లో ఎక్కించుకొని అసిస్టెంటు కమీషనర్ ఆఫీసుకి తీసుకువెళ్ళి రేప్‌చేయడం జరిగింది. ఈ సంఘటన తెలిసిన తరువాత మా పార్టీ తరఫున వెళ్ళి పరామర్శించి వస్తే వారికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించి కానిస్టేబుల్స్‌ని సస్పెండ్‌చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లాలోని మెట్‌పల్లిలో భాగ్యలక్ష్మి నర్సింగ్‌హోంలో ఒక సిస్టర్‌ని ఇద్దరు పని మనుషులను పోలీసు కానిస్టేబుల్స్ రేప్‌చేయడం జరిగింది. అలాగే 12.7.97న బంజారాహిల్స్‌లో ఇద్దరు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసులు (టాస్క్‌ఫోర్స్) ఒక ఎస్.ఐ., ఒక కానిస్టేబుల్ మొత్తం నలుగురు కలిసి క్యాబరే డ్యాన్స్ చేసేటటువంటి ఒక మైనర్ బాలికను పట్టుకొని నాలుగైదు రోజులు ఫైవ్‌స్టార్ హోటల్లో పెట్టి ఆమెను మానభంగం చేసి బొంబేకి పంపించడం జరిగింది. ఈ అంశాన్ని సభలో అసదుద్దీన్ ఓవైసీ ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రిని సమాధానం చెప్పమనగా మీరు మాకు ప్రూఫ్ తీసుకురండి మేము సస్పెండ్ చేయడం జరుగుతుందని చెప్పారు. వారిని సస్పెండ్ చేయకుండా వేరేచోట పోస్ట్‌చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అప్పుడే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సీరియస్‌గా అధికారుల పైన యాక్షన్ తీసుకొని ఉంటే ఇటువంటి సంఘటనలు జరగకపోయేవని తెలియజేస్తున్నాను. 8.9.97న ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో గొల్లాపూర్ గ్రామానికి చెందిన భారతీబాయి అనే గిరిజన మహిళను ప్రేమ్‌సింగ్, డేవిడ్ అనే కానిస్టేబుళ్ళు వేధించి మానభంగం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ అంశాన్ని కూడా ఇక్కడ ప్రతిపక్ష పార్టీలవారం రెయిజ్ చేశాము. శ్రీ పురుషోత్తమరావుగారు ఆ సందర్భంగా జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించ

మని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. 23.11.97న చీరాల పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు మహిళలను ఒక ఎస్.ఐ, ఒక హోంగార్డు కలిసి వివస్త్రలను చేయడం జరిగింది. 27.1.98న నెల్లూరుజిల్లా మర్రిపాడు మండలంలో భారత్‌పల్లి పల్లెకు చెందిన పొట్లూరు వరాలమ్మని ఒక సి.ఐ, ఒక కానిస్టేబుల్ మానభంగం చేయడం జరిగింది. ఇటువంటి కేసులు ఈ రాష్ట్రంలో చాలా జరిగాయని తెలియజేస్తున్నాను. ఇటువంటివి జరుగుతున్నా ఈ ప్రభుత్వం, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించడం లేదు. మేము ఈ అంశాలపై చర్చించుటకు అడ్జర్న్‌మెంట్ మోషన్ అలొ చేయమని ఎంత ప్రాధేయపడినా దానిని మీరు ఏ విధంగా డైవర్టు చేశారో నేను చెప్పను. ఈ అంశాలపై చర్చించాలన్నదే మా ముఖ్యోద్దేశ మని తెలియజేస్తున్నాను. క్రిమినల్స్‌ని పట్టుకోవాలంటే మీరు ఉపయోగించే పద్ధతుల ప్రకారంగా క్రిమినల్ యొక్క భార్యను పట్టుకొని వస్తే, క్రిమినల్ వస్తాడని మీరు అనుకొంటే ఆయన భార్యను మహిళా పోలీస్‌స్టేషన్‌లో పెట్టుకొంటె పెట్టుకోవచ్చు. కానీ ఈ విధంగా పనిష్మెంట్ చేయడం ఏమిటి? ప్రభుత్వం కానిస్టేబుల్స్ పంపించడమేమిటి? ఆడవారి పైన అత్యాచారాలు చేయించడం ఏమిటి? ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నాను. మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నిస్తున్నాను. మహిళల మానానికి, ప్రాణానికి రక్షణ లేకుండా పోతోంది. అసలు ప్రభుత్వం ఎవర్ని తీర్చిదిద్దుతోందో నాకు అర్థం కావడం లేదు. ఏ మైనారిటీలకైతే ప్రభుత్వం రక్షణ కల్పించాలో ఆ మైనారిటీలకు రక్షణ కల్పించడం లేదు. మైనారిటీలను జైళ్లలో పెడుతున్నారు. వారి వారి సమస్యలపై ఇక్కడ మాట్లాడనీయకుండా వారి నోళ్లకు తాళాలు వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వానికి గనుక చిత్తశుద్ధి ఉంటే ఆ ఎం.ఎల్.ఎ.లను విడిపించి వారిని కూడా ఈ చర్చలో పాల్గొనేట్లు చూడాలి. గతంలో శ్రీ ఎన్.టి. రామారావుగారిని తీసివేసినప్పుడు కాంగ్రెస్‌వాదరు ప్రతిపాదించిన మోషన్‌పై మీకు ఓట్లు అవసరమౌతాయని అనుకొని అప్పుడు జైల్లో ఉన్న అసదుద్దీన్ ఓవైసీని ఇక్కడకు తీసుకువచ్చి 9 రోజులు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేట్లు చేయడం జరిగింది. మీకు అవసరం ఉంటే అలా చేస్తారా? లేకపోతే జైల్లో పెడతారా? ఇదేనా మీరు మైనారిటీలపై చూపే ప్రేమ అని అడుగుతున్నాను. ఇక్కడ ఈ అంశంపై చర్చ జరుగుతోంది. గంట, రెండు గంటలసేపు పట్టవచ్చు. అసదుద్దీన్ ఓవైసీని ఇక్కడకి పిలిపించండి. వారు సంఘటనలను ప్రాక్టికల్‌గా చూశారు. వారు జరిగిన విషయాలను చెపుతారు. వారిని ఇక్కడకు పిలిపించమని కోరుతున్నాను. హుస్సేన్‌బీ అనే అమ్మాయికి నక్సలైట్స్‌తో సంబంధం ఉందని గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో నవంబరు 1997లో సరెండర్ కావడం జరిగింది. ఈ అమ్మాయి బక్రీద్ పండుగ రొజున పండుగ చేసుకొంటుంటే రాత్రి రెండు గంటల సమయంలో పి.సి. 994 శ్రీ గోబ్రియా నాయక్ మరియు పి.సి. 1882 వెంకటయ్య ఇద్దరు సాయుధ రిజర్వు పోలీసులు అన్నాసాగర్ పోలీస్‌స్టేషన్‌కి చెందిన శ్రీనివాసులు కలిసి ఆమె ఇంటికి వెళ్లి శేషన్న ఉన్నాడా ఆయనతో మాట్లాడాలి అని తలుపు కొట్టారు. నేను పర్సనల్‌గా నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఆమెతో సంఘటన వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఆ అమ్మాయి ఏమి చెప్పిందంటే

10.30 ఉ.

తాను నక్సలైట్స్‌నుంచి బయటకు వెళ్లి, జనస్రవంతిలో కలవాలని ముందుగా ముఖ్యమంత్రితో సరెండరు అయిందట. అలా ఆమె ముఖ్యమంత్రి దగ్గర సరెండరు అయిన తరవాత కూడా ఇలా జరగడం, ఎయిర్‌లోకి ఫైర్‌చేయడం వంటి చర్యలు చేపడితే, వేరే వారి విషయాలు ఎలావుంటాయో ఆలోచించమని కూడా ఆమె

మాతో అంది. అంతేకాకుండా ఆ అమ్మాయిని రాత్రి రెండు గంటల ప్రాంతంలో ఒక పశువును లాక్కుని పోయినట్లుగా తీసుకుపోయారట. ఆమె బట్టలు చినిగిపోయాయి. ఇదే విధంగా మీ భార్యలు, చెల్లెళ్ళు, అక్కలకు జరిగితే ఏ విధంగా వుంటుందో ఆలోచించ వలసిందిగా మనవిచేస్తున్నాను పోలీసులు ఆ అమ్మాయి ఎంత ప్రాధేయపడినా, వినకుండా రాక్షసుల్లా లాక్కుపోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఆ అమ్మాయి ఇంటి ప్రక్కనున్న వాళ్ళు, సర్పంచి మరి 50 మంది వెళ్ళి ఆ అమ్మాయిని కాపాడేందుకు ప్రయత్నిస్తే వారందరిపైనా గాల్లోకి కాల్పులు జరిపారని మనవిచేస్తున్నాను.

మరి ఈ రాష్ట్రప్రభుత్వం పోలీసు కానిస్టేబుల్స్ యిలా చేస్తున్న వారిని యింత వరకూ సస్పెండుచేశారా అని నేను అడుగుతున్నాను. అసలు యిలా జరగడానికి కారణం ఏమిటి? ఇందుకు బాధ్యులు ఎవరు? దీనిని ఎవరు ప్రోత్సహిస్తున్నారన్న విషయాలను మీరు ఆలోచించారా అని అడుగుతున్నాను అయినా గ్రామసర్పంచ్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా అక్కడు రిజర్వు పోలీసుకానిస్టేబులు 994 , గోబ్రియా నాయక్ తన ఏ.కె.47 రైఫిల్‌ను ఎందుకు వెంట తీసుకువెళ్ళాడు? ఎందుకు గాలిలోకి కాల్పులు జరపడం జరిగిందని నేను అడుగుతున్నాను. ఒక మాజీ నక్సలైటును రేప్‌చేయడం కోసం పిస్టోలు తీసుకుని వెళ్లడం జరిగింది. 50 మంది సర్పంచ్‌తో జోక్యం చేసుకుంటే గాలిలోకి ఫైర్‌చేసి బలవంతంగా ఆమెను తీసుకువెళ్లడం జరిగిందని ఆ అమ్మాయిని ముగ్గురు మానభంగం చేయడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను. ఆమె తరువాత ఇక్కడ పోలీసులకు, పోలిసు అధికారులకు, మంత్రులకు ఎవవరికి చెప్పినప్పటికీ వినడం లేదని, ముఖ్యమంత్రిగారికె ఫిర్యాదుచేసింది. ఈ రాష్ట్రంలో పోలీసువ్యవస్థ డి.జి.పి కి, కమీషనర్ ఆఫ్ పోలిసుకు, హోం మినిస్టరుగారికి, ఎవరికి తెలియజేసినప్పటికి ఎటువంటి యాక్షను తీసుకోబడడం లేదని, ఆ అమ్మాయి డైరెక్టుగా ముఖ్యమంత్రిగారికి వెళ్ళి చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో న్యాయం ఎంత చక్కగా అమలు జరుగుతున్నదో న్యాయ వ్యవస్థ ఏ తీరుగా...

(ముఖ్యమంత్రిగారు సభనుండి నిష్క్రమించారు).

అధ్యక్షా, మేము ఈ రాష్ట్రంలో జరుగుతున్న పోలీసువ్యవస్థ తీరును గూర్చి చెబుతూ వుంటే ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోయారు. మైనారిటీ మహిళలకు సంబంధించి, మహిళలకు సంబంధించి జరుగుతున్న అత్యాచారాలు అరాచకాల గురించి చెపుతూవుంటే ముఖ్యమంత్రిగారు సభనుండి వెళ్ళిపోయారు. ఇది గమనించవలసిన విషయం. ఆ అమ్మాయి నక్సల్స్‌నుండి బయట పడి జనజీవనస్రవంతిలో కలిసిపోయేందుకు ముఖ్యమంత్రిగారికి సరెండరు అవుతున్నట్లుగా చెప్పిన తరువాత ఆమెకు పోలీసు డిపార్టుమెంటువారు యిచ్చిన బహుమానం యిది. దీనిని మీరు గమనించాలని మనవిచేస్తున్నాను. ఇదే మాదిరి మన భార్యలకు, అక్క చెల్లెళ్లకు, పిల్లలకు జరిగితే మనం ఊరుకుంటామా? ఇంతవరకూ ముఖ్యమంత్రిగారు ఈ విషయమై సరైన చర్యలు తీసుకోలేదు. రేప్‌చేయబడిన ఆ అమ్మాయికి రెండు లక్షల రూపాయలు యిస్తామని అన్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉందా? ఈ విషయమై ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను. మీరు ప్రెస్‌లో రెండు లక్షల రూపాయలు యిస్తున్నట్లుగా ప్రకటించి నప్పటికి ఆ అమ్మాయి, ప్రెస్‌వారితో తనకు రెండు లక్షల రూపాయలు అవసరం లేదని, తనకు న్యాయం జరిపించమని, న్యాయవిచారణ జరిపించమని అడిగింది. మరి ఈ

ప్రభుత్వం ఎందుకు వెనుకకు పోతున్నది. ఇందులో బాధ్యులెవరు? ఇందుకు బాధ్యులు చంద్రబాబునాయుడుగారని నేను తెలుపుతున్నాను. ఈ రోజు ఇన్ని మానభంగాలు, వేధింపులు జరుగుతున్నాయంటే అందుకు బాధ్యులు ముఖ్యమంత్రిగారేనని నేను తెలుపుతున్నాను.

(అధికారపార్టీ సభ్యులనుంచి అంతరాయం)

ఒకటి కాదు, యిలాంటికి 10 కేసులు నేను మీకు ఉదాహరణగా చెప్పాను. వారికి చిత్తశుద్ధి ఉంటే యిలా జరిగేదికాదు. ఏ ఆఫీసరు అయితే ఎలక్షన్స్‌లో తమకు కార్యకర్తలుగా వ్యవహరించారో వారందరినీ శాంతిభద్రతల పరిరక్షణకు పెట్టారు. మీరేద్దైనా చేయండి, మాకు సంబంధంలేదు. మేము ఎటువంటి చర్యలు తీసుకోమని మీరు వారికి సపోర్టు చేస్తున్నారు. ఈ రాష్ట్రమంతటా అడ్మినిస్ట్రేషన్ ఈ విధంగా నడిపిస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంలో తమకు న్యాయం జరిపించాలనీ, జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనీ ఆ భార్యాభర్తలు కాళ్ళమీదపడితే, ఈ ప్రభుత్వం వారికి రెండు లక్షల రూపాయలను యిస్తున్నట్లుగా ప్రెస్‌లో చెప్పారు. నా దగ్గర ప్రెస్‌కటింగ్స్ వున్నాయి. మీకు పంపిస్తున్నాను.

పెదకూరపాడు గ్రామానికి సంబంధించిన సంఘటన ఇద్దరు వ్యక్తుల మరణానికి దారితీసింది. ఇక్కడ రెండువర్గాల వారికి మధ్య చెలరేగిన ఘర్షణలపై, వారికి ఉన్న విభేదాలను కారణంగా చూపారు. ఈ సంఘటన గుంటూరు జిల్లా నర్సరావుపేటకు సంబంధించింది. ఈ సంఘటన మిట్టమధ్యాహ్నం జరిగింది. అప్పుగా బాంబులు విసరడం వంటి సంఘటనలు జరిగాయి. అక్కడ జరిగిన సంఘటనలో బుజ్జి అలియాస్ పఠాన్ ఇబ్రహీం అక్కడికక్కడ చనిపోయాడు. ఇదివరలో ఇక్కడ జరిగిన సంఘటనలలో కూడా నెలకుడితి బుజ్జి తదితరులు బాంబులు విసిరిన సందర్భంలో అనేకమంది గాయపడడం, వారిని ఆసుపత్రికి తరలించడం వంటివి జరిగాయి. దీనికి సంబంధించిన నిందితులగూర్చి అధికారులకు తెలియజేయబడినప్పటికీ, నిందితులు బాంబులు విసరిన కేసులో, హత్యకేసులో సంబంధితులుగా గుర్తించబడినప్పటికీ, వారిని గూర్చి పోలీసు అధికారులకు తెలిపినా వారిని ఇంతవరకూ అరెస్టుచేయలేదు. అలా చేయకపోవడానికి కారణం వారికి పెద్దల అండ వుండటమే. నిందితులను అరెస్టు చేయకుండా శ్రీ కోడెల శివప్రసాద్‌గారు మద్దతునిచ్చారు. అందువల్లనే నిందితులను అరెస్టు చేయలేదని నేను మనవిచేస్తున్నాను. నేను నిజమే చెపుతున్నాను. అక్కడి ఎస్.పి.గారు వారిని అరెస్టు చేయలేదు.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

10.40 ఉ. డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ సభలో ఉన్నటువంటి ఒక సభ్యునిపైన ఆరోపణ చేయాలన్నా ప్రస్తావించాలన్నా నోటీసు ఇవ్వడం అనేది కనీస ధర్మం. వారు అగ్నిచల్లడానికో బురద చల్లడానికో సిద్ధం అయ్యారు. దానివల్ల ఉన్నది కాస్తా పోవడం తప్పితే ఏమీ లేదు. నాకు ఎలాంటి నోటీసు రాలేదు. ఈ రకంగా దుర్మార్గమైనటువంటి రాజకీయ లబ్ధికోసం పడేటువంటి తిప్పలు ....

(అంతరాయం)

దీనిమీద నా అభిప్రాయం చెప్పే అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

ఛైర్మన్:- తరువాత ఇస్తాను. జనార్ధనరెడ్డిగారు, సబ్జెక్టుమీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నోటీసులమీద సంతకం పెట్టడం మరచిపోయాను. నోటీసు పంపిస్తున్నాను.

(నోటీసుమీద సంతకం పెట్టి ఛైర్మన్‌గారికి పంపించారు.)

గుంటూరుజిల్లాలో ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు...

**Chairman:- Until I consider this notice, I don't allow anything against anyone.**

**(Interruptions)**

**Sri P. Ashok Gajapathi Raju:- Speaker sir, there is a spirit of the rule. Any member can give a notice to you under rule 281. But there is the spirit of the rule. First mentioning it in the August House and then casually signing it in front of each and everyone and then sending it to the Chair, does not speak well of any democratic practice. It is very unfortunate thing, Sir.**

ఛైర్మన్:- ఇతరుల పేర్లు చెప్పకుండా మీరు మాట్లాడండి.

**Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, there is a spirit behind each and every rule.** మా దురదృష్టం ఏమంటే పార్లమెంటరీ ప్రాక్టీస్ తెలియని లేక తెలిసి విల్‌ఫుల్‌గా మాట్లాడే నాయకుడు (శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిని ఉద్దేశించి) దొరకడం దురదృష్టం తప్ప అంతకన్నా ఏమీ లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీస్ రూల్సు అన్నీ తెలిసే ఈ మర్డర్సు మానభంగాలు చట్టప్రకారంగా జరుగుతున్నాయి. చట్టప్రకారంగా మానభంగాలు చేస్తున్నారు. హత్యలు చేస్తున్నారు. ఎవరు అనుభవిస్తున్నారో వారికే తెలుస్తున్నాయి. 8.4.98నాడు చిన్న సంఘటన జరిగింది. హోంమంత్రిగారు ఆ రోజుల్లో రాజుల, మహారాజుల కథలాగా చెబుతున్నారు. వాళ్ళు సోడాబుడ్లు, బాంబులు తీసుకొనివస్తే ఇక్కడ నుంచి వీళ్ళు రెడీగా ఉన్నారని, వీళ్ళు వేసినారు వాళ్ళు వేసినారు, అని హోంమంత్రిగారు చెప్పడం జరిగింది. వాళ్ళు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ కంప్లయింటు చేయాలి. పోలీసు కంప్లయింటు చేసి అరెస్టు చేయించాలి. మైనారిటీ వాళ్ళు మెజారిటీ వాళ్ళ దగ్గరకు పోయినప్పుడు బాంబులు తీసుకొని వెళ్తారా? ఎంతమంది గాయపడ్డారు? బుజ్జివాళ్ళ ఇంటికి వెళ్ళినాము. ఆయనకు భార్య, 6 నెలల పాప, ముసలి తల్లిదండ్రులు ఉన్నారు. వారికి వేరే జీవనాధారం లేదు. ఇబ్రహీం ఇంటికి వెళ్ళడం జరిగింది. వారి కుటుంబ పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇబ్రహీం, భార్యను మందులు తీసుకొని వచ్చిన

తరువాత పుట్టించటకి పంపిస్తానని చెప్పినాడు. ఆమె ఎదురు చూస్తామన్నది భర్త చనిపోయాడు. వాంటెడ్ లిస్టులో ఉన్నాడు అయినా అతన్ని అరెస్టు చేయలేదు అతన్ని ఎందుకు అరెస్టు చెయలేదు. రెండు నెలలు అయిపోయింది. బాంబు కేసుల్లో ఉన్నాడు అతన్ని ఎందుకు అరెస్టు చేయలేదు? ఎస్.పి. మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు? ఎంప్లాయిమెంటు ఎస్యూరెన్సు స్కీమ్ క్రింద అతనికి కోటి రూపాయలు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. కోడెల శివప్రసాదరావుగారు చెబితేనే కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. గూంటూరు జిల్లాలొ ఇంక ఎవరు చెబితే కాంట్రాక్టు ఇన్నారు? కోడెల శివప్రసాదరావుగారు చెబితేనే ఇచ్చారు. వారె బాధ్యులు. ఆయన మర్డరు చేయించారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు):- అధ్యక్షా, ప్రభుత్వానికి దమ్ముంటె ఎంక్వైరి వేయించమనండి. సిగ్గులేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయమనండి. మేము కళ్ళారా చూశాము ప్రూవ్ వేస్తాము. మీ మంత్రులతోనే మర్డర్సు జరుగుతున్నాయి. వీరే బాధ్యులు అని మనవిచెస్తున్నాను.

(అంతరాయం)

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇద్దరు మహిళలపైన మానభంగాలు జరిగితే అప్పుడు జుడీషియల్ ఎంక్వయిరి వేయమంటె వెయలేదు. అప్పుడు జుడిషియల్ ఎంక్వయిరి వెసివుంటె ఇటువంటి సంఘటనలు జరిగెవి కావు.

**Chairman:-** Why do you create controversy? That is over. ఇవాళ సబ్జెక్టుమీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, బయట శాంతిభద్రతలు లేవు. ఇక్కడ లేవు. మంటి లొల్లి. ఎవరు చేస్తున్నారో వాళ్ళ పేర్లు చెబుతున్నాను. అశోకగజపతిరాజుగారి పేరు దేవేందర్‌గౌడ్‌గారి పేర్లు చెప్పలేదు.

ఛైర్మన్:- సబ్జెక్టుమీద మాట్లాడండి. పేర్లు తీసుకోకుండా మాట్లాడండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఆయనకు తెలియనిది కాదు. గాదె వెంకట రెడ్డిగారు కొద్ది రోజులక్రితం పేజీ 817 కౌల్ అండ్ షక్దర్.. He quoted from Kaul and Shakdhar. "The Speaker may at any time prevent a member from making any allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that it does n serve any public interest." రూలు 281 ప్రకారం మీ ముందరె ఇంత క్యాలెస్‌గా వ్రా ఇవ్వడం 20 సంవత్సరాల నా రాజకీయ చరిత్రలో మొదటిసారిగా చూడడం జరిగింది." మళ్ళీ ఇప్పుడు లేచి స్పిరిట్ పోయి, ఇష్యూ కూడా పోయింది.

10·50 ఉ· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నేలకుడితి బుజ్జి అనే వ్యక్తిమీద కేసులు ఉన్నందున కన్నా లక్ష్మీనారాయణ ఎస్ పి· వద్దకు వెళ్లి అతనిని అరెస్ట్ చేయమని చెప్పడం జరిగింది· అయితే అతనిని అరెస్ట్‌చేయవద్దని పైనుండి ప్రెజర్స్ వచ్చాయి· అతనిని అరెస్ట్ చేసినట్లయితే ఈ ఇద్దరు మైనారిటీలు చనిపోకుండా ఉండేవారు· ఈ వారం రోజులలో మైనారిటీలపైన ఎన్నో హత్యలు, అత్యాచారాలు జరిగాయి ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారు· తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలను చంపివేశారు· ఈ సంఘటన గుంటూరులో జరిగింది· ఇంకొకటి అనంతపూర్‌లో జరిగింది· అనంతపూర్ జిల్లాలో సారాపాకెట్లు అమ్ముతుందనే నెపంతో శ్రీమతి ముంతాజ్ అనే మహిళపట్ల దారుణంగా ప్రవర్తించారు· ఈ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మద్యనిషేధం పేరుచెప్పి, మహిళలు ఓట్లువేసింది కూడా అందుకే· 1996 పార్లమెంట్ ఎలక్షన్లలో కూడా మద్యనిషేధం పాటిస్తామన్నారు· తరువాత ముఖ్యమంత్రిగారు ఎంతమంది వాకౌట్ చేసినా, ప్రొటెస్ట్ చేసినా పట్టించుకోకుండా మద్యనిషేధాన్ని ఎత్తివేయడం జరిగింది· మొదట మండలానికి ఒక దుకాణం అన్నారు, ఈ పార్లమెంట్ ఎలక్షన్స్ అయిపోగానే ఇంటింటికి ఒక దుకాణానికి పర్మిషన్ ఇచ్చారు· రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదులో త్రాగడానికి మంచినీరు దొరకటంలేదుగాని బ్రాంది, విస్కీలు నదులైపారుతున్నాయి· దీనివలన మహిళలపైనా అత్యాచారాలు, మానభంగాలు జరుగుతున్నాయి· మద్యంషాప్స్ ముఖ్యమంత్రిగారు ఇష్టం వచ్చినట్లు ఇవ్వడమే దీనికి కారణం· ఆయనకు తెలియకుండా ఈ రోజు మద్యం షాప్స్ ఇస్తున్నారు ·దీనివల్ల అయిదుగురికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుందని ఎక్సైజ్ కమీషనర్‌గారు చెబుతున్నారు· ముంతాజ్ అనే మహిళ ఇంటికి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి వెళ్లి చెక్‌చేసినా దొరకలేదు అతను ముంతాజ్ కోడలును పోలీస్ స్టేషన్‌కు పంపమని అడగటం జరిగింది· అప్పుడు ముంతాజ్ నీకు కూతురు లేదా, నీ కూతురును అట్లా తీసుకుపోతావా అని అతనిని అడిగినట్లు తెలిసింది· ఎక్సైజ్ పోలీసులు వేణుగోపాల్ పి·సి నం· 1823, శ్రీనివాసరావు పి సి నం 1889, వేణుగోపాల్‌రెడ్డి పి·సి·నం· 1115 మొదలగువారు ఈమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకోవటం జరిగింది· గౌరీశంకర్, ఎక్సైజ్ కానిస్టేబుల్ నం· 107; రఫీఖ్, ఎక్సైజ్ కానిస్టేబుల్ నం·120 మొదలగువారు అర్ధరాత్రి ఒంటిగంటకు అక్రమంగా సారాయి పాకెట్స్ ఇంట్లో ఉన్నాయంటూ ఇంట్లోకి ప్రవేశించటం జరిగింది రాత్రి ఇంట్లోకి వెళ్లి, వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోయి అక్కడ వారిని చెప్పేందుకు కూడా వీలుకాని విధంగా మానభంగం చేసి, నానా రకాలుగా హింసలు పెట్టారు· దీనిపై ఆమె జ్యుడీషియల్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది రమణమ్మ అనే మరొక మహిళను కూడా పరాభవించడం జరిగింది· ఆమెను మానభంగం చేయకుండా లాఠీతో ఆమె మానంపై గుచ్చి చేయడం జరిగింది మనం వాటిని మాట్లాడలేము అటువంటి సంఘటనలు చాలా చేయడం జరిగింది· క్రిష్టప్ప మినిస్టరుగారు కూడా రావటం, వచ్చి వారిని చూడటం జరిగింది· ఆ లేడీస్ ఏమన్నారో క్రిష్టప్పగారిచే చెప్పమనండి· వారిని వేరేవిధంగా నానా హింసలు పెట్టడం జరిగింది· లేడీస్‌ను ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు· ఈ పని చేసిన ఎక్సైజ్ కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశాము బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము అని రాష్ట్రముఖ్యమంత్రిగారు చెప్పడం మంచి పద్ధతి కాదు· దీనికి అంతటికీ కారణం ఎవరు? క్రిమినల్ చర్యలకు దిగటానికి ఎవరు కారణం? ఎమ్ ఎల్ ఎ·లు, మంత్రులు, మహిళలపై

వేధింపు చర్యలకు దిగేవారు. ఇంప్రిజన్‌మెంట్ అయినవారు అయినటువంటి 200 మందిపై ఈ రాష్ట్రంలో కేసులు మాఫీచేయడం జరిగింది ముఖ్యమంత్రిగారు క్రిమినల్స్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. గవర్నమెంట్ తరఫునుండి ఎమ్.ఎల్.ఎ.లు, మంత్రులు, తెలుగుదేశం కార్యకర్తలు మొదలైనవారిపైన ఉన్న మానభంగం కేసులు మొదలుకొని అనేక రకాలుగా 200 మందిపై ఉన్న కేసులను మాఫీచేసారు. పోలీసువాళ్ళు కష్టపడి పనిచేసినా లాభం లేకుండా పోతోంది. బి.జె.పి. వారితో ఎలయన్స్ అయిన తరువాత రాష్ట్రంలో మానభంగాలు, హత్యలు ఎక్కువ అయ్యాయి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకరేజ్ చేస్తుండటం వలనే అన్నీ జరుగుతున్నాయి. 200 కేసులలో ఎవరి ఇన్‌వాల్వ్‌మెంట్ అయితే ఉన్నదో, ఉదాహరణకు రెహమాన్, వేరుకాక తూర్పుగోదావరి జిల్లా అనపర్తి శాసన సభ్యుడు మూలారెడ్డిపై 147, 506, 427, మొదలగు సెక్షన్ల క్రింద కేసులు ఉన్నాయి. ఈనాడు ఈ కేసులను విత్‌డ్రా చేయించటం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ మర్డర్స్ చేసే వారిని ఎంకరేజ్ చేస్తున్నారు. అధ్యక్షా, అమాయకులు అయినటువంటి ఇద్దరు మహిళలు ఈ రోజు అనంతపూర్ జిల్లాలో జనరల్ హాస్పటల్‌లో ఉన్నారు. ఇంకా వారికి రక్తం ఆగటం లేదు. వారు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. వీరిని వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత రోజూ నాలుగైదు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. దీనిపై సి.బి.ఐ. ఎంక్వయిరీ జరిపించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు లోకల్‌గా ఉన్నవారిచే ఎంక్వయిరీ జరిపిస్తే న్యాయం జరగదు.

(అంతరాయం)

డాక్టర్ అబ్దుల్ రెహమాన్ ఎస్:- అధ్యక్షా, మనం ఈ రోజు ఒక సీరియస్ ఇస్యూని డిస్కస్ చేస్తున్నాము. మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలమీద అందరూ మాట్లాడుతుంటే దానిని రాజకీయం చేయడం మంచిది కాదు. ఇటువంటి నీచమైన కార్య క్రమాలు వారు చేయకూడదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మైనారిటీల మీద వారికి ప్రేమ ఉంటే, మైనారిటీలు సఫర్ అవుతున్నప్పటికీ ఇప్పటివరకూ వెళ్ళి వారిని చూడలేదు. మేము వెళ్ళి చూసి వచ్చాము. అనంతపురం, హైదరాబాదు సిటీ, గుంటూరు మొదలగు ప్రాంతాలలో ఈ రకమైన ఇన్సిడెంట్స్ ఎక్కడ జరిగితే అక్కడకు పోయి చూసివచ్చాము. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ముఖ్యమంత్రిగారు శాంతిభద్రతలు సరిగా కాపాడటం లేదు. శాంతిభద్రతల విషయంలో కంట్రోల్ లేదు. పోలీసు వ్యవస్థపై కంట్రోలు లేదు. మధ్య వ్యవస్థపై కంట్రోలు లేదు. కావున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క క్షణం అధికారంలో ఉండటానికి వీలులేదు. ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి. దీనిపైన సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలి.

11.00 ఉ.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈనాడు...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఎజెండా ఏది?

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, వారికి అవకాశం ఇస్తే మాకు కూడా ఇవ్వాలి. ఆయన హోం మినిస్టర్‌గారా? చెప్పండి మీరు.

ఛైర్మన్:- విద్యాధరరావుగారూ, ప్లీజ్ కూర్చోండి...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇంత సెన్సిటివ్ ఇస్యూ డిస్కస్ చేస్తున్నాము. సిరియస్ ఇస్యూను డ్యెల్యూట్ చేయడం కేవలం రాజకీయం తప్ప మరొకటి కాదు. మైనారిటీలకు అవమానాలు జరిగితే సీరియస్‌గా డిస్కస్ చేసి అవసరమైన సూచనలు ఇవ్వ వలసిందిపోయి ఆరోపణలు చేస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 200 కేసులు మాఫీ చేశారు. రేప్ కేసులు కూడా మాఫీ చేశారు.

(అంతరాయం)

ఛైర్మన్:- ప్లీజ్, మిగతా వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, శాసనసభలో మా పార్టీ అభిప్రాయంలో బహుశా అందరు ప్రజాప్రతినిధులు సభా సాంప్రదాయాలు తెలుసుకొని తమ అనుభవాలను ఆచరణలో పెట్టడానికి అందరు రాజకీయనాయకులు తమ దృక్పథంలో సమస్యల యొక్క లోతుపాతులను చర్చించడానికి ఆ సమస్యల యొక్క పూర్తి వివరాలను తెలుసుకొని ఆ సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలి. ఆ పరిష్కార మార్గాలలో అభిప్రాయ భేదాలుంటే వాటిని విపులంగా చర్చించి, తర్కించి సరియైన నిర్ణయాలు తీసుకోవాలి గాని వ్యక్తిగతమైన పార్టీపరమైన కోపతాపాలు ప్రదర్శించకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఈ సభా వేదికను పరస్పర అవగాహనతో తమరి నేతృత్వంలో ఏ విషయం మీదనైనా విపులంగా చర్చించవలసివుంటుందనేది అందరికీ తెలిసిన విషయమని చెప్పక తప్పదు. మా పార్టీ తరఫున కరీంనగర్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులపైన పోలీసు అధికారులు వివిధ మండలాలలో చేస్తున్న దౌర్జన్యకాండ గురించి సవివరమైన మెమోరాండమ్‌ను మేము హోంమినిస్టర్‌గారికి, డి.జి.పి.కి మరియు ముఖ్యమంత్రిగారికి సమర్పించడం జరిగింది. పోలీసులు జరుపుతున్న అత్యాచారాల గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తెలుసుకొని పత్రికలలో రాస్తున్న పత్రికా విలేకర్లను వర్కింగ్ జర్నలిస్టులను పోలీసులు వేధిస్తూ, తద్వారా ప్రజలను కూడా భయపెట్టడానికి తమ కర్రలను ఝళిపిస్తున్నారు. ఆ వివరాలను మేము మెమోరాండంలో ఇవ్వడం జరిగింది. మళ్ళీ ఒకసారి హోంమినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. అందులోని ప్రతి చిన్న విషయాన్ని వివరంగా పరిశీలించి చర్య తీసుకోవాలి. కరీంనగర్ జిల్లా ఎస్.పి. గాని, జగిత్యాల డివిజన్ ఎ.ఎస్.పి. గాని చేస్తున్న అకృత్యాల గురించి మేము ఫిర్యాదు చేయడం జరిగింది. మేము అందరు పోలీసుల గురించి చెప్పడం లేదు. డి.ఎస్.పి.ల గురించి గాని, ఎ.ఎస్.పి.ల గురించి గాని, పోలీసు అధికారుల గురించి కాని చివరికి పోలీసు సిబ్బంది గురించి కాని మాట్లాడకుండా స్పెసిఫిక్‌గా ఎక్కడెక్కడ, ఎవరెవరు ఏమి చేస్తున్నారో చెప్పడం జరిగింది. ఎస్.పి. గారి ప్రవర్తన గురించి, ఎ.ఎస్.పి. గారి ప్రవర్తన గురించి చాలసార్లు చెప్పాము. మళ్ళీ ఇప్పుడు చెపుతున్నాము. అక్కడ వారి నేతృత్వంలో ఒక్క

జర్నలిస్టులు కాదు చివరికి ప్రజాప్రతినిధులు కూడా స్వేచ్ఛగా మాట్లాడి ప్రజల సమస్యలను వర్ణించి, అర్థం చెసుకునే పరిస్థితి లేదు కాబట్టి వారిపైన క్రమశిక్షణా చర్యగా వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని మనవిచేస్తున్నాను ఇప్పుడు హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. హైదరాబాదులో ఫరీద్‌ఖాన్‌ను కాల్చి చంపడం గురించి చెప్పారు. శ్రీమతి హుస్సేన్‌బీ గురించి చెప్పారు. శ్రీమతి ముంతాజ్‌పై జరిగిన రేప్ గురించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వాటన్నింటిని సభ దృష్టికి తీసుకురావడానికి, ఆ విషయాలపై మంత్రిగారి దృష్టిని ఆకర్షించడానికి మేము కూడా నానుకూలంగా ఇప్పుడు చర్చలో పాల్గొంటున్నాము. ఈ రోజు మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో ఒక మాట చెప్పారు. సాధ్యమైనంతవరకు వాస్తవాలను, సత్యాలను స్టేట్‌మెంట్‌లో పొందుపరిచామని ఇంకా కొన్ని వివరాలు అందవలసి వుందని చెప్పారు. కాబట్టి ఆ వివరాలన్నీ అందులో పొందుపరిస్తేనే వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ పూర్తికాదని మనవిచేస్తున్నాను. నేను అక్కడ జరుగుతున్న ఫ్యాక్ట్స్ గురించి మాట్లాడుతున్నాను పోలీసు డిపార్ట్‌మెంట్‌వారు ప్రతిరోజే చేసే మంచిపనులతోపాటు అక్కడి ప్రజలను, ప్రజా ప్రతినిధులను వేధించే పరిస్థితులున్నాయి దెబ్బలు కొట్టడం, కేసులు పెట్టడం, లంచాలు తీసుకోవడం నిత్యకృత్యాలన్న విషయం అందరికీ తెలుసు. మన పోలీసు డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు అందరికి తెలియనివి కావు. వారు చేసే అత్యంత ఘోరమైన, అత్యంత నీచమైన మానభంగాలు, అత్యాచారాలు పరాకాష్టకు చేరుకున్నాయి కాబట్టి వాటిపైన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది

ఛైర్మన్:– మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అంగీకరించలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, మీరు టెక్నికల్‌గా మాట్లాడుతున్నారు. ఏ అడ్జర్న్‌మెంట్ మోషన్ సంగతి కాదు. హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది దాని గురించి మాట్లాడడం జరుగుతున్నది. దానిని కూడా మీరు వద్దంటే ఎలా అధ్యక్షా?

11.10 ఉ. ఆ విధంగా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తర్వాత మనదేశంలో ఎన్నోమార్పులు వచ్చాయి. అసలు మన ప్రజాస్వామ్యంలో, శాసనసభలో ఎన్నో తప్పులున్నప్పటికీ, ప్రజలయొక్క అభిప్రాయాల పైన స్పందించే అవకాశం ఏర్పడింది. పంచాయతీరాజ్ సిస్టంను పెట్టుకున్నాం, స్థానిక సంస్థలు, స్థానిక ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి చర్యలను పెట్టుకున్నాము. వివిధ డిపార్ట్‌మెంట్లలో పాలనా సంస్కరణలు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము, అయితే ఈ విషయాలలో పోలీసు డిపార్ట్‌మెంట్ ఏమయినా జోక్యం చేసుకుంటుందా అంటే, ఏ మాత్రం ప్రజాతంత్రమయిన మార్పులకు ప్రయత్నం చేయకుండా, ఆ విధంగా వుండే డిపార్ట్‌మెంటు ఏమయినా వున్నాయనంటే, ఒక్క పోలీసు డిపార్ట్‌మెంట్ తప్ప మరొకటి లేదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా పోలీసు కమీషన్‌ను వేశాం. రిపోర్టుకు సంబంధించి ఒకటి, రెండు వాల్యూమ్స్ కూడా వచ్చాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్ అన్నది మొత్తం ప్రజాస్వామ్యానికి, ప్రజా జీవితానికి, శాంతిభద్రతలకు 'జీవకర్ర' లాంటిదని ఆ రిపోర్టులో చెప్పడం జరిగింది వెనకటి బ్రిటిషు కాలంలోగాని, లేకపోతే నిజాం నవాబుల కాలంలో, పోలీసులను ఒక దండనగా, ప్రజలు బాధపెట్టడానికి, వారిని బానిసలుగా చేసుకోవడానికి, ప్రజలను లొంగదీసుకోవడానికి, భయ భ్రాంతులను చేయడానికి ఉపయోగించుకోవడం జరిగింది ఈవెళ ఆ పరిస్థితి ఏమయినా

మారిందా అంటే, యిప్పటికీ ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పోలీసోళ్ళను తమ రాజకీయ కార్యక్రమాలకుగాని లేకపోతే ఏమయినా తమ తమ పనులను నిర్వర్తించడానికి ఉపయోగించుకుంటున్నారనే విషయం వాస్తవం. కేవలం పార్టీలే కాదు, పోలీసులు కూడా యిష్టారాజ్యంగా, ఎటువంటి అడ్డంకులు లేకుండా విచ్చలవిడిగా బరితెగించి కార్యక్రమాలు చేస్తున్న పరిస్థితి ఈనాడు వుంది. నేను మళ్ళీ ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎవ్వరూ కూడా అపార్థం చేసుకోకూడదు. పోలీసు వాళ్ళలో కూడా మంచి కానిస్టేబుల్స్, మంచి సి.ఐ.లు, మంచి డి.ఎస్.పి.లు, అదేవిధంగా మంచి ఎస్.పి.లు, మంచి అధికారులు వున్నారు. వారందరినీ మేము తప్పకుండా గౌరవిస్తున్నాం. వారి సహాయం తీసుకుంటున్నాం, వారి గురించి విమర్శించే అవసరం లేదు. వారే స్వయంగా కాలానుగుణంగా దేశంలో, ప్రజాస్వామ్యంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని, బాధ్యతగల పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారు. సవరణలను, సంస్కరణలను చేస్తున్నారు. ప్రభుత్వం చేయకపోయినప్పటికీ, వారే స్వయంగా ప్రజలతో సంబంధాలు పెంచుకుంటున్నారు. అలాంటి మంచి పోలీసు అధికారులకు పూర్తిగా అభినందనలు తెలియజేస్తూనే, యిప్పటికి కూడా అత్యధిక ప్రాంతాలలో, అత్యధిక పోలీసు అధికారులు, కానిస్టేబుల్స్ ప్రజలను బాధ పెట్టడం, హింసించడం, ప్రజలను దండించడం తమ హక్కని భావిస్తున్నారు. వాళ్ళను అదుపుచేయడానికి డిపార్టుమెంట్ ప్రయత్నం చేయడంలేదు. ప్రభుత్వం కూడా ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. నిన్ననో, మొన్ననో ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు చాలా సీరియస్‌గా చర్చిస్తున్నారని పత్రికలలో వచ్చింది. అదె పద్ధతిలొ మీరు సంస్కరణలు చేపడితే, పోలీసు డిపార్టుమెంటులో తప్పకుండా మార్పు వస్తుంది. ఈ విషయం మన హోం మంత్రిగార్కి తెలియంది కాదు. మీకు కూడా తెలియంది కాదు. ఈవేళ ప్రజలలో చైతన్యం అపారంగా పెరిగిపోతున్నది. క్రిమినల్ దృష్టి కలవాళ్ళల్లో కూడా చైతన్యం వచ్చింది. నేరాలుచేసే పద్ధతుల్లో మార్పురావచ్చు. చాలా మోడరన్ పద్ధతుల్లొ నేరాలు చేయవచ్చు. కాని సామాన్య ప్రజల్లో, గ్రామాలలో కష్టపడే వ్యవసాయకూలీలు, రైతాంగం, పేద ప్రజలు, సామాన్య బుద్ధిమంతులు, తమ సమస్యలను తామే పరిష్కరించుకొని, పరస్పర స్నేహభావంతో మెలిగేవారికి సంబంధించి ఎప్పుడైనా అభిప్రాయబేధాలు వచ్చినపుడు వారు పోలీసోళ్ళ వద్దకు వెళ్ళడానికి భయపడతారు. ఏదో ఒక కేసు పెట్టి వారిని పోలీసులు బాధపెడతారు. అప్పుడుగాని ఆ సామాన్యులకు పోలీసుల సంగతి తెలియదు. ఆ విధంగా పేద ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. పోలీసు డిపార్టుమెంటులో సంస్కరణలు తీసుకు రావలసిన అవసరం ఉంది. చాలాసార్లు ఈ సమస్యపై చర్చిస్తే, పోలీసు అధికారులు యిప్పటికీ వాదిస్తున్నారు. మేము ఎవ్వరికీ కూడా జవాబుదారీ కాదు. ఎవ్వరికీ మేము అకౌంటబిలిటీ లేము అని అంటున్నారు. ఎక్జిక్యూటివ్, లెజిస్లేచర్, జుడీషియరీ అనే మూడు వింగులు వున్నప్పటికీ ఎక్జిక్యూటివ్ వింగులో పోలీసు వాళ్ళు అత్యంత కీలకమయిన పాత్ర నిర్వహిస్తున్నపుడు, శాంతాభద్రతలు వారి చేతుల్లో వున్నప్పుడు, హోం మినిస్టరుగారు వారిని కంట్రోల్ చేస్తున్నపుడు, మేము హోం మినిస్టర్‌గార్కి జవాబుదారీ, ఆయన అసెంబ్లీకి జవాబుదారీ, అంతే తప్ప మాకు ప్రజలలో ఎక్స్‌పోజర్ అవసరం లేదని అంటున్నారు. ఇంతకుముందే ఈ విషయంపై చర్చించి ఈ సభలో మా పార్టీ తరఫున ప్రవేశపెట్టాము. ప్రజల సమస్యలకు సంబంధించి మండల సమావేశాలు నిర్వహిస్తే అందులో సబ్‌యిన్‌స్పెక్టర్, అదేవిధంగా సర్కిల్ యిన్‌స్పెక్టర్

పాల్గొనాలి. అదేవిధంగా జిల్లాస్థాయిలో డి.ఎస్.పి.లు, ఎస్.పి.లు కూడా వారివారి హోదాలో పాల్గొనాలి. ఎక్కడయినా ప్రజలకు యిబ్బందులు వచ్చినపుడు, అత్యాచారాలు జరిగినపుడు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ విషయంపై చర్చించే అవకాశం వుండాలి. ఆ సందర్భంలో పోలీసు అధికారులు తమకు సంబంధించి సంజాయిషి యిచ్చుకునే అవకాశం వుండాలి. అయితే పోలీసువాళ్ళు ఏమంటున్నారంటే, మమ్ములను ప్రజల ముందు పెడితే, ఎవ్వరూ మాకు మాట వినరు. అందుకొరకు మేము ఎవ్వరికీ జవాబుదారీ కాదు అని అంటున్నారు. చివరికి ఎం.ఎల్.ఏ. పోలీసుస్టేషనుకు పోతే గౌరవం యివ్వడం లేదు. 40–50 సంవత్సరాలు రాజకీయ చరిత్ర కలిగిన ప్రభుత్వం తరఫున పోలీసువాళ్ళకు నోటీసులు కూడా యిచ్చారు. శాసనసభ్యులు ఎంతటి వయసువారైనా, వారు వచ్చినపుడు అధికారులు లేచి నిలబడి, స్వాగతం చెప్పి, కూర్చోబెట్టి మర్యాద యిచ్చి ఎందుకు వచ్చారు. విషయంచెప్పండని అడిగి తెలుసుకోవాలి. ఆ గౌరవం కూడా కరువైపోయింది. మా కరీంనగర్ జిల్లాలో, నేను స్వయంగా వెళితే, ఎస్.పి.గారు 15 నిమిషముల తర్వాత నన్ను కూర్చోబెట్టి, సంగతేంటని అడిగితే, అయ్యా ఏమీ లేదు, మీకు నమస్కారం పెట్టుకొని వెళ్ళి పోతున్నానని చెప్పి వచ్చేశాను. ఆయన కడపలో బాగా కంట్రోలు చేశారన్నారు. ఎక్కడ ఏమి చేశారోగాని, ఇంగిత జ్ఞానం లేని, మర్యాద తెలియని అటువంటి అధికారులు ఆ పదవిలో వుండటానికి వీలులేదు. అదేవిధంగా ఎస్.పి.గారు జగిత్యాలలో కనపడిన వారందరిని చిత్రహింసలు పెట్టడం, భయపెట్టడం మొదలైన పనులు చేస్తుంటే, ఆయన బహదూర్ అని, బాగా పని చేస్తున్నాడని చెబుతున్నారు. అయితే ప్రజాస్వామ్యంలో ప్రజాజీవితంలో, అటువంటివారు ప్రజాకంటకులు, ప్రజాద్రోహులు, అలాంటివారిని తొలగించండి. ప్రక్కకు పెట్టండి. ప్రజాస్వామ్యంలో అటువంటివారు పనికిరారు. వారిపై చర్యలు తీసుకోండి. ఈ దృక్పథంలో మీరు చర్యలు తీసుకోకుంటే, వారిపైన ఆధారపడి, వారి కనుసన్నలలో మెలగి ప్రభుత్వాన్ని కాపాడుకుందామని ఆలోచిస్తే మాత్రం అది మీకు చరమవాక్యం అవుతుందని మనవిచేస్తున్నాను. పోలీసువాళ్ళను కంట్రోలు చేయండి. వారిని మీ పిడికిల్లో వుంచండి. వాళ్ళను దండించి, గద్దించే అధికారం మీకుండాలి. ఇక్కడ యింకొక విషయాన్ని మనవిచేస్తున్నాను. పోలీసువాళ్ళ దగ్గరకు క్రిమినల్స్ వెళతారు. ఆ సందర్భంలో వారు ఏమంటారంటే, చాలామంది క్రైమ్స్ చేస్తారు, దొంగతనాలు చేస్తారు, అటువంటి కేసుల విషయంలో మేము అప్పుడప్పుడు బూతులు మాట్లాడుతుంటాం. 24 గంటలు ఈ దొంగల మధ్య, అత్యాచారాలు చేసేవాళ్ళ మధ్య మానభంగాలుచేసే వాళ్ళు, చేయించే వాళ్ళ మధ్య మేము బ్రతకవలసివస్తోంది. మా పుర్రెలు ఆ విధంగా మారిపోయాయి. మేము ఆ విధంగా మాట్లాడినపుడు మీకు బాధ కలగవచ్చు, మీరు పెద్దవారు, వేరే విధంగా అనుకోవద్దని అంటున్నారు. అమాయకులు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని మనం అనుకుంటాం. కాని అది వారి హక్కని, శక్తి అని గుర్తిస్తున్నారు. ఆ విధంగా వుండడం వల్లే మేము నేరస్థులను అరికడుతున్నామనే అభిప్రాయం వారిలో వుంది. నేరస్థులు నేరాలు చేస్తే, వాటిని అర్థం చేసుకొని, అతను ఎందుకు చేశాడు, ఏ విధంగా న్యాయం చేకూర్చాలి, మళ్ళీ అతను నేరం చేయకుండా చూడడానికి ప్రయత్నం చేయాలి. నేరస్థుల్లో మార్పు తీసుకురావాలి. ఎవరైనా ఒక వ్యక్తి వంద అయిదు వందలు దొంగతనం చేసిరావచ్చు, వాడ్ని పట్టుకొచ్చి, వాడి వీపును పగులకొట్టి ఎందుకూ పనికిరాకుండా చేస్తే ఎవరు పెద్ద నేరస్థుడు? నేరస్థుని మీద నేరాలు చేస్తున్నటువంటి పోలీసువాళ్ళ గురించి మీరేమంటారు? నేరాలు చేస్తున్నవారి మీద కేసులు పెట్టండి, వెంటనేకోర్టుకు పంపించండి,

ఛార్జిషీట్ ఫైల్ చేయండి. తగిన శిక్షపడేలా చూడండి. అంతేగాని వాళ్లను పట్టుకొచ్చి, విచ్చలవిడిగా కొట్టి, పనికిరాకుండా చేసే పద్ధతి మంచిది కాదు. పదివేలు, యిరవై వేలు లంచాలుగా యిచ్చేకాలం యిపుడు లేదు. ఫలానా పోలీస్ స్టేషన్‌లో మమ్మలను ఒక సంవత్సరం వుండేటట్లుచేస్తే అయిదు, పది లక్షలు యిస్తామని అంటున్నారు. ఆ విధంగా ఉద్యోగాలు చేస్తున్నారు. అయిదు లక్షలు లంచం యిచ్చి యిరవై అయిదు లక్షలు సంపాదించుకుంటున్నారు. దురదృష్టవశాత్తు ఈ రాష్ట్రంలో వున్నటువంటి నక్సలైట్లు, తీవ్రవాద కార్యకలాపాలకు సంబంధించి కొన్ని పోలీసు స్టేషన్లలో లంచాలు తీసుకొని కోట్లకు పడగలెత్తిన సి.ఐ.లు మన దగ్గర వున్నారంటే మీరు నమ్మండి. సంబంధం లేని వ్యక్తులమీద కేసులు పెట్టి ప్రజలను పీడిస్తున్నారు. చాలామంది యువకులు ఏమంటున్నారంటే, అయ్యా, ఈ విధంగా మా నాయనను, మా మామను, మా కుటుంబాన్ని పోలీసోళ్లు బాధిస్తుంటే, మేము కూడా ఒక తుపాకీని పుచ్చుకొని అడవిలోకి పోయినట్లయితే ఏదో కొంత న్యాయం చేసుకోగలమనే అభిప్రాయం వారిలో ఏర్పడింది. ఆ విధంగా యువకుల్లో అభిప్రాయం ఏర్పడడానికి కారకులు ఎవరు? అసంతృప్తికి లోనవుతున్న యువత పెడదోవ పట్టకుండా వారిని సక్రమ మార్గంలో నడిపించే బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ మీద వుంది. రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే, కేవలం రోడ్లు వేయడం కాదు, చాలా పెద్ద పనులు చేస్తున్నారు. సంతోషమే, చెరువులు, ప్రాజెక్టులు కట్టడమే కాదు. అన్నిరకాల అభివృద్ధిని సాధించాలి. మీరు తీసుకొస్తున్న అభివృద్ధి వేరు. మెటీరియల్ అభివృద్ధి వేరు, దీనితోపాటు మానసికమయిన అభివృద్ధి కావాలి. దాని పేరు 'అభ్యుదయం'. మామూలు మెటీరియల్‌గా అభివృద్ధిచేసి, బాగా చేశాం, బాగా

11.20 ఉ.

ఖర్చుపెట్టాము అని చెప్పుకోవడం కాదు. ప్రజల మనస్సులలో మంచి ప్రభుత్వం వచ్చిందని, సుఖశాంతులు ఉన్నాయని, శాంతిభద్రతలు ఉన్నాయనే అభిప్రాయాన్ని కల్పించడమే అభ్యుదయం. దానికి ఆటంకం పోలీసులు మన హోమ్ మంత్రిగారు ఈ అభ్యుదయాన్ని అడ్డుకుంటున్నారు. మీరు సంస్కరణలను అమలుచేస్తే పోలీసు డిపార్టుమెంటు అభివృద్ధితోపాటు సమాజంలో అభ్యుదయానికి తోడ్పడుతుందని గుర్తించాలి. మరియు పోలీసు డిపార్టుమెంటులో ఎవరెవరు నేరస్తులున్నారో, వారిని పోలీసు అధికారులు అనుకోకుండా, వెంటనే కాలయాపన చేయకుండా తగిన శిక్షలు వేసి, సస్పెండు చేసి క్రిమినల్ కేసులు పెడితే తప్ప ఈ సమస్యలు పరిష్కారం కావు. రేపుచేసిన వారిని, దుండగాలు చేసిన వారిని వెంటనే అరెస్టుచేసి జైలులో ఎందుకు పెట్టరు? వారు ఎక్కడున్నారు? వారు తిరుగుతూ, త్రాగుతూ ఉన్నారు. ఇటువంటివి మరొక పౌరుడు చేసినట్లయితే పోలీసులు వెంటనే వారిని చితకకొట్టి జైలులో వేస్తారే మరి ఇంత ఘోరమైన హేయమైన కృత్యాలు చేసిన దుర్మార్గులకు వేసే శిక్ష గురించి, వారిని సస్పెండు చేసే ఆలోచనలో ఉన్నామని మంత్రిగారు అన్నారు. అటువంటి వారిని వెంటనే పట్టుకుని, కేసులు పెట్టి, జైలులో వేస్తే తప్ప పరిష్కార మార్గం లేదు. పోలీసు డిపార్టుమెంటు కరప్షన్‌డెన్‌గా మారింది. పోలీసు డిపార్టుమెంటులో ఎవరెవరు కరప్షన్ తీసుకుంటారో, వారిమీద యాంటీ కరప్షన్ డిపార్టుమెంటు వారికి ప్రత్యేక హెచ్చరిక చేసి, వారిమీద నిఘావేసి పట్టుకునే ప్రయత్నం చేయాలి. జిల్లాపరిషత్తులు, పంచాయత్‌సమితులు, మండలాలలో జరిగే మీటింగులలో పోలీసు ఆఫీసర్లు పాల్గొనాలని, వారిని భాగస్వాములను చేయాలని, వారు

రియాక్టు అయి తగిన సమాధానం చెప్పే పద్ధతిలో మన చట్టాలను, రూల్సును సవరించాలని కోరుతున్నాను. వారిపై బరువు, భయము పెట్టాలి. వారి ఇల్లు, పద్ధతి, రాజ్యం వేరని అనుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం వారికి ఉందనే విషయం మరచి పోతున్నారు.

ఈ రోజు మన రాష్ట్రంలో మైనారిటీస్ చాలామంది ఉన్నారు. మైనారిటీస్ చౌకగా దొరికారని, వారు నోరు లేనివారని, వారు చెప్పుకుంటే వినేవారు లేరని, వారిమీద అత్యాచారం చేయడం మంచి విధానం కాదు. నిన్నటి కద సజీవదహనం, ఇంకొక చోట రేప్‌కు గురికావడం, కదరిలో అత్యాచారం ఇవన్నీ మైనారిటీస్‌మీదనే జరుగుతున్నాయి. మైనారిటీల వారంతా ఆందోళన చెందుతున్నారు. వారి మనస్సులలో ఆందోళన లేకుండా చేసి, వారిని కాపాడే బాధ్యత పార్టీల పైనా, ప్రభుత్వం పైనా ఉన్నది. అప్పుడే అది మంచి ప్రభుత్వం. న్యాయమైన ప్రభుత్వం రావాలంటే మన రాజ్యాంగం ప్రకారం మైనారిటీలకు ఉన్న ప్రత్యేక హక్కులను కాపాడటంతోబాటు, శాంతిభద్రతలు కల్పించి, పౌర జీవితంలో వారికి ప్రత్యేక హక్కులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. అనేక కారణాల వల్ల మైనారిటీలలో అనుమానాలు పెరిగిపోతున్నాయి. దానితోబాటు అగ్నికి ఆజ్యం పోసినట్లు ఈ హింసలు జరగటంవల్ల వారు ఆందోళన పడుతున్నారు. వారు ఇంకా ఒంటరితనంగా, దూరంగా ఉన్నారు. వారికి ఆత్మవిశ్వాసం కల్పించి, ఈ జన జీవన స్రవంతిలోకి తీసుకువెళ్ళవలసిన బాధ్యత మీపైన, మాపైన ఉంది. మైనారిటీల పైన అత్యాచారాలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవాలి అని మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు కొన్ని ఫ్యాక్ట్స్ చెప్పారు. ఇటువంటి దుర్మార్గాలకు పరిష్కారం ఏమిటి? అన్ని పార్టీల నాయకులను కూర్చోపెట్టి, పోలీస్ కమీషనర్‌తో చర్చలు జరపాలని కేంద్రం చేసినప్పటికి ఎందుకు అమలుపరచడం లేదు? పోలీసులు అంటే ప్రజలలో మిత్రులు, సహాయకులు, సేవకులు అనే భావన రావడం లేదు. ఇంగ్లీషువాళ్ళ కాలంనాటి దుర్మార్గుల పరంపర సాగుతోంది. ఇది చాలా పెద్ద సమస్య. దీనిని చర్చించకపోతే, ఎంత అభివృద్ధి చేసినా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. సమాజంలో శాంతి, సంతృప్తి ఉండదు. అందుకని పోలీసు డిపార్టుమెంటును ప్రక్షాళన చేసి, వారిలో సామాజిక దృక్పథాన్ని తీసుకు రావడానికి, ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. పోలీసు డిపార్టుమెంటులో సంస్కరణలు తేవడానికి, వారికి సామాజిక స్పృహ కల్పించడానికి, ప్రజాతంత్ర జీవనంలో వారి బృహత్తరమైన పాత్ర గుర్తు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను. అప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుంది. ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా ఇటువంటి వాటివల్ల మంచిపేరు రాదు కాబట్టి ఈ సబ్జక్టును సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) :- అధ్యక్షా, ఇది చాలా దురదృష్టం. శాసనసభ సమావేశాలు వాయిదా పడిన వారం రోజులలో వరుసగా మైనారిటీల పైన దాడులు జరగడం అనేది నిజంగా నాగరిక సమాజంలో జరగవలసిన రీతిగా కాకుండా ఆటవిక రాజ్యంలో జరిగిన విధంగా జరిగాయని చెప్పడానికి నేను సంకోచించడం లేదు. ఈ సంఘటనలు వరుసగా జరిగాయి. తొమ్మిదవ తేదీన అనంతపురంలో మరియు మహబూబ్‌నగర్‌లో, హైదరాబాద్‌లో పదవతేదీన వరుసగా జరిగాయి. 6, 7 తారీఖులో మహబూబ్‌నగర్‌లో గిరిజన యువతిమీద

ఐదుగురు మానభంగం చేయడం జరిగింది. ఇది ఎవరో చేయడం కాదు. పోలీసులే చేశారు. ఎవరైతే రక్షకులో వారే భక్షకులు అయ్యారు. ఇటువంటి దానిని మామూలు నేరంగా చూస్తే ఎలా? ఫరీద్‌ఖాన్‌ను ఎందుకు చంపారు? అక్కడ అతని అన్న నేరస్థుడు. అతను తన అన్నగురించి వెళితే పోలీసులు అతనిని తీసుకువెళ్లారు. ఇది ఏ శాస్త్రంలో ఉంది? ఏ రాజ్యాంగంలో ఉందో మనవిచేయమని అడుగుతున్నాను. మంత్రిగారు ఎప్పుడూ చట్టం రూల్సు అని చెబుతారు. ఈ రూలు ఎక్కడ ఉందో చెప్పండి? తెలుసుకుంటాము. నేరస్థుడు దొరకకపోతే భార్యనో, తల్లినో తిప్పలు పెట్టాలని, అయ్యనో, అమ్మనో కొట్టాలని, తమ్ముడినో, అన్ననో చంపాలని ఏ చట్టంలో ఉందో చెప్పండి. నేరం చేయకపోయినా చేశాడని చెప్పడం ఎక్కడ ఉందోచెప్పండి? అతనిని కొట్టడమే కాకుండా తగులపెట్టి చంపడం అనేది ఎంతఘోరం, అది రాక్షసత్వం తప్ప మరొకటి కాదు ఏ ఆటోలో వెళ్లాడో అతనిని అడిగారా? అతను ఏమి చెబుతున్నాడు అంటే పడుకుందామని అన్నారని, తరువాత ఫరీద్‌ఖాన్ తగులబడి మొత్తుకుంటున్నాడని వివరం అడుగగా పోలీసులు నీ ఆటోలోని పెట్రోలు తీసుకుని తగులపెట్టారని ఫరీద్‌ఖాన్ చెప్పాడని ఆటో డ్రైవర్‌చెప్పాడు. ఇది ఎంత పెద్ద విషయం. దీనిని తీవ్రంగా తీసుకోవలసి ఉంది. వారిలో ఎంత అలజడి కలిగిస్తుందో మీరు కూడా ఆలోచించండి. నక్సలైట్లను దౌర్జన్యాలు మానుకొని ప్రజా జీవనంలోకి రమ్మని పదేపదే చెబుతున్నారు. మహబూబ్‌నగర్‌లో హుస్సేన్‌బీ పరిస్థితి చూసిన తరువాత ఎవరైనా వస్తారా? కామన్‌సెన్స్‌తో ఆలోచిద్దాము. కర్ర ఉన్నవానికి బర్రె ఉండదనే దానిని గురించి తరువాత మాట్లాడదాము. ఆ అమ్మాయిని తీసుకువెళ్ళి చెరచడానికి ఎవరు హక్కు ఇచ్చారు? ఏ చట్టం ఇది? దీనికి కారణం మైనారిటీస్ కావడమే. ఇది రికార్డులలో లేదు. ఇదే వ్యక్తులు 6వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో బల్మూర్ మండలంలో నరసాయిపల్లి గ్రామంలో గిరిజన యువతిపై నామూపాక మానభంగం చేశారు. కంప్లెయింట్ ఇచ్చింది
11.30 ఉ. 7వ తేదీన. మీరు అప్పుడే సస్పెండ్ చేసి వుంటే హుస్సేన్‌బీకి ఈ ఖర్మ పట్టేది కాదని నేను చెప్పదలుచుకొన్నాను. ఆ కంప్లెయింట్ మీద చర్య తీసుకొనే నాథుడే లేదు. పైగా అక్కడి ఎస్.ఐ., సి.ఐ., ఇద్దరూ కలసి గిరిజన యువతి ఇచ్చిన కంప్లెయింట్‌ను వాపసుచేసే ప్రయత్నం చేశారు. దాని పర్యవసానంగా 9వ తేదీన హుస్సేన్‌బీ సంఘటన జరిగింది. అంటే అసలు వీరు అవివేక మనుషులు వీరు పశు ప్రవర్తన కలిగి చేశారనేది మీ దృష్టికి వచ్చింది. అలాంటివారిపై చర్య తీసుకోకపోవడంవల్ల ఇంకో సంఘటన జరిగింది. ఇక మూడవ సంఘటన విషయానికి వస్తే అనంతపురం జిల్లాలోని కదిరిలో ఎక్సయిజ్ పేరిట బ్రాందీషాప్ యజమానులతో కలిసిపోయారు. అసలు వాడెవడు వీళ్లను తీసుకుపోవడానికి? ఆ ఇల్లు సోదాచేసే హక్కు వీళ్లకు ఎవరిచ్చారు? వాళ్లెంబడి వీళ్ళు ఎందుకు పోయారు? అక్కడికి పోయి మానభంగం చేస్తారా? ఇళ్లమీద దాడిచేస్తారా? ఏమిటిది? అసలు ఇది నాగరిక రాజ్యమేనా? మనం సివిలైజేషన్‌లో వున్నామా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇదేం రాజ్యం? ఇలా ఎందుకు జరుగుతున్నది? మీరు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై సీరియస్‌గా యాక్షన్ తీసుకోకపోవడంవల్లనే ఇలాంటివి జరుగుతున్నాయి. వాళ్లను సస్పెండ్ చేశామన్నారు. సస్పెండ్ చేస్తే సరిపోతుందా? వారంలో

రెండు చేసినవాడిని కేవలం సస్పెండ్ చేస్తే రేపు మళ్లీ వచ్చాక బ్రహ్మాండంగా ప్రజలమీద పడే పరిస్థితి వస్తుంది. దురదృష్టం ఏమిటంటే పెదకూరపాడు ఘటన కూడా ముస్లింలమీదే జరిగింది. మంత్రిగారు ఏం చెపుతున్నారంటే 40 మంది ముస్లిం యువకులు కర్రలు తీసుకొని వచ్చారట. 20 మంది ఇతర యువకులు కర్రలు తీసుకొని పోయారట. ముస్లిమే ఎందుకు చావాలి? ఆరుగురు ముస్లిములకే ఎందుకు దెబ్బలు తగలాలి? నాకు తెలియక అడుగుతున్నాను. ఇది చెప్పాలి. దీనిని ఏమని అనుకోందాం? అసలు విధానంలోనే మార్పులు వచ్చి ముస్లిములమీద దాడులు జరుగుతున్నాయని అనుకోమా? లేకుంటే సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్స్ ఎందుకు జరుగుతున్నాయి? అందువల్ల ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకో వలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అనేది ఎందుకు ఉంది? బలవంతుడిపై ఏమైనా జరిగితే వాడికి డబ్బు వుంటుంది. చేతిలో అధికారం ఉంటుంది. కొండమీది కోతిని కూడా దింపుకు వచ్చే శక్తి వుంటుంది. కాని బలహీన వర్గాలవారికి ఆ శక్తి వుండదు కాబట్టి వారి రక్షణ కోసం ప్రభుత్వం అనేది ఉంది. బలహీన వర్గాలవారి సంక్షేమంకోసమే ప్రభుత్వం ఉందన్న విషయాన్ని మీరు గుర్తెరగాలి. కాని వారికి రక్షణ కల్పించే బదులుగా వారిని భక్షించే పని జరుగుతున్నది. ఇదెక్కడిది? అసలు వరుసగా దాడులన్నీ వీరిమీదే జరుగుతుంటే ప్రభుత్వం తీవ్రంగా స్పందించకపోవడానికి కారణం ఏమిటి? నలుగురు కానిస్టేబుల్సును సస్పెండ్ చేశామన్నారు, సి.బి సి ఐ.డి. విచారణ జరుపుతుందన్నారు. సి.బి.సి ఐ.డి. విచారణ అంటే మీరు మా పోలీసులే అన్న ఆలోచనతో విచారణ సాగుతుంది. రెపు పొద్దున కేసులు బలహీనమైపోతాయి. వారు కేసులోంచి బయటపడతారు. అప్పుడు ప్రభుత్వమే తిరిగి వారికి ఉద్యోగాలు ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. మళ్లీ వారు ఇలాంటి పనులు చేస్తారు అందువల్ల అలాకాకుండా ఒక ప్రత్యేకమైన కోర్టును, మెజిస్ట్రేట్‌ను నిర్ణయించి ఇలాంటి కేసులలో ఎక్కడికక్కడ శిక్షపడేవిధంగా చేయండి. ఈ సంఘటనను మీరు తీవ్రంగా తీసుకోండి ఆదిలాబాద్‌లో భారతీబాయి మీద జరిగింది. అయితే వెంటనే మనం నిందితులను కఠినంగా శిక్షించామా? ఇలా వరుసగా ఘటనమీద ఘటన జరగడానికి కారణం ఏమిటి? ఈ నెల రోజులలోనే ప్రభుత్వం చాలా అపహాసింపబడింది. ఒకవైపున జైలులోంచి 72 మంది ఖైదీలు పారిపోయారంటే అది పోలీసువారి యొక్క బలహీనతను తెలియజేస్తున్నది. రెండవవైపున వరుసగా మహిళలు మానభంగాలకు గురయ్యారు. మూడవది కొంతమంది కాల్పులకు గుర్రై చచ్చారు. అదేవిధంగా ఎక్సయిజ్ కానిస్టేబుల్ సంఘటన ఉంది. ఆయన అసలు ఎక్సయిజ్ కానిస్టేబుల్ కాదట. స్పెషల్ పోలీసట. ఇక్కడా పోలీసే, అక్కడా పోలీసే. అసలు మేము అంత ఖర్చు పెడుతున్నాం, ఇంత ఖర్చుపెడుతున్నాం, ప్రపంచ బ్యాంకు దగ్గర అప్పు తెస్తున్నాం, అభివృద్ధి చేస్తున్నామని పొద్దుటిదాకా చెపుతున్నారు. అయితే ఇలాంటి పనులు జరిగితే మీటిముందు అభివృద్ధి నిలుస్తుందా అని అడుగుతున్నాను. పోలీసుల చేతల ముందు ఈ అభివృద్ధి నిలుస్తుందా? మీకు జ్ఞాపకం వుండి వుండాలి. రెండు సంవత్సరాలకు పూర్వం నేను బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడినప్పుడు అయ్యా, మీరు అవినీతిని అరికట్టండి, లేకుంటే అది మిమ్మల్ని మింగేస్తుంది, మనందరం మునిగిపోతాం అని ముఖ్యమంత్రిగారితో చెప్పాను. ఎందుకంటే మీ ఇల్లు కాలిపోతుంటే ఆర్పకపోతే మీ ఇంటికి ఆనుకొని వున్న మా ఇల్లుకూడా కాలిపోతుంది కదా? అందువల్ల అవినీతిని అరికట్టక తప్పదని చెప్పాను. కాంగ్రెస్‌వారు చేసిన పద్ధతిలోనే మీరూ చేస్తున్నారు 40 వేలు, 50 వేలు తీసుకొని అధికారులను మారుస్తున్నారు. ఆ తెల్లవారినుంచి ఆయన

కత్రిపట్టుకొని డబ్బులు ఇస్తావా లేదా అని వెంటబడుతున్నాడు. తప్పించుకొని తిరుగుతున్నా వెంటపడి డబ్బు వసూలు చేస్తున్నారు. ఒకవిధంగా పోలీసులు లైసెన్స్‌డ్ గూండాలుగా వ్యవహరిస్తున్నారు. దీనిని మీరు ఎంతవరకు అరికట్టలేరో అంతవరకూ మీ ప్రతిష్ట పెరగదు. ఈ విషయాన్ని మాత్రం మీరు గుర్తెరుగండి. నేను ఇదంతా బాధతో చెపుతున్నాను. ఇలాంటి వాటివల్ల మీరు అభివృద్ధి పనులు చేసినా ప్రయోజనం ఉండడం లేదు. ఈవేళ 10, 15 శాతం నీతి నిజాయితీ గలవారు వుంటే వాళ్లను మీరు ఎక్కడా స్థిమితంగా వుండనియడం లేదు. అలాంటివారు మీకు పనికిరావడం లేదు. అందువల్ల అవినీతిపరులు డైరెక్ట్‌గా రంగంమీదికి వస్తున్నారు. అలాంటివారి వల్ల ఈ సమాజం అలజడికి గురౌతున్నది. బస్సు దోపిడీలు జరిగిందీ ఈ కాలంలోనే. మనం లెక్కలు వేసి చూస్తే ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయో ఆలోచించాలి. నిన్న కదిరిలో ముంతాజ్ అనే 40 ఏళ్ల ఆమెను మీరు చెరుస్తారా? అంటే 30 ఏళ్లామెకు అయితే చెరపవచ్చు అని కాదు అర్థం. అంటే వాడు తల్లి ఈడే వున్న మనిషిని కూడా వదలిపెట్టే పరిస్థితిలో లేడు అనేది నేను చెప్ప దలుచుకొన్నాను. కోడలు దొరక్కపోతే అత్తయినా సరే – ఎవరైతేనేమి అనేకాడికి వచ్చింది. అందువల్ల ఇలాంటి పరిస్థితిని సీరియస్‌గా తీసుకోవలసిన అపసరం ఉంది. ఏ విధంగా జరుగుతోందో చెప్పవలసిన అవసరం ఉంది. అధ్యక్షులవారు టెక్నికల్‌గా రూల్ 63 క్రింద మంత్రిగారు ప్రకటన చేశారని చెప్పడం కాదు. దేని క్రింద అయితేనేం జరిగింది ఒక్కటే. తన్ని పడవేసినా, పడేసి తన్నినా అర్థం అదే. అంతే తన్ని పడవేశారన్నా, పడేసి తన్నారన్నా అదే అర్థం. అందువల్ల ఏ రూల్ క్రింద చర్చించినా చర్చ అదే. అందువల్ల ఈ చర్చకు ప్రాధాన్యత వుంది.

11.40 ఉ. కనుక ఈ చర్చ అన్నది చాలా అవసరం. అసలు పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. ఈ ఘటనను తీసుకుని ఇకముందు సింగిల్ ఘటన కూడా మైనారిటీల మీద జరగదు అనేటటువంటి హామీ మీరేమయినా ఇవ్వగలరా? బలహీనవర్గాలమీద జరగదు అన్న హామీ ఇవ్వగలిగితే ఇవ్వండి. అలా జరిగితే ప్రభుత్వం సహించే సమస్య లేదని చెప్పండి. అవసరం అయితే అలాంటివి జరిగినప్పుడు మీరయినా పోవాలి. వారయినా పోవాలి. అంతే పదవిలోనుంచి పోవలసిందే. ఆ విషయాన్ని గుర్తెరిగి ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకోవలసిన అవసరం ఉంది. అందుకని నేనే కోరేది దీనిమీద అవసరం అయితే స్పెషల్ కోర్టును వేయండి. స్పెషల్ కోర్టు వేసి వారికి న్యాయం జరిగేట్లు, సరయిన సాక్ష్యాలు పుట్టేట్లు చేయండి. ఈ జరిగిన అంశాలమీద, దీనిని ఏ విధంగా సహించడానికి వీలులేదు. దానికి సంబంధించిన ఎస్.ఐ., సి.ఐ.ని కాకుండా వేరే వారి ద్వారా ఈ కేసులు చేయించండి. లేకపోతే వారి దానిని కమ్ముకోవడానికి అవకాశం ఉంది. ఇప్పుడు చాలా ఉదాహరణలు చెప్పమంటే చెబుతాను. వారు కేసుని బలహీనం చేసుకుంటారు. కోర్టుకు వచ్చేసరికి సాక్ష్యాలు తారుమారు చెయడం ఈ పరిణామాలన్నీ వస్తాయి. రు.2 లక్షలు ఇస్తున్నామంటె హుసేన్‌బీ ఒక మాట అన్నది. రెండు లక్షలు ఇస్తే సరికాదు. వారిని శిక్షించేంతవరకు డబ్బు తీసుకునే పరిస్థితి లేదు అన్నది. అది నా మానభంగం ఖరీదు అనె మాట వస్తుంది అన్నది. దానిని మనం తీవ్రంగా తీసుకోవాలి. ప్రభుత్వానికి అది ఒక ఛాలెంజ్. అలాంటి అర్థం రాకుండా, అలాంటి అభిప్రాయం జనంలో

కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. అందుకని ఈ విషయాలమీద ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించాలి. అందులో మహిళలపైన, మహిళ అంటే బలహీన వర్గం, హరిజన, గిరిజన, బలహీన వర్గాలపైన, మైనారిటీ, బలహీన వర్గాలపైన జరిగిన ప్రతి విషయంమీద తీవ్రంగా తీసుకుంటేనే దీనిని అరికట్టగలం. చట్టబద్ధంగా కొన్ని చేయవచ్చు. ఆడవారిని సాయంత్రం పట్టుకోరాదు అంటే పట్టుకున్న ఉదాహరణలు కోకొల్లలు. ఫలానా పని చేయవద్దు అంటే ఆ ఫలానా పని ప్రభుత్వం గ్యారంటీగా చేస్తుంది. ఉదాహరణలతో చెప్పమంటే మరొక సందర్భంలో వివరంగా చెబుతాను. ఇవ్వాళ రాజేశ్వర రావుగారు ఎస్.పి.గారు అనుసరించిన విధానంపైన బాధను వ్యక్తం చేశారు. ఒక్క ఎస్.పి. అనే కాదు ఎస్.ఐ.లు కూడా వారు చేసే విధానాలపైన అంతకన్నా ఎక్కువ అవమానం భరిస్తున్నాము. ఇది మాకు బాగా అలవాటయింది. మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాకు పెత్తనం చేయడానికి ఎలాగూ కుదరదని జమేదారు కూడా మమ్ములను అంటాడు. ఏమయ్యా నీవు పైసా పుచ్చుకొనేవాడివా, ఇచ్చేవాడివా నీవు మాకు నీతులు చెప్పేదేమిటి నోరు మూసుకుని పో అంటున్నాడు. నీవు ఎన్నడూ రూపాయి ఇచ్చేవాడివి కాదని బాహాటంగా అంటున్నారు. అంత హీనంగా పరిస్థితి ఉంది. మీరు అటువంటి వారిని ఎందుకు పెడుతున్నారో, ఎందుకు ప్రాధాన్యత నిస్తున్నారో నాకు తెలియదు. అవన్నీ చెప్పేదానికి ఇది సందర్భం కాదు. ప్రస్తుతం మైనారిటీలకు సంబంధించి మాట్లాడుతున్నాము. దీనిపైన తీవ్రంగా స్పందించకపోతే తీవ్రమైన అనుమానాలు వస్తాయని హెచ్చరిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, 6వ తేదీ నుంచి ఈ సామూహిక మానభంగాల మీద, రోజూ జరుగుతున్న సంఘటనల మీద ప్రతిపక్ష నాయకులు ఇంతకుముందు మీ ముందు తెలియజేయడం జరిగింది. నిజంగా మన సభ్యసమాజం తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. పోలీసు రక్షకశాఖగా కన్నా భక్షకశాఖగా మారితే సామాన్య మానవునికి రక్షణ ఎక్కడ దొరుకుతుంది? అందరూకూడా ఆవేదన చెందవలసిన పరిస్థితి. ఈ రోజు మన బిజినెస్ అంతా పక్కకు పెట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్ మేము అడిగినప్పటికీ ఈ రకంగా అవకాశం ఇచ్చారు. నిజంగా దీనిపైన చర్చించేదానికి చాలా బాధాకరంగా ఉన్నప్పటికీ, ఈ సంఘటనలయొక్క పరిస్థితి, వారియొక్క ఆవేదన మనం చూసినట్లయితే పోలీసుయొక్క అకృత్యాలు, వారియొక్క రాక్షసత్వం స్పష్టంగా బయటపడుతున్నదో మనం ఈ సంఘటనలద్వారా, తెలుసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. వీటిని అదుపుచేయడానికి పోలీసు శాఖపైన కట్టుదిట్టమైన చర్యలు పకడ్‌బంధీగా తీసుకుంటుందో, లేదో ప్రభుత్వం తెలుపవలసిన అవసరం ఉంది.. అయితే ఇది కొత్త కాదు. ఈ పోలీసులు చేస్తున్న దుశ్చర్యలు ఎప్పుడూ ఖండిస్తున్నాము. వారు ఖాకీ దుస్తులు తొడగగానే వారికి హక్కులు లభించినట్లుగా ఫీలవుతున్నారు. బలహీనవర్గాలమీద, హరిజన, గిరిజన వర్గాలమీద, మహిళలపైన, మైనారిటీల పైన పేదవర్గాలపైన ఏదయినా చేయవచ్చు. స్వేచ్ఛగా అనుభవించవచ్చు అనుకుంటున్నారు. ఈ హక్కు కలిగినట్లుగా వారు వ్యవహరించడం చేస్తున్నారు. దీనిని తొలగించవలసిన అవసరం ఉంది. దానిని తొలగించకపోతే సామాన్యునికి రక్షణ కల్పించలేరు. కేవలం ధనవంతులకే రక్షణ అన్న చందం అవుతుంది. అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఎవరయితే పోలీసు ఉన్నారో, క్రిందిస్థాయి వారు కాని, పై స్థాయి వారు

కాని వారిపైన కఠిన చర్యలు తీసుకోకపోతే వారిని అరికట్టలేమన్నది మా పార్టీ తరఫున ఆవేదన తెలుపుతున్నాను.

6వ తేదీన అనంతపురం జిల్లా, కదిరిలో ముంతాజ్‌పైన ముగ్గురు ఎక్సయిజు పోలీసులు, అక్కడున్న పెన్షాపు వారు ఎందుకు పాల్పడవలసి వచ్చిందో ఆ మహిళపైన దుశ్చర్యలు ఎందుకు కొనసాగించారో కేవలం ఒక కారణం చెప్పారు. ముంతాజ్ పేదరికంలో ఉండడంవల్ల సారా అమ్ముకుని బ్రతికేది. ఇప్పుడు సారా అమ్మలేనప్పుడు కూడా ఆమెపైన తప్పుడు కేసులు పెడుతున్నారు. ఎందుకంటే తన కోడల్ని వారి దగ్గరకు పంపించనందుకు తప్పుడుకేసులు పెడుతున్నారని ఆమె ఆవేదన చెందుతున్నారు. పోలీసువారు పేదరికంలో ఉన్న అమ్మాయిలను ఆ రకంగా అనుభవించడానికి తప్పుడు కేసులు పెడుతున్న సంఘటనలు పెరుగుతున్న దానిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా, లేదా? ఇంతకుముందు అక్కడక్కడా మానభంగాల గురించి విన్నాము. కాని వారం రోజుల నుంచీ వరుసగా సామూహిక మానభంగాలు జరుగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ పోలీసు కానిస్టేబుల్స్ కాని, ఆటో డ్రైవర్స్ కాని, ఎక్సయిజ్ కానిస్టేబుల్స్ కాని ఈ జరిగిన సంఘటనలు దృష్టికి వస్తున్నాయి. 7.4.98న ఇక్కడున్న లాలాపేట ప్రాంతంలో మానసిక వికలాంగ బాలికపైన ముగ్గురు ఆటో డ్రైవర్లు సామూహికంగా మానభంగం చేశారు. ప్రతిరోజు పత్రికలలో వస్తున్నాయి. పోలీసులే ఈ విధంగా చేస్తుంటే మనం ఎందుకు చేయకూడదనే ఉద్దేశ్యంతో రౌడీలు, గుండాలు చేస్తున్నారు. వారికి ఆస్కారం కలిగించిన వారం అవుతున్నాము. కాబట్టి ఇటువంటివి అరికట్టాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

మహబూబ్‌నగర్‌లో కూడా మాజీ నక్సలైట్ అయిన హుస్సేన్‌బి పైన ఏ రకంగా మానభంగం చేశారో ఆమె స్వయంగా ముఖ్యమంత్రిగారికి వివరించడం జరిగింది. వివరించిన విషయాలపైన ఏమి చర్య తీసుకున్నారు? పోలీసులు ఏ రకంగా ఒకే స్కూటర్‌పైన ముగ్గురు వెళ్లి సంఘటన, ఏ రకంగా స్వైర విహారం చేస్తున్నారో – ఎక్కడ పడితే అక్కడ ఎవరిని పడితే వారిని అమ్మాయిలను కాని, కుటుంబ సభ్యులను కాని, సారా అమ్ముతున్నారని కాని, మాజీ నక్సలైట్లని అందరిని కూడా షేరు వేధింపులకు గురి చేస్తున్నారు. బ్లాక్‌మెయిల్ చేసి మానభంగాలకు గురి చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. హుసేన్‌బీ ముఖ్యమంత్రిగారికి చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెబుతూ వచ్చారు. ఎక్కడైతే మానభంగాలు జరుగుతున్నాయో అక్కడ లక్ష, రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తున్నాము, ఉద్యోగం ఇస్తున్నాము. పట్టాలిస్తున్నాము అని అంటున్నారు. ఆ రకంగా ప్రభుత్వం చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదని చెబుతున్నాను. జనార్ధనరెడ్డిగారు ఒక మాటన్నారు. తెలుగుదేశం వారు, బి.జె.పి. వారు కలిసిన తరువాత మానభంగాలు జరుగుతున్నాయి అంటున్నారు. కాని ఇది సరయిన పద్ధతి కాదు. జనార్ధనరెడ్డిగారికి బాగా తెలుసు. పాత పట్టణంలో మత సంఘర్షణలు జరగడం కొత్త కాదు. గతంలో ఏ రకంగా జరిగాయో వారికి తెలుసు. 1991–92లో 200 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఆ పరిస్థితి కూడా మర్చిపోయి మాట్లాడడం మంచిది కాద. ఏ ప్రభుత్వం ఉన్నా కూడా పైశాచికంగా కిరాతకాలు సాగుతున్నాయి. కాబట్టి దానిని అరికట్టవలసిన పరిస్థితి ఉంది.

11.50 ఉ. పాత పట్టణంలో మైనారిటీలపట్ల ఉన్న అపోహను తొలగించడానికి ముఖ్యమంత్రిగారు కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

ఫరీద్‌ఖాన్ విషయంలో మాత్రం అతని సోదరుడు రషీద్‌ఖాన్ ఇంటిలో అతనిని పట్టుకోవడానికి గత 3, 4 నెలల నుంచి ప్రయత్నం చేస్తున్నప్పటికి విఫలమైందని అర్ధరాత్రి అతనిని జహంగీర్ అనే ఆటోడ్రైవర్ ఆటోలో తీసుకుని వెళ్ళారు. ఇప్పటికైనా పోలీసులు సక్రమంగా అతనిపట్ల విచారణ జరిపించడానికి ఏదయినా చర్య తీసుకుందా? ఎందుకంటే పోలీసులే తనను పెట్రోలు పోసి కాల్చారని ఫరీద్‌ఖాన్ వాంగ్మూలం ఇచ్చాడు. అప్పటినుంచి జహంగీరు కనిపించడంలేదని పోలీసులు తెలుపుతున్నారు. అతను ఇప్పుడు ఎక్కడున్నాడు? ఫరీద్‌ఖాన్ మరదలు తహేరాబేగం కూడా తన బావను పెట్రోలు పోసి కాల్చి చంపారని అతను వాంగ్మూలం ఇచ్చారని చెప్పింది. వీరిద్దరూ చెప్పిన దానిని బట్టి చూస్తే పోలీసు వారిపైన కేసుపెట్టడం సమంజసం. కాదనడానికి వీలులేదు. పోలీసు కానిస్టేబుల్సే స్వయంగా పెట్రోలుపోసి కాల్చి చంపారని తెలిసి కూడా వారు తప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మధ్యవర్తి అయిన జహంగీరు చాలా మిస్టరీగా జరిగిందని అన్నారు. పోలీసులు కూడా ఒప్పుకున్నారు. ఆటోడ్రైవర్ జహంగీరు మొయిన్, ఫరీద్ వెంట వచ్చిన మరో అజ్ఞాత వ్యక్తి పారిపోవడం పలు అనుమానాలకు తావుఇస్తున్నది. అజ్ఞాత వ్యక్తి ఎవరు? అతని ఆచూకీ దొరికిందా, లేదా? పట్టుకున్నారా, లేదా? ఈ విషయాలు చర్చించాలంటే కేవలం సి.బి.సి.ఐ.డి.కి పంపించాము. ఆర్థికసహాయం చేస్తున్నామంటే, భార్యకు ఉద్యోగం ఇస్తున్నామంటే సరిపోదు. మైనారిటీ వర్గాలకు అన్యాయం జరుగుతుంది. సహాయం అందిస్తున్నాము కాని వారికి రక్షణ మాత్రం ఇవ్వలేకపోతున్నాము. అది మంచి పద్ధతి కాదు. జుడిషియల్ ఎంక్వయిరీ, హైకోర్టు సిటింగ్ జడ్జితో వేయిస్తే బాగుంటుంది. పోలీసువారే చేయాలంటే మంచి పద్ధతి కాదు. ఇంకో తప్పు చేసినవారమవుతాము. జనంలో ఆత్మస్థైర్యం దెబ్బ తింటుంది. జనంపై నిందలు వేసి తప్పుడు కేసులు పెట్టి ఇరికించడం ఈ రకంగా కొంతమంది పోలీసులు చేస్తుంటే మంచి వారు కూడా ఆత్మస్థైర్యం కోల్పోతారు. జుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే తప్పకుండా న్యాయ విచారణలో తేలిపోతుంది. ఎవరు నేరం చేశారో, ఎవరు హంతకులో బయట పడడానికి అవకాశం వస్తుంది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అంటే పోలీసులు మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తారు. మాపార్టీ తరఫున దానిని ఖండిస్తున్నాను. హైకోర్టు సిటింగ్ జడ్జిచేత హుసేన్‌షీ విషయంలో కాని, ఫరీద్‌ఖాన్ విషయంలో కాని ముంతాజ్ విషయంలో కాని ఇవన్నీ కూడా కేసులు ఎంక్వయిరీ చేయించాలి. అప్పుడే వారికి న్యాయం చేసిన వారం అవుతాము. ఫరీద్‌ఖాన్ చనిపోయినా తరువాత స్థానిక శాసనసభ్యుడు మిగతావారు ధర్నా చేశారు. ప్రభుత్వపరంగా హక్కుల గురించి లేకపోతే ఏదయినా రాజకీయం జరిగినప్పుడు ధర్నాలు చెయవచ్చు. పికెటింగ్ చేయవచ్చు. ఏదయినా చేయవచ్చు దానికి తప్పులేదు. కాని ఈ విషయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చి అక్కడి ఫర్నిచర్ ధ్వంసం చెయడం కాని పోలీసులను కొట్టడం కాని ఇవన్నీ ఖండించదలచుకున్నాను. ధర్నా చేస్తే పికెటింగ్ చేస్తే ప్రజాస్వామ్య పంథాలో ఏదయినా కార్యక్రమాలు తీసుకున్న దానిమీద తప్పుడు కేసులు పెట్టడం సమంజసం కాదు. హోంమినిస్టర్‌గారు ఎప్పుడూ చెబుతుంటారు. తప్పుచేసిన వారినెవరినయినా జైలులో పెడతాము అంటారు. తప్పుచేసిన వారిని వదిలిపెడుతున్నారు. తప్పుచేయని వారిని జైలులో పెడుతున్నారు. పాత పట్టణంలో పరిస్థితి ఎలా ఉందంటే లా అండ్ ఆర్డర్

విషయంలో బారా ఖూన్ మాఫ్ అనే పద్ధతిలో ఉంది. ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా పోతున్నారో వారిపైన చర్య తీసుకోండి. అటువంటి వారిపైన చర్య తీసుకోకపోతే పాత పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతోంది కాబట్టి మీరు నిజంగా చర్య తీసుకోండి. షంషేర్‌గంజ్ పోలీసులకు సంబంధం లేదు. సి.సి.ఎస్.కు సంబంధం ఉన్న కేసు. పోలీసు స్టేషన్‌కు వచ్చి దౌర్జన్యం చేయడానికి కారణం ఏమిటి? ఆ పోలీసులు ఎంతవరకు బాధ్యులు. ఫరీద్‌ఖాన్‌ను రక్షించడానికి వారు తీసుకున్న చర్యలు ఏమిటి? ఇది ఏమాత్రం తెలుపలేక పోతున్నాము. ఫరీద్‌ఖాన్‌ను మరదల్ని కూడా వేధిస్తున్నారు. 3, 4 నెలల క్రితం కొంత మంది ఆమె భర్తలేని సమయంలో ఆమెపైన అఘాయిత్యం చేశారు.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు).

ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఈ విషయాలు పోలీసులకు తెలుసు. ఆమెకు ఏమయినా వైద్యపరీక్షలు చేయించారా? ఫరీద్‌ఖాన్‌ను పెట్రోలు పోసి చంపడం, మహిళ పైన అత్యాచారం చేసిన నేరం ఒక రోజు కాదు 2, 3 నెలల నుంచి కంటిన్యూగా కొనసాగుతున్న విషయాలపైన అధికారులకు తెలుసు. ఇటువంటి సందర్భాలలో ప్రతిరోజు మీరు చేస్తున్న దినచర్యల పై అధికారులు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకోవాలి. కంటిన్యూగా చేస్తున్న సందర్భాలలో చాలా జరుగుతున్నాయి. పై అధికారులకు తెలియదు. క్రిందిస్థాయి అధికారులు మానవత్వం మర్చిపోయి రాక్షసత్వంతో కొనసాగిస్తున్నారు. పాతబస్తీలో ఉన్న బలహీనవర్గాల వారిని, పేదవర్గాల వారిని లొంగదీసుకోవడానికి, మహిళలను అవమాన పరచడానికి, వారిని మానభంగాలుచేయడానికి పాత పట్టణంలో పోలీసులు చాలామటుకు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. అటువంటి వారిమీద చర్య తీసుకోమని ఐ.పి.ఎస్. అధికారులకు చెప్పినా అలాంటి కానిస్టేబుల్స్ పైన చర్య తీసుకోకుండా ఉన్నారు. సర్కారీ దొంగలుగా, రౌడీలుగా పోలీసులు తయారవుతున్న పరిస్థితికి మనం దిగజారుతున్నాము. అటువంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు అలాంటి పోలీసులను డిస్మిస్‌చేయాలి. కేవలం సస్పెండ్ చేయడం మంచిది కాదు. ఇంతకు ముందు హోంమినిస్టర్‌గారు 12 మందిని సస్పెండ్ చేశామన్నారు. వారిపైన చర్య తీసుకున్నా మన్నారు. కేవలం కానిస్టేబుల్సే కాకుండా ఎస్.ఐ.లు, సి.ఐ.లు వారు కూడా భాగం పంచుకుంటారు కాబట్టి వారిపైన కూడా చర్య తీసుకోవడం సమంజసం.

అదేరకంగా జర్నలిస్టులపైన పోలీసులు తప్పుడు వార్తలు వ్రాస్తున్నారని కేసులు బనాయిస్తున్నారు. గుడంబా, మట్కా మొదలైన విషయాలపైన వ్రాయవద్దని వారిపైన కక్షగట్టి ప్రతి పేపర్ రిపోర్టర్లను, స్ట్రింగర్స్‌ని పోలీసులు వేధించడం జరుగుతోంది. వారం, పది రోజులపాటు వారిని కస్టడీలోకి తీసుకుని వేధించడం జరుగుతోంది. జరుగుతున్న విషయాలను ముఖ్యమంత్రిగారికి స్వయంగా జర్నలిస్టు యూనియన్స్ చెప్పినా కూడా అలాంటి పోలీసులపైన చర్య తీసుకోలేదు.

కరీంనగర్ జిల్లాలో ఈనాడు ఫోటోగ్రాఫర్‌ను కొట్టిన పోలీసును సస్పెండు చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. అయినా సస్పెండు చేయలేదు. అతనిపైన క్రిమినల్ కేసు నమోదు చేయమన్నా చేయలేదు. ఆంధ్రభూమి విలేఖరి సురేందర్‌పైన జరిగిన సంఘటనలో పోలీసులమీద చట్టపరమైన చర్య తీసుకోమని డిమాండ్ చేసినా ఇంతవరకూ

పాటైన కక్షసాధింపు చర్యలు చేయడంపట్ల వర్కింగ్ జర్నలిస్టులు చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఎవరినీ పోలీసులు విడిచిపెట్టే పరిస్థితిలో లేరు. కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులపైన కూడా ఎస్.ఐ., సి.ఐ. ఐ.పి.ఎస్. ఆఫీసర్స్‌లాగ డి.జి.పి. ఐ.జి.లాగ ప్రవర్తించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం చెప్పు చేతలలో పోలీసులు ఉండవచ్చు. ప్రజా ప్రతినిధులు, ప్రజా. నాయకులు పోలీసుల చెప్పుచేతలలో ఉండరనే విషయం హోంమినిస్టర్‌గారు అర్థం చేసుకోవాలి. వారు అదుపు తప్పుతున్నారు. వారికి లేని హక్కులను కల్పించుకుంటున్నారు. మీరు పురికొల్పుతున్నారు. అధికారపార్టీ వారు వారికి వత్తాసు పలుకుతున్నారు. ప్రతిపక్ష నాయకులను అణచివేయాలని పని చేయించుకుంటున్నారు. దానిమీద ధీమాతో ఆ పరిస్థితులను ఆసరా చేసుకుని ఎవరినీ లెక్క చేయడం లేదు. ఎం.ఎల్.ఏ.లను ఎం.పి.లను ఇతర పార్టీలవారిని, జర్నలిస్టులను, వ్యాపారస్థులను లెక్కచేయడం లేదు. వారిపైన ఏమాత్రం మీరు చర్య తీసుకోవడం లేదు. పోలీసులు రౌడీలతో దోస్తీ చేస్తున్నారు. రౌడీలతో, గుండాలతో, సంఘ విద్రోహులతో, అరాచకం చేసేవారితో, దొంగవ్యాపారం చేసేవారితో దోస్తీచేస్తూ, వారికి తొత్తులుగా ఉండి కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఈనాడు పోలీసులలో అవినీతి పెరుగుతోంది

12.00 మ. ఈరకమైన అకృత్యాలకు వారు పాల్పడుతున్నారు. వారికి మదమెక్కుతోంది. డబ్బు సంపాదిస్తున్నారు. ఏదైనా చేయగలుగుతున్నారు. కళ్ళుండీ కబోదుల్లా గుడ్డిగా రాక్షసకృత్యాలు చేయడం జరుగుతోంది. ఇటువంటి అకృత్యాలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎక్కువ సివిలియన్స్‌లో తక్కువ కనబడుతున్నాయి. దీనికి కారణం ఏమిటి? పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కూడా నీతినిజాయితీ గల ఆఫీసర్లు వున్నారు. అటువంటి నిజాయితీ గల ఆఫీసర్స్‌తో ఒక కమిటీ ఏర్పాటుచేయండి. పోలీసు ప్రవర్తన మార్చడంకోసం మనం ఏమి చర్యలు తీసుకుంటున్నాము? వారిని ఎలా ఎడ్యుకేట్ చేయగలం? వీరికి శిక్షణ తరగతులను నిర్వహించవలసిన అవసరం ఉంది. రాజకీయంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్న దేశిలోని పోలీసు కానిస్టేబుల్స్‌కు, యస్.ఐ., సి.ఐ., ఈ రకంగా డి.యస్.పి. లెవెల్ వరకు తప్పకుండా శిక్షణా తరగతులను నిర్వహించవలెనని కోరుతున్నాను. వారు యిష్టం వచ్చినట్లుగా దురాగతాలను చేస్తున్నారు. అధికారపార్టీ పోలీస్‌లను తమ తొత్తులుగా వాడుకుంటె సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన అవసరం ఉంది. మృగత్వంతో వారు చేసే పనులకు బాధ్యులు ఎవరు? ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయాలు తెలిసి చాలా బాధపడ్డారు? ఆందోళన చెందారు. "పోలీసు శాఖలోని ఎవరో ఒకరు చేసిన యిటువంటి పనులవల్ల మేము తల వంచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది" అని ముఖ్యమంత్రి, హోం శాఖామంత్రి తమ బాధను, ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిది. ముఖ్యమంత్రి, హోం శాఖామంత్రి అధికారపార్టీ వారే. వారే చేతగాని పరిస్థితిలో వుంటే మేము ఎంత బాధపడాలి? సామాన్య ప్రజలు ఎంత బాధపడాలి? పోలీసుశాఖను ప్రక్షాళనం చేయడంకోసం శిక్షణా తరగతులను నడపడం చాలా మంచి పద్ధతి. ఒక కమిటీని ఏర్పాటు చేయండి. మహిళలపైన అత్యాచారాలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా కొనసాగుతున్నాయి. గతంలో చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చింది. ఒకప్పుడు వాజ్‌పాయిగారు ఒక మాట చెప్పారు. మహిళలపైన అత్యాచారాలు, సామూహిక మానభంగాలు జరుగుతున్నప్పుడు, అటువంటి అకృత్యాలకు పాల్పడిన వారికి మరణ దండన విధించాలి వాజ్‌పాయి అన్నా[illegible]షనికి స[illegible]ంధించి చట్టాన్ని మార్చే విషయంలో

రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదిస్తే బాగుంటుంది. పకడ్బందీగా చట్టాన్ని అమలుపరుస్తే మానభంగాలు, అకృత్యాలు తగ్గి, మహిళలకు రక్షణ ఏర్పడుతుందనేది నా భావన. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అనేమాట అంటున్నాము. రేపు మన శాసనసభలో వందమంది మహిళా సభ్యులు రావచ్చు. చట్టాలు మార్చవలసిన అవసరం ఎంతయినా వుంది. మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టడంకోసం రాష్ట్రప్రభుత్వం కఠినాతికఠినమైన శిక్షలు అమలుజరపాలి. ఎంత పెద్దవారు అత్యాచారం చేసినా క్షమించకుండా చర్యలు అమలుజరపాలి. అప్పుడే సమాజంలో స్త్రీలను రక్షించగలుగుతాము. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- میڈم اسپیکر، چیف منسٹر ایوان میں ہوتے تو بہتر تھا وہ ابھی نہیں آئے ہیں۔ گذشتہ ایک ہفتہ سے اسمبلی کا سیشن نہیں تھا اس دوران میں پورے آندھرا پردیش میں پولیس کا ظلم مسلمانوں پر شروع ہوگیا تھا۔ بعد آنہ مسلسل ایک ہفتہ تک پولیس کا ظلم چلتا تھا۔ ہوم منسٹر صاحب ابھی پولیس کے ظلم کے تعلق سے چار بیانات دیئے ہیں۔ فرید خاں کے مرڈر کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ فرید خاں ایک عزت والے خاندان کا آدمی تھا۔ اسکے والد الکٹریسٹی میں کام کرتے ہیں۔ اس کا ایک کیس بھی کوئی بھی پولیس اسٹیشن میں درج نہیں تھا۔ وہ ایک عزت کی زندگی گذارنے والا شخص تھا۔ اسکے تقریباً ۷ بھائیاں ہیں۔ یہ سب میرے اسمبلی حلقہ میں ریاست نگر کے رہنے والے ہیں۔ میں اچھی طرح سے ان لوگوں سے واقف ہوں۔ ہندوستان کو آزادی ملکر بھی ۵۰ سال کا عرصہ ہو چکا۔ کوئی بھی حکومت مسلمانوں کے تعلق سے کوئی دلچسپی نہیں لیتی۔ چاہے وہ کانگریس کی حکومت ہو یا تلگودیشم کی حکومت ہو۔ مسلمان تعلیمی میدان اور معاشی اعتبار سے بہت ہی کم ہیں۔ فرید خاں کا ایک حقیقی بھائی مسٹر رشید خاں ہے۔ اسکو تعلیم نہیں ملنے کی وجہ سے پریشان تھا۔ معمولی کام کرکے اپنی زندگی گذار رہا تھا تعلیم نہیں ہونیکی وجہ سے اسمیں کچھ بری عادتیں آگئی تھیں چھوٹی موٹی چوری کے کیس میں ملوث ہوگیا تھا۔ اسکی یہ حرکتیں دیکھکر اسکے ماں باپ نے اسکو گھر سے نکال دیا تھا۔ وہ ریاست نگر سے نکل کر وٹے پلی جہانما میں اپنی زندگی گذار رہا تھا۔ وٹے پلی چارمینار حلقہ کے اندر آتا ہے۔ وہ اپنی ایک سال سے اچھی زندگی گذار رہا تھا۔ کوئی چوری کے کیس میں نہیں تھا۔ اسکو ۶ مہینہ کی سزا ہوئی تھی۔ اسکو جیل سے چھٹکر صرف دو مہینہ کا عرصہ ہی ہوا تھا۔ پھر چوری کے کیس میں لیجانے کیلئے پولیس والے جو سی سی ایس کے تھے تقریباً ۸ روز سے پھر رہے تھے۔ وہ نہیں مل رہا تھا۔ ایسی بھی اسکی زندگی کو خطرہ ہی ہے۔ وہ پولیس کے ڈر سے مارے مارے پھر رہا تھا۔ رشید خاں کے گھر پر پولیس ۸ دن سے پھر رہی تھی کیا اسکا علم ان لوگوں کو سی آئی ، اے سی پی اور ڈی سی پی کو نہیں تھا۔ یہ پولیس والے شراب پیئے ہوئے تھے۔ اور رشید کی بیوی کے ساتھ زنا کر رہے تھے۔ یہ سب اخبارات میں آیا ہے۔ رشید خاں اپنے گھر جا نہیں سک رہا تھا کیونکہ پولیس والے اسکے گھر پر تھے۔ اسلئے اپنی بیوی اور بچوں کو لانے کیلئے اپنے بھائی فرید خاں کو اپنے گھر بھیجا تھا۔ اسوقت رات کے ۱۱ بج رہے تھے۔ جب فرید خان اپنے بھائی رشید خاں کے گھر پہونچا تو دیکھا کہ یہاں پر پولیس والے موجود تھے۔ اور وہ حالت نشہ میں تھے۔ یہ پولیس والے فرید خاں کو دیکھکر پکڑ لیئے اور اسکو مارا پیٹا۔ اس سارے واقعہ کا علم کیا ڈی سی پی اور اے سی پی کو

نہیں تھا کیونکہ وہ لوگ ۸ روز سے آفیس نہیں آرہے تھے ۔ رشید خاں کو پکڑ کر لانے کیلئے بھی آفیسر ان پولیس والوں کو بھیجے تھے ۔ فرید خاں کو پولیس والے پکڑ کر اسکے ہاتھ پر ہینڈ کپ لگا دیئے ۔ رشید کا پتہ معلوم کرنے کیلئے فرید خاں کو لیکر اسکے خاندان کے گھروں کو لے گئے اور تلاش کیئے لیکن رشید خاں نہیں ملا ۔ ۱۱ بجے رات فرید خان کو لیکر پھر پولیس رشید خاں کے گھر واپس آگئی ۔ اس فرید کو ہینڈ کپ لگا کر آٹو کے ایک راڈ سے باندھ دیئے تھے ۔ یہ آٹو جہانگیر کا تھا وہ بھی ریاست نگر کا رہنے والا تھا ۔ تین بجے رات کو فرید خاں کو ان پولیس والوں نے پٹرول چھڑک کر جلا ڈالا ۔ اسکی چیخ و پکار سن کر جہانگیر نیند سے بیدار ہوا ۔

جہانگیر اپنے ہاتھوں، مٹی اور چادر سے بجھانے کی کوشش کرتا رہا ۔ فرید خاں تقریباً ۹۰ فیصد جل گیا تھا ۔ اسکو دواخانہ لے جانے کی کوشش کیا لیکن فرید خاں نے پہلے اپنے گھر لیجانے کیلئے کہا ۔ جہانگیر نے اسکو ریاست نگر لے گیا وہاں سے اسکے بھائیوں نے ایک خانگی ٹیکسی کے ذریعہ اپنے بھائی کو عثمانیہ ہاسپٹل لے گئے ۔ صبح ۴ بجے فرید خاں کا انتقال ہوگیا ۔ عثمانیہ ہاسپٹل والوں نے شمشیر گنج پولیس اسٹیشن کو اسکی اطلاع دی اور ایک مجسٹریٹ کے ذریعہ قبل از مرگ اسکا بیان قلمبند کیا گیا ۔ اسوقت اس نے اپنے بیان میں کہا کہ مجھے پولیس والوں نے جلا دیا ہے ۔ مجھے اسکا علم ہوتے ہی میں ٹیلیفون پر کمشنر سے بات کیا ۔ ہوم منسٹر صاحب سے بھی بات کرنیکی کوشش کرتا رہا لیکن بات نہیں ہوسکی ۔ میں نے عثمانیہ ہاسپٹل جاکر فرید خاں کو دیکھا وہ تقریباً ۹۰ فیصد جل چکا تھا ۔ میں کمشنر سے کہا کہ فرید خاں کو فوری سی ڈی آر ہاسپٹل کو بھیجا جائے تاکہ وہاں پر اسکا علاج خاطر خواہ ہوسکے ۔ اسی وقت کمشنر صاحب نے فرید خاں کو سی ڈی آر ہاسپٹل منتقل کر دیا ۔ گورنمنٹ کے خرچہ سے اسکا علاج جاری رہا لیکن صبح کی اولین ساعت میں انتقال ہوچکا ۔ میں نے چیف منسٹر اور ہوم منسٹر سے پھر بات کرنیکی کوشش کی لیکن بات نہیں ہوسکی ۔ حکومت نے ان پولیس والوں کو گرفتار کی ہے یا نہیں معلوم نہیں ۔ فرید خاں کو دفن کیا گیا ۔ چیف منسٹر صاحب نے ایک لاکھ روپیے کا ایکس گریشیا دینے کا اعلان کیا اور آرٹیکل ۳۱۱ کے تحت ان پولیس والوں کو نوکری سے برطرف کر دیا ۔ اے سی پی اور ڈی سی پی کے خلاف کیوں کارروائی نہیں کی گئی ۔ کیا سی آئی کو اسکا علم نہیں تھا جبکہ یہ تین پولیس والے ۸ روز سے آفیس نہیں آرہے تھے ۔ جبکہ یہ تین پولیس والے رشید خاں کے گھر میں سو رہے تھے ۔ کیا اسکا علم بھی اے سی پی اور ڈی سی پی کو نہیں تھا فرید خاں کی بیوہ کو صرف ایک لاکھ روپیے دینے سے کچھ ہونے والا نہیں ہے ۔ بلکہ حکومت سے میرا مطالبہ ہے کم سے کم ۵ لاکھ روپیے ایکس گریشیا دیا جائے ۔ گھر تعمیر کر لینے کیلئے ایک زمین بھی دیجائے ۔ چیف منسٹر صاحب آپ اس ایوان کو تیقن دینے کے باوجود کہ ایک ۶ سالہ لڑکی کی عصمت ریزی کی گئی تھی اس لڑکی کو آپ نے ایکس گریشیا دینے کا اعلان کیا تھا لیکن وہ آج تک نہیں ملا اور ایک دوسرا واقعہ ہے ایک دیوار گرنے کی وجہ سے دو لڑکے ہلاک ہوگئے تھے ۔ ان لڑکوں کے والدین کو بھی ایکس گریشیا دینے کا تیقن دیا لیکن آج تک انھیں ایکس گریشیا نہیں ملا ۔

ایسی باتوں سے کام چلنے والا نہیں ہے ۔ آپکی بیوروکریسی ٹھیک نہیں ہے ۔ آپ کے سیکریٹری آفیسرس باکس میں بیٹھے ہوئے ہیں ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فرید خاں کے جو دو لڑکے ہیں انھیں گورنمنٹ کیطرف سے ایک کارڈ جاری کیا جائے ۔ اس کارڈ کے ذریعہ فری طبی علاج سی ڈی آر او اپنے میں کرا کے ۔ اسکی ساری ذمہ داری حکومت کو لینا چاہیئے ۔

ایسے بہت سارے واقعات ہورہے ہیں۔ ایسے واقعات نہ صرف شہر حیدرآباد بلکہ سارے آندھرا پردیش میں رونما ہورہے ہیں۔ ابھی ابھی ہوم منسٹر صاحب نے بیانات دیئے ہیں۔ ایک ہی ہفتہ کے اندر ۲۳ واقعات ہوئے ہیں۔ جہاں پر مسلمانوں پر ظلم و ستم کیا گیا اور بعض مقامات پر مسلمانوں کو مار دیا گیا اور بعض مقامات پر مسلمان عورتوں کی عصمت ریزی کی گئی۔ ایک سابق نکسلائٹ اپنے شوہر کے ساتھ ناچارم محبوب نگر میں اپنی زندگی گذار رہی تھی اسکا ٹیز پولیس والوں نے اسکی عصمت ریزی کی۔ اس نے اپنی شکایت میں کہی کہ وہاں کے اڈیشنل ڈی سی پی مسٹر ناگو راؤ بھی ملوث ہے اسکے خلاف کوئی کارروائی نہیں کی گئی۔ جبکہ فرید خان کے کیس میں ۴ پولیس والوں کو حکومت نے نوکری سے برطرف کردیا لیکن حسین بی کے کیس میں کسی کو بھی برطرف نہیں کیا۔ اڈیشنل اے سی پی کو بھی برطرف کرنے کی ضرورت ہے جبکہ حسین بی بھی ایک شرافت کی زندگی گذار رہی تھی۔ آندھرا پردیش دیکھیں تو ایسا معلوم ہورہا ہے کہ یہاں پر کوئی لا اینڈ آرڈر نہیں ہے۔ جدہر دیکھو عصمت ریزی، قتل و غارتگیری کا ڈنا بنگ کے واقعات ہورہے ہیں۔ دو تین دن کے اندر تقریباً ۴ کیس ہوگئے۔ گنٹور کے اندر دو مسلمانوں کا قتل کیا گیا۔ مسلسل ۲۴ اگسٹ سے جبکہ چندرا بابو نائیڈو صاحب سنٹر میں بی جے پی حکومت کی تائید کی ہے اسوقت سے آپکے خود بیوروکریسی کی ذہنیت بدل گئی ہے۔ تلگو دیشم پارٹی کو سارے مسلمانوں نے یہ امید کرکے ووٹ دیئے تھے کہ یہ مسلمانوں کیلئے کچھ کرینگے لیکن ایلکشن کے فوری بعد ہی تلگو دیشم پارٹی نے بی جے پی حکومت کی تائید کردی۔ اسکی کیا وجہ ہے ہمیں معلوم نہیں آپ پہ کس قسم کا دباؤ تھا یا کس کا دباؤ تھا معلوم نہیں۔ بیوروکریسی کو کھلی چھوٹ مل گئی ہے وہ جو چاہے کر رہے ہیں وہ کچھ سن ہی نہیں رہے ہیں۔ ہوم منسٹر صاحب کو اخلاقی طور پر انھیں مستعفی ہونا چاہیئے تھا نہیں تو چیف منسٹر صاحب کو چاہیئے کہ فوری ہوم منسٹر صاحب کو برطرف کردیں۔ لال بہادر شاستری صاحب جب ریلوے منسٹر تھے ایک ریلوے کا حادثہ ہوا تھا اسوقت اخلاقی طور پر اپنا استعفی پیش کردیئے تھے۔ اسی طریقہ سے ہمارے اسٹیٹ کے سنجیوا ریڈی صاحب ایک خانگی کیس کے اندر ان پر ہائی کورٹ نے کچھ ریمارکس کیا تھا۔ اخلاقی طور پر وہ مستعفی ہوگئے تھے۔ یہاں پر مسلمانوں پر ظلم و زیادتیوں کا سلسلہ چل رہا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ یہ جو بھی مسلمانوں کے ساتھ واقعات ہوئے ہیں ان سب واقعات کی ہائی کورٹ کے ایک سٹنگ جج کے ذریعہ انکوائیری کروائی جائے۔ شہر حیدرآباد کے ایم ایل اے مسٹر اسد الدین اویسی صاحب پر جھوٹے مقدمات دائر کرنے کی کوئی ضرورت نہیں ہے انھیں اسمبلی میں بلوانے کی ضرورت ہے۔ شمشیر گنج پولیس اسٹیشن کا سرکل انسپکٹر مسٹر مادھوا ریڈی ہے جو وہ بھی بھونگیر کا رہنے والا ہے وہ ہوم منسٹر صاحب کا رشتہ دار ہے اسکا نام بھی ہوم منسٹر کا نام ہی ہے۔ اسکو ٹرانسفر کردیا گیا تھا لیکن ٹریبونل کے ذریعہ اپنے ٹرانسفر کو کینسل کرواکر سابقہ شمشیر گنج پولیس اسٹیشن پر ہی رہنے کا آرڈر لاتا ہے۔ مادھوا ریڈی نہ ہی کمشنر پولیس اور جائنٹ کمشنر پولیس کو پارٹی بناتا ہے اور نہ ہی یہ لوگ کوئی اپنا کاؤنٹر ٹریبونل میں داخل کرتے ہیں۔ اسلئے ایکس پارٹی آرڈر مل گیا ہے۔ شمشیر گنج پولیس اسٹیشن پر وہ دو کروڑ تین کروڑ کا لیا ہے وہ جہاں نما کے لینڈ گرابرس سے ملا ہوا ہے۔ ایک کمشنر کے خلاف آرڈر لاتا ہے تو پولیس کا اڈمنسٹریشن کیا ہے۔ مسلمان اپنے آپ کو عدم تحفظ میں محسوس کررہے ہیں۔ فرید خاں کے خاندان کو کم سے کم ۵ لاکھ

روپیئے ایکس گریشیا دیا جائے انھیں ایک زمین کا پٹہ دیا جائے ۔ فریدخاں کے بھائی حمید خاں پر جو جھوٹے کیس ڈالے ہیں اسکو فوری واپس لے لیا جائے ۔ ابھی بھی رشید خاں کی زندگی کو خطرہ ہے ۔ فوری موم منسٹر صاحب کو چاہیئے اپنے عہدہ سے مستعفی ہو جائیں ۔ اڈیشنل اے سی پی کے خلاف آرٹیکل ۳۱۱ کا استعمال کرتے ہوئے اسے بھی نوکری سے برطرف کیا جائے ۔

شری ممتاز احمد خان (یاقوت پورہ) :- ھوم منسٹر صاحب نے جو اپنا بیان دیئے کہ شمشیر گنج پولیس اسٹیشن کے حدود کے اندر وٹے پلی کا رہنے والا فرید خان کو پولیس والوں نے جلا ڈالا ۔ فرید خان کے ایک خاص بھائی رشید خان چوریوں کے کیس میں ملوث تھا ۔ اسے سزا دیں ہو چکی تھی ۔ وہ ۱۷ر جنوری کو جیل سے رہا ہوا تھا ۔ وہ تین مہینہ کی سزا کاٹ چکا تھا ۔ جیل سے دوسرے ہی روز سے رشید خاں کے گھر پر سنتوش نگر پولیس اسٹیشن کے دو کانسٹیبل مسٹر برما اور روشیا آکر تنگ کر رہے تھے کیونکہ یہ ریاست نگر میں اپنے ماں باپ کے گھر میں تھا ۔ پولیس کے تنگ کرنے کی وجہ سے ریاست نگر سے منتقل ہوکر وٹے پلی میں رہنے لگا اور وہ ایک شریفانہ زندگی گذار رہا تھا ۔ یہاں پر پولیس والوں نے اسکو ستانا شروع کر دیا تھا ۔ ۷ر اپریل کو رشید خان اپنی بیوی کو لیکر دواخانہ جا رہا تھا کیونکہ اسکی بیوی کے پیر میں زخم تھا اور دوسرے روز ۸ر اپریل کو ہماری عید تھی ۔ وہ غریب اپنی بیوی کو لیکر بس اسٹاپ پر ٹھیرا تھا ۔ پولیس کو دیکھتے ہی وہ فرار ہوگیا تھا ۔ اسکی بیوی کو یہ تین پولیس والے لیجا کر اسکی عصمت ریزی کرتے رہے ۔ عصمت ریزی کا سلسلہ تین دن تک جاری رہا ۔ ان تین پولیس والوں کے علاوہ ایک پولیس کا مخبر معین خان نے بھی اس عورت کی عصمت ریزی کی تھی ۔ فرید خان کے گھر آکر رشید خان اپنے بھائی کو بھیجا کہ میری بیوی کے ماں باپ کو کہیں کہ اپنی بیٹی کو بلا لیں ۔ کیونکہ میری عدم موجودگی میں پولیس والے میری بیوی یعنی انکی لڑکی کے ساتھ پولیس والے نازیبا حرکت کر رہے ہیں ۔ جب فرید خان اپنی بھاوج کے گھر پر گیا اسوقت پولیس والے باہر ٹھیرے ہوئے تھے ۔ مخبر اسے گرفتار کر لیا ۔ فرید خان کو لیکر سارے خاندان کے گھروں کو لیکر پھرے لیکن رشید خاں کا پتہ ہی نہیں چل سکا ۔ فرید خاں کو پھر واپس جب گھر لائے اسوقت فرید خان نے اپنی آنکھوں سے اپنی بھاوج کی عصمت ریزی کرتے ہوئے پولیس والوں کو دیکھا تھا ۔ یہ دیکھکر پریشان ہوگیا ۔ فرید خان کے ہاتھ میں ہینڈ کپ ڈال کر پولیس والوں کی ایک ہیرو ہونڈا گاڑی تھی اسکو باندھ دیا ۔ پولیس کا مخبر مسٹر معین خان بھی وہاں موجود تھا ۔ وہ فرید خاں سے بات کرتے ہوئے ٹھیرا ہوا تھا ۔ ایک آٹو ڈرائیور جہانگیر نامی جو ریاست نگر کا رہنے والا تھا وہ بھی فرید خان کے ساتھ آیا تھا ۔ رشید خاں کو پکڑنے کے بہانے فرید خاں کو دن تمام لیکر پھرتے رہے جب شام ہوگئی پھر رشید خاں کے گھر پہ واپس آگئے ۔ ۱ بجے رات جہانگیر خاں کے آٹو کے راڈ کو فرید خاں کے ہاتھ ہینڈ کپ ڈال کر باندھ دیئے تھے ۔ اسکو اس طریقہ سے باندھ دیئے تھے کہ وہ لیٹ بھی نہیں سکتا تھا ۔ وہ خاموشی سے سونے لگا ۔ جہانگیر خاں کو دور مقام پر سونے کیلئے بھیجدیا اور رات کے تین بجے تک فرید خاں کی بھاوج کے ساتھ زنا کرتے رہے ۔ تقریباً ۴ بجے رات کو اٹھے وہ لوگ حالت نشہ میں بھی تھے ۔ ان لوگوں نے ملکر فرید خاں پر پیٹرول ڈالکر اسے آگ لگا دی کیونکہ فرید خاں خود اپنی آنکھوں سے چشم دید گواہ تھا ۔ وہ اسکی بھاوج کے ساتھ زنا کر رہے تھے ۔ پولیس والے یہ سمجھے کہ فرید خاں ہمارے خلاف

پولیس کو شکایت کریگا۔ اسلئے پٹرول ڈالکر اسے جلا دیئے۔ فرید خاں کی چیخ و پکار سن کر جہانگیر آٹو ڈرائیور نیند سے بیدار ہوا۔ جہانگیر اس آگ کو بجھانے کی کوشش بھی کی۔ اس نے فرید خان کو لیکر سیدھا پولیس والے دواخانہ لے جا رہے تھے۔ جہانگیر آٹو ڈرائیور کو کہا کہ یہ آدمی سڑک پر جلا ہوا ملا اسکو دواخانہ لیکر آیا ہوں۔ دواخانہ عثمانیہ جا کر ڈاکٹرس سے یہی بات کہنا۔ ہم لوگ پیچھے آ رہے ہیں تو چلتے رہے۔ آٹو ڈرائیور فرید خاں کو آٹو میں بیٹھا کر لیجا رہا تھا۔ چارمینار کے پاس روکا اور پیچھے دیکھا کہ پولیس والے آ رہے یا نہیں۔ تقریباً کچھ دیر انتظار کیا لیکن پولیس والے وہاں سے غائب ہوگئے۔ وہ فرید خاں کے اسرار پر جہانگیر آٹو ڈرائیور نے سیدھا فرید خاں کے ماں باپ کے گھر ریاست نگر لے گیا۔ وہاں پر جانے کے بعد اسکے ماں باپ اور بھائیوں نے دیکھا اور فوری ایک خانگی کار کے ذریعہ فرید خاں کو عثمانیہ ہاسپٹل لا لیئے۔ قبل از مرگ مجسٹریٹ نے فرید خاں کا بیان لیا اسمیں بھی فرید خاں نے بیان میں کہا کہ یہ تین پولیس والوں نے مجھ پر پٹرول ڈالکر جلا دیئے ہیں۔ ھوم منسٹر یا چیف منسٹر فرید خاں کی جاوج سے بیان لیتے۔ سارے حالات کھل کر آپ کے سامنے آجاتے۔ لیکن آپ ایسا نہیں کئے۔ ایسے کئی واقعات ہمارے مسلمانوں کے ساتھ ہوتے ہیں۔ ۱۹۸۳ء میں تلگو دیشم پارٹی برسر اقتدار آئی اولڈ سٹی میں کرفیو لگنا ختم ہوگیا۔ ۱۹۹۶ء کے پارلیمنٹ الکشن میں مسلمانوں نے تلگو دیشم پارٹی کو ووٹ دیا۔ ایلکشن کے فوری بعد جب سنٹرل میں بی جے پی پارٹی نے حکومت بنائی اور اسکی تائید تلگو دیشم پارٹی نے کردی۔ اسکے فوری بعد ہی سے مسلمانوں پر پولیس کے ظلم کا سلسلہ شروع ہوگیا۔ مسلمانوں کی جان و مال سے کھیلا گیا۔ مسلمان اپنے آپ کو عدم تحفظ سمجھنے لگے ہیں۔ مسلمان عورتوں کی عصمت ریزیاں ہونا شروع ہوگئی ہیں۔ ایسے حالات میں ھوم منسٹر صاحب کو چاہیئے تھا کہ وہ اخلاقی طور پر مستعفی ہوجاتے لیکن ایسا نہیں کر رہے ہیں۔ میں چیف منسٹر سے مطالبہ کرتا ہوں کہ ھوم منسٹر کو فوری برطرف کردیں۔ حکومت نے فرید خاں کیلئے صرف ایک لاکھ روپیئے کا ایکس گریشیا دینے کا اعلان کرتی ہے وہ بالکل کم ہے۔ کم سے کم ۵ لاکھ روپیئے ایکس گریشیا دیا جائے۔ ان لڑکوں کو فری تعلیم دیا جائے۔ ان کے خاندان کو زمین کا پٹہ دیا جائے اور کسی فرد کو نوکری دیجائے۔ اتنا بڑا واقعہ ہونیکے بعد متعلقہ حلقہ کے ایم ایل اے مسٹر اسدالدین اویسی شمشیر گنج پولیس اسٹیشن پر پر امن احتجاج کرتے ہیں تو ان پر اور سابق ایم ایل اے مسٹر سید سجاد اور ایم آئی ایم کے کارکنوں پر جھوٹے الزامات کے تحت مقدمات درج کئے جاتے ہیں۔ یہ سراسر ناانصافی ہے۔ اس ایوان کے رکن اسمبلی پر ناقابل ضمانت مقدمات کے اندر بک کیا جاتا ہے اور انھیں گرفتار کرکے بلا رم پولیس اسٹیشن لیجایا جاتا ہے اور انھیں پتھروں پر سلایا جاتا ہے۔ وہ اس ایوان کے ایک غلو لیڈر ہیں انکے ساتھ ایسی حرکت کیجاتی ہے۔ ۱۹۸۹ء میں مسٹر امان اللہ خان کو پولیس گرفتار کرکے ہاسپٹل سے سیدھا جیل لیجاتی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری یہ مقدمات کو واپس لے لیا جائے اور انھیں رہا کیا جائے۔

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, హైదరాబాదు పాతపట్టణంలో షంషేర్‌గంజ్ పోలీసు స్టేషనులో జరిగిన సంఘటన చాలా బాధాకరమైన విషయంగా పరిగణించాలి. రషీద్‌ఖాన్ అనే నేరస్థుడిని పట్టుకోవడం కోసం సి.సి.ఎస్. నుంచి ముగ్గురు కానిస్టేబిల్సు గత కొన్ని రోజులనుంచి వారి యింటిముట్టూ కాపుకాయడం, యింట్లోకి వెళ్ళడం, యింట్లో వుండేవారిని వేధించడం, అయినప్పటికీ అతడు దొరకని పరిస్థితిలో వారి సోదరుడు ఫరీద్‌ఖాన్‌ను అరెస్టుచేసి, మీ సోదరుడు ఎక్కడ వున్నాడో చెప్పమని వేధించడం వంటివి జరిగాయి. ఒక నేరస్థుడు నేరం చేసినపుడు తప్పకుండా అతడిని శిక్షించే అధికారం, అరెస్టుచేసే అధికారం పోలీసులకువుంది. అధ్యక్షా, వారి బంధువులు, సోదరులు ఆ ప్రాంతంలో వుంటే అక్కడకు వెళ్ళి అరెస్టుచేయడం, మరో రెండు మూడు ప్రాంతాలకు వెళ్ళడం, అక్కడ కూడా దొరకకపోతే, వేరే ప్రాంతానికి వెళ్ళడం, దీనివల్ల తరువాత జరిగిన సంఘటనలవల్ల అక్కడ వున్న ప్రజలు భయభ్రాంతులుగా వున్న విషయం గమనించాలి. ఈ యొక్క ఫరీద్‌ఖాన్‌ను ఒక ఆటోలో వేసుకుని, రోజంతా ఆ ఆటోను ఎంగేజ్ చేసుకుని తిరిగి, అదే పనిగా పెట్టుకుని తిరిగి ఆ ముగ్గురు కానిస్టేబుల్సు మరి ఎవరి ఆదేశాల మేరకు వెళ్ళారో గమనించాలి. రషీద్‌ఖాన్ గారి భార్యను వేధించడం, యింట్లోకి చొరబడటం, ఏ విధంగా హింసించారో క్లియర్‌గా దర్యాప్తు చెయాల్సిన అవసరం ఉంది. నేరస్థుడు కాకపోయినప్పటికీ ఈ ఫరీద్‌ఖాన్‌కు హేండ్‌కఫ్స్ వేసి, అతని తప్పు రషీద్‌ఖాన్ సోదరుడు కావటమే, అతనిని చిన్న సందులోకి తీసుకుపోయి, ఏ ఆటోలో తిరిగారో, ఆ ఆటోలోనే పడుకోమని దుప్పటివేసి, యిలా ఈ విధంగా ఎందుకు చేశారో, వీటి అంతర్యం ఏమిటో దర్యాప్తు చేయాలి. అతని భార్య యింట్లో వుంది. అక్కడ ఆ ముగ్గురు కానిస్టేబుల్సు ఏ విధంగా హింసకు పాల్పడ్డారో ఆ విషయాన్ని లోతుగా దర్యాప్తు చెయాల్సిన అవసరంఉంది. అక్కడ కిరోసిన్ వుందని స్టేట్‌మెంటులో చెప్పారు. డయ్యింగ్ డిక్లరేషన్‌లో ఫరీద్‌ఖాన్‌చెబుతూ, నాకుబేడీలువేసి, ఆటోకికట్టి, పెట్రోలుపోసి తగులబెట్టారని చెప్పారకు. ఈ పోలీసుకానిస్టేబుల్సుకు అధికారం ఎవరిచ్చారు? ఈ యొక్క నేరస్థుడు నేరంచేస్తే అరెస్టుచెయాలి. కెసుపెట్టాలి, కోర్టులో హాజరుపరచాలిగాని పెట్రోలు పోశారంటే అది ఎంత దారుణమైనవిషయం? జంటనగరాలలో పేదప్రజానీకం ఎక్కడనివసిస్తున్నారో, వారంతా పాత కెసు పెట్టాలి, కోర్టులో హాజరు పరచాలి గాని పెట్రోలు పోశారంటే అది ఎంత దారుణమైన విషయం? జంటనగరాలలో పేదప్రజానీకం ఎక్కడ నివసిస్తున్నారో, వారంతా పాటపట్టణంలో పట్టణంలోజరిగిన సంఘటనకు మొత్తం భయభ్రాంతులయ్యారు. పెట్రోలుపోసి, అగ్గిపుల్లవెసి అంటిస్తే, మరి రక్షించవలసిన పోలీసులే ఆ విధంగా చర్యలు చేస్తున్నారా? మరి సామాన్య ప్రజానీకం ఎవరికి పోయి చెప్పుకోవాలి? వీటన్నింటినీ లోతుగా పరిశీలించి, దర్యాప్తు చెయించాలి. అధికారులు, మంత్రిగారు చెప్పారు. సస్పెండు చేశామని, సర్వీసు నుంచి రిమూవ్ చెశామని. నేరస్థులను ఎప్పటికీ నేరస్థులుగానే గుర్తించే వ్యవస్థ ఈ రోజు వుంది.

దొంగతనం వంటివి అనుకుని చేసేవి, అనుకోకుండా చేసేవి వుంటాయి. గతంలో తప్పుచేసి, నేరంచేసిన ఒక నేరస్థుడు తర్వాత నేరాలకు దూరంగా వుండాలనే ఆలోచనతో వుండవచ్చు. ఈ సి.సి.ఎస్. అధికారులు వాళ్ళ యింటికి పోవడం, ఆఫీసర్సు పిలుస్తున్నారని చెప్పడం, హింసించడం, సి.సి.ఎల్‌లో రెండు, మూడు రోజులు కూర్చోబెట్టడం, యిన్ని రోజులు ఎక్కడకు పోయావని ప్రశ్నించడంతోబాటు వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదని అధికారులు ప్రశ్నిస్తున్న సంఘటనలు ఈ జంటనగరాలలో జరుగుతున్నాయి. అతను

12.40 మ. నేరస్థుడై తప్పుచేస్తే అతను తిరిగి నేరంచేయకుండా ఉండడానికి ఏమిచర్యలు తీసుకోవాలో తప్పకుండా ఆలోచించాల్సిన అవసరంఉంది. అధికారులుకూడా అదేవిధంగా ప్రవర్తించారనేది మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నేరాలు చేయనప్పుడు కూడా నీవు నేరాలు ఎందుకు చేయడంలేదని కొన్ని కొన్ని సందర్భాలలో సి.సి.ఎస్.లో ప్రశ్నించడం జరుగుతోంది. అటువంటి సందర్భం వచ్చినపుడు వారు ఎవరయినా ప్రజా ప్రతినిధి దగ్గరకు వచ్చినప్పుడు వారు చెప్పినది విని ఆ రాజకీయ నాయకులు ఉన్నతాధికారులను అడిగితే ఎటువంటి జవాబు రాదు. వాడు దొంగ, రౌడీ వాడి గురించి మీరు ఎందుకు చేస్తున్నారు అని ప్రజా ప్రతినిధులను అడగడం జరుగుతోంది. అతను తప్పుచేసిన సందర్భంలో అతనిని ఏ విధంగా సర్మైన దారిలోకి తేవాలో, ఏ విధంగా సామాన్య జీవనం గడిపేవిధంగా చేయాలో ఆలోచించాలి తప్ప అతనిని రెచ్చగొట్టే విధంగా చేయడం జంటనగరాలలో జరుగుతోంది. ఈనాడు మాఫియా గాంగులు తయారుకావడానికి కారణం ఏమిటి? కొన్ని ప్రాంతాలలో కొన్ని సంఘటనలు జరిగితే పూర్తి వివరాలు తీసుకొని కొంతమంది అసలు నిందితులను వదిలివేయడం జరుగుతోంది. నిన్న పేపర్లో ఒక పోలీసు అధికారి స్టేట్‌మెంట్ చూచాను. ఆయన దీనికంతటికి కారణం రాజకీయ నాయకులే అని ఇచ్చారు. ఎప్పటి కప్పుడు పేపర్లో ఇస్తున్నారు సామాన్యపౌరుడు నాకు అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అన్ని అర్జీ ఇవ్వాలంటే భయపడే పరిస్థితి ఉంది. బయట వుండే పోలీసులు ఏ విధంగా ప్రవర్తిస్తారో మనం చూస్తున్నాము. ఈ పరిస్థితిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పేద కుటుంబానికి చెందిన రషీద్‌ఖాన్, వారి భార్యకు జరిగిన అన్యాయంపై పూర్తి దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఉంది. వారి కుటుంబానికి ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా వలన సమాజానికి మేలు చేసినవారం ఔతామా అంటే కాదు. ఇటువంటి సంఘటనలు ముందుముందు జరగకుండా చర్యలు తీసుకోవాలి. జంట నగరాలలో కొన్నిచోట్ల కానిస్టేబుల్ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొంటున్నాడు. సామాన్య పౌరులు ఏదయినా చెప్తే వారు చట్టానికి అతీతంగా వ్యవహరిస్తున్నారు. మేము కమీషనర్, మేము డిజిపి మమ్ములను ఎవరూ ఏమీ చేయలేరు మేము ఏది చెబితే అది జరుగుతుంది అనే పరిస్థితి ఉంది. సామాన్య పౌరుడికి రక్షణ కల్పించేవిధంగా వారు పోలీసు స్టేషన్‌లో, ఫిర్యాదు చేసినప్పుడు మన రాజ్యాంగంలో ఉండే ప్రజాస్వామ్య పద్ధతిలో, అందులో, నిర్దేశితమయిన చట్టప్రకారం వారికి తప్పకుండా రక్షణ కల్పించవలసి ఉంటుందని తెలియజేస్తున్నాను. హోంమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో కిరోసిన్‌తో కాలిన గాయాల వలన మరణించారని అన్నారు. కానీ అతను డైయింగ్ డిక్లరేషన్‌లో పెట్రోలు పోసి తగుల బెట్టారనే విషయాన్ని చెప్పారు. ఏ పరిస్థితిలో పెట్రోలు పోసి తగులబెట్టారు? వారం రోజులుగా వారు అక్కడ చేస్తున్న చర్యలు ఏమిటనేది పరిగణనలోకి తీసుకోవాలి. ఆటో డ్రైవర్ ఎవరు? ఎక్కడకు వెళ్లారు అతను మొయినా, షకీరా ఇద్దరు ఉన్నారా ఒక్కడేనా అనే విషయంపై కూడా పూర్తి దర్యాప్తు జరిపించాలి. మైనారిటీ పేద కుటుంబానికి జరిగిన అన్యాయం విషయం తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. సభ్యసమాజంలో ఇటువంటి చర్యలు చేపట్టేవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సి.బి.సి.ఐ.డితో ఎంక్వయిరీ చేయించాలి. 10వ తేదీన జరిగిన ఈ సంఘటనపై పోలీసుస్టేషన్ మీద రాళ్ళురువ్వడం, ఇద్దరు ముగ్గురు కానిస్టేబుల్స్‌కు గాయాలు తగలడం జరిగింది. ఆర్.టి.సి. బస్సుల అద్దాలు పగులగొట్టారు. ఆ ప్రాంతంలో భయానకమయిన పరిస్థితి ఉంది. పాతబస్తీలో

ఏదయినా సంఘటన జరిగితే అక్కడి ప్రజలు చాలా భయాందోళనలతో జీవిస్తున్నారు. అతను ఇచ్చిన డైయింగ్ డిక్లరేషన్ ఆధారంగా 307 సెక్షను క్రింద కేసు నమోదు చేశారని చెప్పారు. చనిపోయిన తరువాత 302 సెక్షను కూడా జతచేశామని చెప్పారు ఈ విధమయిన సంఘటనలు జరిగితే ప్రభుత్వం వెంటనే స్పందించి అతనిని సి.డి.ఆర్. హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయడమే కాకుండా సామాన్యపౌరునికి చట్టపరంగా రక్షణ కల్పించడమే కాక తప్పుచేసిన వారిని ఈ ప్రభుత్వం తప్పకుండా శిక్షిస్తుందని ఈ రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిన తీరు తెలియజేస్తున్నది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వున్నాయి. ఎన్నో సంఘటనలు జరిగాయి. అయితే గతంలో ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ సంఘటన జరిగిన సందర్భం చూస్తే అధికారులు, ప్రభుత్వం ఏ విధంగా రియాక్టయ్యారో మనకు తెలుస్తున్నది. వెంటనే ఆ కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. కమీషనర్‌గారు కూడా పేపర్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ప్రజలు అర్జీలు ఇవ్వడానికి పోలీసుస్టేషన్‌కు వస్తే వాటిని తీసుకొని చర్యలు తీసుకోడానికి అధికారులను పెడతామని చెప్పారు. సామాన్య ప్రజానీకం పోలీసు స్టేషన్‌కు పోతే వారికి న్యాయం జరిగేవిధంగా కానిస్టేబుల్ స్థాయినుండి ఆదేశాలు ఇవ్వాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. గత 6, 7 రోజులుగా జరిగిన సంఘటనలు చూస్తుంటే హైదరాబాద్‌లో జరిగిన సంఘటన, మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సంఘటన, మాజీ నక్సలైట్స్ బాధితురాలు విషయంలో కూడా ఆమె ఇమ్మీడియట్‌గా ముఖ్యమంత్రిగారిని కలిస్తే వెంటనే వారు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇటువంటి చర్యలు జరుగకుండా ముందు జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ పోలీసు అధికారులు కానిస్టేబుల్ కానీ, ఇన్‌స్పెక్టర్‌గానీ, సబ్ ఇన్‌స్పెక్టర్‌గానీ చట్టానికి అతీతులు కారనే విషయం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఆ ముగ్గురు నిందితులను అరెస్టుచేయడంలో జాప్యం జరిగిందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. వారిని ఇమ్మీడియట్‌గా అరెస్ట్‌చేసి కేసు బుక్‌చేసి జైలుకు పంపివుంటే ఇంకా త్వరగా న్యాయం జరిగివుండేదని పాతబస్తీ ప్రజానీకం భావిస్తున్నారని తెలియజేస్తున్నాను. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ కూడా వేసినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. రషీద్‌ఖాన్ నేరస్థుడు. ఈ రోజు ఇటువంటి నేరస్థులు వున్న సందర్భంలో వారు చేయని నేరం ఒప్పుకోమని వత్తిడి తెచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. అటువంటి చర్యలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను. ఈ రోజు అధికారులకు ప్రజా ప్రతినిధులు అంటే గౌరవం లేదు. సామాన్య ప్రజలు తమకు అన్యాయం జరిగిందని ప్రజా ప్రతినిధులకు చెబితే వారు చెప్పినా కూడా అధికారులు వినరు. సామాన్య ప్రజలు అధికారుల తమగోడు వినిపించుకొనేప్పుడే ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తారు కాబట్టి ప్రజా ప్రతినిధులు ప్రజల గురించి అధికారులకు చెబుతారనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 1996లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఒక శాసనసభ్యుడు ఒక కార్యకర్తకు అన్యాయం జరిగిందని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఒక సబ్ ఇన్‌స్పెక్టరుకుచెబితే, తప్పతాగిన ఆ సబ్ ఇన్‌స్పెక్టరు 40మంది పోలీసులతో ఆ శాసనసభ్యుల ఇంటికి వచ్చి ఇల్లంతా గాలించి నక్సలైట్ల మాదిరిగా, దోపిడీదారుని మాదిరిగా వారిని ఏ విధంగా తీసుకొని పోతారో ఆ విధంగా పోలీసుస్టేషన్‌కు తీసుకొని వెళ్లిన పరిస్థితి ఉందని మీదృష్టికి తెస్తున్నాను. ప్రజా ప్రతినిధులు చట్టానికి అతీతులు కారనే విషయం అందరికీ తెలుసు. అధికారులు కూడా చట్టానికి అతీతులు కాదనే విషయం సామాన్య ప్రజానీకానికి

తెలిసేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంఘటన జరుగకుండా చూడాలనే నా ఆవేదనను మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆ సబ్‌ఇన్‌స్పెక్టరు మీద గానీ, అధికారులమీద గానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వారు చెప్పిందే పై అధికారులు వింటారు. సామాన్య ప్రజానీకం, ప్రజా ప్రతినిధులు చెబితే వినే పరిస్థితిలో అధికారులు లేరు కనుక ఇటువంటి చర్యలు ముందు ముందు జరుగకుండా సామాన్య ప్రజానీకానికి ప్రభుత్వం మంచి ఎడ్మినిస్ట్రేషన్ ఇస్తుంది. సహాయం చేస్తుంది. న్యాయం చేస్తుంది అనే పద్ధతిలో వుంటే వచ్చే రోజులలో అధికారులపై నమ్మకం ఉంటుంది. దీనిని రాజకీయం చేయడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేవిధంగా అందరూ వ్యవహరించాలని కోరుతున్నాను. ఇటువంటి చర్యలు ఇకముందు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని మనం
12-50 మ. గుర్తించాలి. ఈ సభ్య సమాజంలో, ఈ పేద ప్రజానీకానికి ఎవరయితే బాధితులు ఉన్నారో వారికి న్యాయం చూకూర్చాలి. అలా కాకుండా దీనిని రాజకీయ ఆసరాగా తీసుకొని వేరే విషయాలలోకి వెళితే అది మంచి పద్ధతి కాదని తమద్వారా తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన ఈ సదవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జొన్నా సూర్యనారాయణ(కదిరి):- అధ్యక్షా, ఈ నెల 7వ తేదీన జరిగిన ఎక్సైజు విషయానికి సంబంధించి, కదిరి పట్టణంలో ముంతాజ్, రమణమ్మగార్లకు జరిగిన అన్యాయానికి చింతిస్తూ, ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ నియోజకవర్గ శాసనసభ్యుడిగా పూర్వాపరాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ అమానుషమయిన చర్య సభ్య సమాజంలో ఎవరూ హర్షించరు. సపోర్ట్‌చేయరు. అక్కడ కొంతమంది వ్యాపారస్థులు, డిపార్ట్‌మెంటువారు ప్రజలపై అమానుషంగా ప్రవర్తించిన మాట వాస్తవం. ఇది తెలిసిన వెంటనే ఎక్సైజ్ మినిస్టర్, జిల్లా మంత్రితో అక్కడకువెళ్లడం జరిగింది. అంతేగాక స్టేషన్ వద్దకు వచ్చిన సి.పి.ఐ. కాంగ్రెస్, తెలుగుదేశం కార్యకర్తలు ఇటువంటి పరిస్థితులను సహించము. న్యాయం చేయాలని ఉన్న విషయాన్ని తెలియజేసినప్పుడు తప్పకుండా చర్య తీసుకుంటామని మంత్రిగారు వాగ్దానం చేయడం జరిగింది. వారు న్యాయం చేస్తామని చెప్పారు. అప్పుడు అక్కడివారు సంతోషాన్ని వ్యక్తం చేయడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను. అక్కడ ఎందుకు ఈ విధంగా జరిగిందనేది మాత్రం పరిశీలించుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అక్కడ ఉన్న దుకాణాలకు పొరుగు రాష్ట్రమయిన కర్ణాటక నుండి లిక్కర్ వస్తూ ఉంటుంది. నేను ఈ విషయమై కదిరి పట్టణ ఎక్సైజ్ సూపరింటెండెంట్, సి.ఐ.కి చాలాసార్లు తెలియజేయడం జరిగింది. వ్యాపారులు కుమ్మక్కయి ఆ డిపార్ట్‌మెంట్‌వారితో లాలూచీపడి ఈ విధంగా వ్యాపారం చేయడంవల్ల జరగరాని కార్యక్రమాలు జరుగుతున్నాయని వారికి చెప్పడం జరిగింది. ఒకసారి మృదువుగా చెప్పడం, తరువాత గట్టిగా చెప్పినా కూడా వారు ఏ పరిస్థితిలోనూ వినలేదు. అది వాస్తవం. ఈ పరిస్థితుల కారణంగా రిటైల్ షాప్స్‌వారు కుమ్మక్కయి, ప్రక్క ఊర్లలో, పెద్ద పట్టణాలలో ఉన్న రేట్లకన్నా, విపరీతంగా రేట్లు పెంచారు. రు.30, రు.35/- కు వచ్చే లిక్కర్‌ని రు.70/-, రు. 80/-కి పెంచి

ఈ విధంగా వ్యాపారం చేయడంవల్ల, ముంతాజ్, రమణమ్మ ఇటువంటివారు బయటినుండి లిక్కర్ను తెచ్చుకోవడం అమ్ముకోవడం జరిగింది. ఈ ముంతాజ్ మీద సెక్షన్ 211, 288, 153, 94, 114 మొదలైన క్రిమినల్ కేసులు ఈ లిక్కర్ అమ్ముతూవుంటే పట్టుకొని పెట్టడం జరిగింది. నేను ఉన్న విషయాలను తెలియజేస్తున్నాను.

సి.పి.ఐ.(యం.) సభ్యులు శ్రీ ఎం.ఎ. గఫూర్, శ్రీ ఎన్. నరసింహారెడ్డిగార్లు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు .

శ్రీ బొత్స సూర్యనారాయణ:- నేను సపోర్ట్ చేయడం లేదు...

Chairperson:- It is not a Governmental presentation. You can allow him to speak. I request all of you to resume your respective seats.

(అంతరాయం)

శ్రీ బొత్స సూర్యనారాయణ:- ఆ ఇన్సిడెంట్ని సపోర్ట్ చేయడం లేదు. పూర్వాపరాలు చెబుతున్నాను. అది అమానుషమనే తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి(వనపర్తి):-సభ్యులు ఏమిమాట్లాడాలో స్క్రిప్ట్వారేఇస్తారా? The Member has got every right to speak his own version. Nobody can dictate him on this. Sir, I request you to allow him to make his submission. కృష్ణయాదవ్గారు మాట్లాడుతూ ఉంటే అభినందిస్తున్నాను. సూర్యనారాయణగారు చెబుతూ ఉంటే కాదని వారు చెప్పినట్లు మాట్లాడాలా? స్క్రిప్ట్వారే ఇస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ముంతాజ్మీద కేసులు ఉన్నమాట నిజమో, కాదో, ఉండవచ్చును. మన ఎం.ఎల్.ఏ.ల మీద కూడా చాలా కేసులు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. అటువంటి సందర్భంలో చర్చ వచ్చినదానిమీద మాట్లాడాలి. దానిని చర్చించాలి. ఆమె సారా వ్యాపారంమీద, ఎన్ని కేసులు ఉన్నాయని కాదు. అమ్మకపెట్టేటప్పుడు ఎన్నో ఉంటాయి. విషయం అది కాదు. ఇక్కడ ఆ చర్చ తప్పు.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am not quoting any rules or అక్కడ గౌరవసభ్యులు ఎవరూ వ్యతిరేకంగా చెప్పడం లేదు. I am only making a mere submission. దుర్మార్గాన్ని నేను సపోర్ట్ చేస్తున్నానని కాదు. ఒక ప్రక్కన గౌరవసభ్యులు... some facts are at his disposal. So, whatever facts are there in his knowledge, he wants to put the same before the House. సబ్మిషన్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

Sir, what the opposition is saying and what I do understand is, a woman should not necessarily be raped because she possess a bad character. We do definitely agree with that. We have nothing against that. That is not the question here. Here the question is if a Member wants to take his submission before the House, he should be allowed to do so with the permission of the Chair. As long as nothing unparliamentary and non-contraversial points were mentioned, he would be given permission to continue his speech. He got every right to do so.That is my submission.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము మా పార్టీ తరఫున అనంతపురం జిల్లాకు వెళ్ళడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ముంతాజ్, రమణమ్మలు అడ్మిట్ అయి ఉన్నారు. వారే చెప్పడం జరిగింది. మేము సారా వ్యాపారం చేశాము. ఇప్పుడు చెయడం లేదు అని కూడా అన్నారు. ఆ రోజున దాడిచేసినట్లు హోమ్ మినిస్టర్ చెప్పారు. రాత్రి ఒంటిగంటకు వెళ్ళారు. ఏమీ జరగలేదని అన్నారు. కాని ఆ ఇద్దరు మహిళలను ఆసుపత్రిలో చూసినట్లయితే చాలా దారుణంగా ఉంది. సీరియస్‌గా ఉన్నారు. వారిని రేప్ చేశారు. గాయాలన్నీ అయి రక్తప్రవాహం కనిపించింది. ఎంతో అన్యాయం జరిగింది. ఇదంతా జరిగిన తరువాత మళ్ళీ వారిపేరు తీసుకోవడం, వారిమీద కేసులు పెట్టడం ఏమి న్యాయం? ప్రభుత్వం శాంతిభద్రతలు బాగా ఉన్నాయని అంటూ ఉంటుంది...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- ముంతాజ్‌ని ఎక్సైజ్ కానిస్టేబుల్ మానభంగం చేయడం అసలు సమస్య. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఇవ్వడం జరిగింది. రేపులు చేశారు. అన్యాయం జరిగిన వాటి గురించి చెప్పక ముంతాజ్ బేగం సారా అమ్ముతుంటే అని ఆ కేసుల గురించి చెపుతారెందుకు. అత్యాచారాలు జరిగాయి. వాటి విషయం చెప్పమనండి.

1.00 మ.

(అంతరాయం)

శ్రీ కొన్నా సూర్యనారాయణ:- అధ్యక్షా, గౌరవసభ్యులు పూర్తిగా వినకుండా అపార్థం చేసుకొని మాట్లాడుతున్నారు. వ్యాపారస్థులు అక్కడ ఇన్‌వాల్వ్ అయినారని చెప్పాల్సిన అవసరం ఉంది. వ్యాపారస్థులది ముఖ్యమైన ఘట్టం. ఎక్సైజ్ రెయిడ్స్ విషయంగా వచ్చింది. వ్యాపారస్థులు ఇన్‌వాల్వ్ అయినారని చెప్పడానికి అది చెప్పానని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ తరువాత మంత్రిగారు వచ్చి ఆమెను పరామర్శించి, వైద్య సదుపాయాలను కల్పించి వెళ్ళిపోయారు. రాక్షసకృత్యాలకు వారు బలైపోయారు కాబట్టి ముంతాజ్‌కి మరియు రమణమ్మగార్లకు ముఖ్యమంత్రిగారు ఒక్కొక్కరికి లక్షరూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఈ సభలో ప్రకటించాలని కోరుతున్నాను. ముంతాజ్, రమణమ్మల ఆరోగ్యం బాగుచేయుటకుగాను మంచి ఆసుపత్రులలో చేర్పించి వైద్య సదుపాయాలు అందించాలని కోరుతున్నాను. మైనారిటీల ఎడలా, మైనారిటీ

మహిళల ఎడల పక్షపాతానికి శ్రద్ధ ఉంది కాబట్టి తగిన చర్యలు వెంటనే గైకొందని తెలియజేస్తున్నాను. సంబంధిత వ్యాపారస్తులకు కూడా అక్కడ సంబంధం ఉంది. ఉద్యోగస్తులకు సంబంధం ఉంది. వారిని సస్పెండ్ చేయడమున్నదే 'కాక వీరిని ఉద్యోగాల నుండి తొలగించాలని కోరుతున్నాను. అనంతపూర్‌జిల్లాకి సంబంధించిన ఏకైక కాంగ్రెస్ శాసనసభ్యుడైన శ్రీ దివాకరరెడ్డిగారు ఈ అంశాల విషయమై ఎందుకు చర్చించడానికి రాలేదని అడుగుతున్నాను. కాంగ్రెస్‌పార్టీకి చిత్తశుద్ధి ఉందా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉందని తెలియజేస్తున్నాను. వ్యాపారస్తులు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ జరుగుతోంది కాబట్టి వీరి లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని కోరుతున్నాను.

Sri Basheeruddin Babukhan(Bodhan):- Sir, the recent incidents which occurred in the city of Hyderabad, Kadiri, Mahabubnagar and Peddakurapadu whether on minorities or on women or on journalists or on politicians are all due to malice that exists in certain sections of the police. Malice to which this House has itself addressed many a time. Perhaps the Commission of Enquiries, Police Commissions and other organisations have reported as to how this can be set right. There have been instances of lock-up deaths in many parts of the State in the past irrespective of the Party in power. There have been instances of extortion innumerably which anybody in this House or anybody in the street will tell you. There have been excesses by the police on all manners of people from times immemorial irrespective of the Government in power. In the incident of Fareed Khan, he is handcuffed brutally before he is burnt. What was there in the minds of these three Police Constables? In this case, from auto-rickshaw he could not free himself, or outside the auto-rickshaw even if he died, he could not defend himself. Nothing can be brutal in their minds morethan this. Sir, a precious life has been lost. All the Members of this House have addressed themselves to it. They cannot politicise it because the Government of the day and the police under it have not perpetrated this crime. The Police, whether civil or excise, being the disciplined force must have acted on certain lines of action as laid down in their own manuals, or instructions or in the orders that are issued to them or in various enactments that govern them. Fareed died. Ex-gratia one lakh may be asked. House site may be asked.. Something for widow, may be asked to

settle the issue. Thus, it is a trauma of the family getting remedy or lessening it by this ex-gratia. I cannot say more than that.

Sir, the constables, I need not name again, proposed to spend three days watching to apprehend Rasheed at his house. As has been mentioned by my colleague here whether the immediate Police Officers let it be the Sub Inspector or Circle Inspector or DSP or Assistant Commissioner of Police, aware of the absence of these three constables from the Police Station? They have to report daily in the Police Station. If they don't report in the Police Station, they have to ascertain whether the Constables were sent by any officer. When the Constables spend three days in the house of a person, what they are all doing?

Now, Mumtaz our colleague has said much more. I don't want to repeat that. Here is a trauma of the entire family-Fareed - Rasheed etc., I am not repeating because they happened to be the minority candidates or from that community What this House is trying to say is that this is the brutality of a Force or a section of the Force that acted against Fareed.

In the case of Hussain Bee a woman, I would not again say what happened. She belongs to a minority community, muslim That is the second aspect. Addressing ourselves to the issue here in this House, we have been passing resolutions in this House to give reprsentation to woman. There is a proposal also to give representation to the extent of one third in the Parliament so that they have the empowerment politically. Our own State Govt recently under the leadership of Sri Chandrababu Naidu came up with a policy for empowerment of women in the State. He talked about much. Sri NTR in the days gone-by amended the concerned Act to say that the women should have a right of property particularly in the Hindu Succession Act. We have been addressing ourselves to the problem. What has gone away from the society when the society begins to say a woman as a woman. Say in our culture in the Muslim culture, may be in

1·10 మ· others cultures also. I am not saying 'No' and yet women may be the mothers may be the sisters and may be he daughters. Without considering these, they are being assaulted. We may give ex-gratia. But that does nt solve the problem. We have now a Commission established for women at the Government of India level. I think, we have also one such Commission. But the Society has not given the women their due position which they deserve. First of all we must put then into that position which they are entitled to.

One question that arises in the minds of some of us, I do not know whether, Mr. Amanullah Khan has also raised it, a signal has gone in to the minds of certain people in the administration that because there is a BJP Government at the Cente and because we have done something to support that Government perhaps temporarily for one time, as I have mentioned this in my statement after my resignation as Minister, that there is nobody to protect the minorities. Some minority will always remain a minority in any part of the country or in any part of the world? Because they are such. A small section of a community irrespective of religion, is always likely to suffer at the hands of any majority - irrespective of community or class of people, whether they are in the East or in the West or in America or anywhere-else. Therefore, America provided for Indians as ethnic minority some privileges. It is true. It is a fact, Minority in this country also suffers and is likely to suffer and therefore, I said in the House when I was making a statement to take care of them. God is there. He will take care of all of us. But politically we - as the Government - have to take special precaution to ensure that they do not suffer any brutality at the hands of law. It also happens that the minority may suffer at the hands of the State and these vulnerable Section of the people hardly agitate.

ان کو کوئی پوچھنے والا نہیں ہے۔

Therefore, nothing will happen. I have touched this aspect only because I know the concern of this Hosue. They will address themselves to this issue. Actually I know the concern of the Government. it has shown its sensitivity and I am sure it will continue to show its sensitivity.

I would like to specially point out the affairs of the Muslim community in the old city. They may be suffering themselves. A small incident takes place a small agitation, some stone throwing. Muslims are involved. Number of errors take place. in that area every time. All this is mindboggling. I know why it happens. If you go and talk to them, they will tell you. کوئی پوچھنے والا نہیں ہے۔ کوئی بولنے والا نہیں ہے۔ وہ آواز اٹھا کر خاموش ہوجائیں گے۔

The boys run away. Women in the house run away. If they don't go to their work, their business, their livelihood is lost. You look at the trauma they suffer. Then the police enter the house to find out where they are. Any time they enter - whether it is day or night. I am not saying that it happens in this Government. It happens all times. It has been happening for a long time. May be Mr. Amanullah Khan, may be Mr.Owaisi, thrust upon this during these many years. But, I am now telling you this. Cases are booked or their names are taken for action in the list. What happens - if you want to get out of the list, you pay Rs.5,000/- or else, they take mother or father to the Police Station and say "Where is your son?" "We don't know where my son is", they tell. "He must have run away because of your fear. Your are catching all of them because you have the list and FIR registered." I had seen in 1990 when communal riots took place in the city of Hyderabad. I have seen two Police Officers at that time.

1.20 They brought Rasheed and five hundred others. The Police started searching for them who were not there in the F.I.R. They were arrested and some were searched for arrest. They have to give money to some of the Police Officers or men of Police or Constables of Police to remove their names. This is the trauma of the Old City. The Muslim are suffering. It may happen to every community also. There hae been Commissions of Inquiry. Many Commissions of Inquiry were requested and demanded in this House and some were conceded by the Government. But, what happens to these Commissions of Inquiry? There were huge communal riots after Ganesh procession was taken out in the streets of Hyderabad. The Commission of Inquiry was ordered some years ago. The whole process started. It continues. Fortunately or

unfortunately soemtimes less and sometiems more. The Commission of Inquiry indicts whom? The Ganesh Procession was not taken out by the Muslims. But, the Muslims were indicated and they were held responsible. Most wrong. I am cautioning here. Last year, on the occasion of the observance of protest against the demolition of Babri Masjid some Muslim demonstrations were taken out Amanullah Khan called for bandh. After all, shops were closed. Anyway, the Muslims went round asking to observe bandh. At some place, Police firing took place. One person passing the way on a scooter was killed in the firing. How are the Muslims responsible? The Police Officer was unconcerned. Then, what is the use of the Commission of Inquiry? I have discussed with the Chief Minister. The Chief Minister said: 'Let us discuss about the issue in the House' The Chief Minister asked to give suggestions in the House.

Sir, I am asking one thing. Is there any proper orientation or training course for the Police Officers? Are there any orientation courses for the Police personnel? Are the trained properly? Why do they easily go for rape? Can an ordinary citizen think of committing rape? It does not happen. A Police man as a law enforcing authority commits rape on helpless, defence-less and unprotected. Perhaps, they do not have proper orientation course or training or mental outlook and they think they can do something or anything. I do not say about all of them. The Government always says there is demoralisation in Police Officers or Police Forces get demoralised. If action is taken against t hem. Nothing will

(Sri P. Chandrasekhar in the Chair).

happen. 85,000 Constables are there. But the action that should be taken must be severe. Action should be taken against the Police Officers also, because on the part of their subordinates there is a dereliction of duty. There is such a thing.

There is an act to prevent atrocities against the S.Cs.

(Bell)

I am making some concrete suggestions. Even if I call a man by his original caste I will be arrested and punished. I can be booked under the Act. Why cannot the same Act be applied to minorities and women so that people in general and the Police in particular, and others who are in authority do not perpetrate these things? It is for the Government to examine this. Our Police Manuals clearly lay down that the Police Officers are accountable. Howo many parts fo DGPs we have created? What these people are doing? Where is the accountability of Police? Are they accountable in general? We have created such a hierarchy of Police. This has to be seen.

Sir, a 15 Point Programme is mentioned. There is a proportional representation in the Police force either in the Central or State Governments or C.R.P.F. for minorities. Are we implementing this? Are we making efforts in this direction? I would like to request the Government to examine the I.P.C. Can any Government misuse the Police force during elections? When the ruling party misuses the Police they, in turn, take advantage. Government thinks they can do anything. They misuse for their own purpose.

Chairman:- Please conclude.

Sri Basheeruddin Babukhan:- I am giving suggestions. Let a conference or seminar be held to take a serious note of it. I know how serious the Chief Minister is. He told us to raise the issue while the debate was on. He said 'Let us hear from everybody'.

I hope the House is aware of the Law Commission recommendations and the Police Commission recommendations. Has the Government taken cognizance of those recommendations? Let them be taken a serious note so that there will be streamling of the Police force.

Thank you, very much.

శ్రీ ఎం. కోదండరెడ్డి(ముషీరాబాద్):- అధ్యక్షా, ఆడపడుచు కంటతడిపెడితే ఈ ప్రభుత్వానికి క్షేమం కాదు. గౌరవ శాసనసభ్యులు ప్రతిభా భారతిగారు సభలో ఉన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన రోజుల్లో కీర్తిశేషులు శ్రీ ఎన్.టి.రామారావు గారు ఒకానొక సందర్భంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఆడపడుచు

అర్ధరాత్రి ఒంటరిగా ఒంటినిండా నగలు పెట్టుకొని ఎక్కడికంటే అక్కడికి వెళ్ళే పరిస్థితి రావాలని అన్నారు. ఆడపడుచుకు రక్షణ ఉండాలి. స్వేచ్ఛ ఉండాలి. శాంతి భద్రతలు బాగా ఉండాలని అనే మాట మాట్లాడినారు. నేను మంచి మాటే చెబుతున్నాను. కాని ఈ రోజు అదే నాయకుని ధర్మాలతో, కార్యక్రమాలతో ఈ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం పని చేస్తున్నది. ఈ రాష్ట్ర చరిత్రలో, శాసనసభ చరిత్రలో నేను అనుకొంటా ఒకసారి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వాయిదా తీర్మానం...

(అంతరాయం)

1.30 మ. రెండవసారి, ఈనాడు శాసనసభలో మా పార్టీ, అన్ని ప్రతిపక్షపార్టీలు ఏకాభిప్రాయంతో వాయిదా తీర్మానాన్ని మీకు ఇవ్వడం జరిగింది. ఈ వాయిదా తీర్మానం ఇవ్వడానికి కారణం మా కాంగ్రెస్‌పార్టీ శాసనసభా పక్ష బృందం హైదరాబాదులో జరిగిన సంఘటన అంటే ఫరీద్‌ఖాన్‌ని పెట్రోలుపోసి తగులబెట్టడం, పెదకూరపాడులో ఇద్దరు వ్యక్తులపై బాంబులు వేసి చంపడం, హసీనబీ మానభంగం, ముంతాజ్ మానభంగం ఈ విషయాలన్నింటిపై నిజనిర్ధారణ చేయడానికిగాను జీవన్‌రెడ్డిగారు, కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ బృందం వెళ్ళి చూడడం జరిగింది. తప్పకుండా ఈ విషయాలను శాసనసభలో చర్చించి సమస్యల పరిష్కారం కావాలని, నేరస్థులను శిక్షించాలనే ఉద్దేశ్యంతో మాపార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా ఏకాభిప్రాయంతో, ఆవేదనతో, ఆందోళనతో చర్చించాలనే అభిప్రాయానికి రావడం జరిగింది. తమరూ దయతో అంగీకరించారు. పోలీసు వ్యవస్థ చేస్తున్న అప్రతిష్ఠ కార్యక్రమాలను అదుపుల చేయడానికి, స్త్రీలకు రక్షణ కల్పించడానికి, ప్రధానంగా మైనారిటీ ముస్లింలకు రక్షణ కల్పించేందుకు సూచనలు ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది.

హోమ్ మినిస్టర్ మాధవరెడ్డిగారు ఏదయినా మాట్లాడితే రాజకీయం చేస్తున్నారనే మాట్లాడతారు. ఇది భావ్యం కాదు. 1994లో ప్రత్యేకంగా ఎన్నికలు జరిగిన తరువాత ఎన్నో సందర్భాలలో ప్రశ్నోత్తరాల సమయంలో, జీరో అవర్‌లో, 304లో, డిమాండ్స్‌లో అనేక సందర్భాలలో అంటే జైళ్ళ నిర్వహణ, లా అండ్ ఆర్డర్ మొదలగు విషయాలలో అనేక సూచనలు ప్రతిపక్ష పార్టీలు చెప్పడం జరిగింది. హైదరాబాదు రాజధాని నగరంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లలో ఏ విధంగా అక్కడ నిర్వహణ జరుగుతోంది. నేరస్థుల నేర నిర్ధారణ చేయడానికి ఏ విధమయిన పద్ధతులు అవలంభిస్తున్నారు అనేది కాదు. 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా ఏ పద్ధతి అవలంభిస్తున్నారనేది ఎప్పుడయినా హోమ్ మినిస్టర్ స్టడీ చేశారా? ఎప్పుడయినా పోలీసు స్టేషన్‌కి వెళ్ళి అక్కడి లాకప్ పరిస్థితి, వాటి నిర్వహణ, క్రిందిస్థాయి జమేదారు నుండి ఎన్ని సమస్యలు ఉన్నాయనేది పరిశీలించారా? వారు ఎన్ని సంవత్సరాల నుండి అన్నారు మొదలయినవి అధ్యయనం చేశారా? నేను వారిని విమర్శించడం లేదు. వారు నల్గొండ జిల్లాకే మంత్రికాదు. రాష్ట్రానికి మంత్రి, అందులో ప్రధానంగా హోమ్‌శాఖ ఈ సంఘటనలు ఇన్నిప్రాంతాలలో జరిగాయి. ఎప్పటికప్పుడు ఎక్కడి కక్కడ ఈ వివరాలను సేకరించి, నేరస్థులను శిక్షించే విధంగా పూర్వాపరాలు తెలుసుకొని అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఉంటే ఇంత తీవ్రమయిన ఆందోళన కలిగి ఉండేది కాదు అని మనవిచేస్తున్నాను. హైదరాబాదులో మహమ్మద్ ఫరీద్‌ఖాన్ పైన పెట్రోలు పోసి తగులబెట్టిన

సంఘటన దారుణమయినది. అసలు ఆయన నేరస్థుడు కాదు. అసలు అతను ఎన్నడూ ఒక్క క్రైమ్ కూడా చేసిన దాఖలా లేదు. అసలు నేరం ఎవరయినా చేసివుంటే దానిని బయట పెట్టడానికి అంటే నేరపరిశోధన చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఇలా కాదు.

ముఖ్యమంత్రిగారు 21వ శతాబ్దంలో శాస్త్రీయ పద్ధతులు, అధునాతన పద్ధతులు ఉన్నాయని అంటూ ఉంటారు. వాటిద్వారా ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అంటూ ఉంటారు. యంత్రాంగం అలా చేస్తుంది, ఇలా చేస్తుంది అని పలు సందర్భాలలో చెప్పిన మాట గుర్తు చేస్తున్నాను. వారివద్ద అధునాతన పద్ధతులు లేవా? ఈ విధంగా హింసించడానికి ఎందుకు ప్రయత్నం చేశారు. అందరూ భయపడుతున్నారు. పర్వేజ్‌ఖాన్‌ని పెట్రోలు పోసి తగులబెట్టడం ఏమిటి? ముఖ్యమంత్రిగారు స్వయంగా సూచనలు చేయమని అన్నారు. అసలు నేరస్థులను పట్టుకొనే విషయంలో, నేరాలను త్వరగా పరిష్కరించే విషయంలో అధునాతన పద్ధతులు అవలంభించమనండి. హైదరాబాదు అనే కాదు. అవసరమయితే జిల్లాలలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్‌ని విజిట్ చేయమనండి. ఎవరయితే నీతినిజాయితీ గల పోలీసు అధికారులు ఉన్నారో వారిని అభినందించమనండి. వారికి ప్రమోషన్స్ ఇవ్వమనండి. వారి వెన్ను తట్టి పని చేయించమనండి. పెత్తందులకు లొంగని నిష్పని అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసిన సంఘటనలు ఉన్నాయి అందువల్లే ఈ పాపాలు, ఈనాడు జరిగిన ఈ సంఘటనలకు కారణాలు అవే. ఇందుకు హోమ్ మినిస్టర్ బాధ్యత వహించాలి. గతంలో కొన్ని జిల్లాలలో ప్రజా ప్రతినిధులు అనేక తప్పుడు కార్యక్రమాలు చేస్తున్నప్పుడు పోలీసు అధికారులు సదరు నేరాలు తగ్గించడానికి ప్రయత్నించినప్పుడు కొన్ని శక్తులకు తలవొగ్గి ఆ పోలీసు అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

పెద్దిరెడ్డి రాజేశ్వరరావుగారు మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో పోలీసు అధికారులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పాతికేయులని, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ని, సామాన్య ప్రజలని హింసించడం జరుగుతోంది. ఆ కేసు విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. హరిజన, గిరిజనుల మీద దాడులు మొదలగు సంఘటనలన్నీ జరుగుతున్నాయి. ఎవరిని ఏ విధంగా శిక్షించాలో ఆ విధంగా శిక్షించమనండి. ఎవరిని ఏ విధంగా చూడాలో అదే విధంగా చూడమనండి. మంచివారిని ఎంకరేజ్ చేయమనండి. మంచి అధికారులను నిర్వీర్యం చేసేవిధంగా ప్రయత్నంచేస్తే, రాష్ట్రంలో పరిస్థితులు ఇంతకన్నా దారుణంగా ఉంటాయని తెలియజేస్తున్నాను.

పెదకూరపాడులో జరిగిన సంఘటన చాలా దారుణమయినది. పాశవిక పద్ధతిలో బాంబులతో దాడిచేసి ఇద్దరు వ్యక్తులను హతమార్చడం జరిగింది. 1998 లోక్‌సభ ఎన్నికలు జరిగేటప్పుడు ఇటువంటి ప్రమాదం జరగబోతోందనే మాట. అంతే ఈ విధమయిన దాడులు జరిగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధి, శాసనసభ్యులు అయిన శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు, ఆ ప్రాంత ప్రజలు అంతా పోలీసు అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగింది.

1.40 మ. ఆ ఫిర్యాదును ఆధారంగా చేసుకొని నేరస్థులను పట్టుకొనివుంటే ఈ రోజు ఈ ఇద్దరి ప్రాణాలను కాపాడుకోగలిగివుండేవారం. ఆ రకంగా కాకపోగా వారిని

ఇంకా ప్రోత్సహించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనికి కారణాలు చెప్పమన్నారు. ది హిందూ పత్రికలో చెప్పారు. ఇది మా స్వంత పత్రిక కాదు. దీనిని నేనేమే రాజకీయం చేయడం లేదు. అక్కడ జరిగిన సంఘటనల విషయంలో చాల వివరంగా చెప్పారు. ఏ విధంగా లా అండ్ ఆర్డర్ దిగజారింది, ఆ సంఘటన ఎందుకు జరిగిందో ఆ పత్రికలో వివరంగా చెప్పడం జరిగింది. "After the split in the Telugu Desam Party, Mr. Anjaneyulu sailed with the N.T.R. Group, while Mr. Prasad joined the Chandrababu Group. Mr. Prasad became a supporter of Dr. Kodela Sivaprasada Rao, Minister for Panchayat Raj so much that he is called minor Kodela. He earned money as a contractor and so over two wine shops." జిల్లాలలో పరిపాలనా యంత్రాంగం, పోలీసుయంత్రాంగం నిర్వీర్యం కావడానికి అనేక కారణాలున్నాయి. అందులో అధికారంలో ఉన్న మంత్రులు గాని, శాసనసభ్యులు గాని ఎవరైతే నిజాయితీపరులైన అధికారులున్నారో వారికి మద్దతు ఇవ్వవలసింది పోయి, నేరస్థులను పట్టుకోడానికి ప్రోత్సహించవలసింది పోయి నేరస్థులను పెంచడానికి, వారిని అరెస్టు చేయకుండా నిరోధించడానికి కృషిచేస్తుంటే లా అండ్ ఆర్డర్ ఏ విధంగా ఉంటుందో తెలియజేయడానికి ఈ మాట మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఐ.ఎ.ఎస్. క్రింద పెద్దకూరపాడులో ఈ చిన్న కోడెలకు........

ఛైర్మన్:- మీరు సబ్జెక్టు డీవియేట్ అవుతున్నారు.

శ్రీ ఎం. కొదండరెడ్డి:- నిజానిజాలు చెప్పనివ్వండి. దాదాపు 35 లక్షల వర్క్సువారు ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు గాని, పంచాయత్‌రాజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు గాని టెండర్లు లేకుండా ఇచ్చి, ఈ విధంగా అతన్ని పెంచి, పోషించి...

(అంతరాయం)

ఛైర్మన్:- మీరే మ్యాటర్ సీరియస్ అంటున్నారు. మీరే డీవియేట్ అయితే ఎలా? మీరు సబ్జెక్ట్‌పైననే మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను ఎవరిపైన బురద చల్లడం కాని, రాజకీయం చేయడం కాని చేయడం లేదు. ఈ కేసులో ఇతను ఎ1 ఎక్యూజ్డ్. ఈ నేరస్థులను పట్టుకోవడంలో మనపోలీసులు ఇంకా పురాతన పద్ధతులనే అవలంబిస్తున్నారు. లేటెస్టు పద్ధతులవి, అధునాతన పద్ధతులు అనేకం ఉన్నాయి. ఇంతవరకు అనేక కమీషన్లు నివేదికలు ఇచ్చాయి. ఆ కమీషన్ల రిపోర్టులున్నాయి. మానవ హక్కుల సంఘం నివేదిక ఇచ్చింది. వన్ మేన్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అటువంటి నివేదికలు ఎన్నో ఇచ్చారు. వాటిని బుట్టదాఖలు చేసి నేరస్థులకు రక్షణ కల్పిస్తున్నారు. పోలీసు యంత్రాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు; కాబట్టి వాటిని అమలులో పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. చివరిగా మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. అత్యాచారాలకు గురైన పేద కుటుంబాలు గాని, అల్పసంఖ్యాక వర్గాలవారు గాని ఎవరైనా గానీ తాత్కాలిక సహాయం గురించే మాట్లాడుతున్నారు. ఎక్స్‌గ్రేషియా గాని, మరొకటి గాని సమస్యలకు పరిష్కారం

కాదని మా విశ్వాసం. ఇప్పుడు మైనారిటీలకు అనుమానం వచ్చింది. ప్రత్యేకంగా కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలకు రాష్ట్రంలో భద్రత లేదని భయపడుతున్నారు. మేము చెప్పడం కాదు ఇది చాలమంది అభిప్రాయం. మైనారిటీలకు, ముస్లింలకు రక్షణ కల్పించాలి. బడుగు వర్గాలవారికి రక్షణ కల్పించాలి. అదేవిధంగా ఎక్స్‌గ్రేషియాను మీరు వెంటనే ఇవ్వాలి. ఆ కుటుంబాలను ఆదుకోవాలి. నేరస్తులను వెంటనే ఎంత పెద్దవారైనా ఎవరి రక్షణలో ఉన్నా, ఎవరి కనుసన్నలలో మెలగుతున్నా వెంటనె అరెస్ట్‌చేసి జైలులో పెట్టాలి. అన్ని నేరాలపైన, అన్ని సంఘటనల పైనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ ద్వారానే న్యాయం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పోలీసు అధికారుల ఎంక్వయిరీ వల్ల నేరస్తులను పట్టుకోవడం జరగదు. దీనివల్ల ఆ కుటుంబాలకు న్యాయం జరగదు. కాబట్టి సి.బి.ఐ. ఎంక్వయిరీకి ప్రభుత్వం అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామకృష్ణ(అనంతపూర్):- అధ్యక్షా, ఈ రోజు సభలో మిగతా కార్యక్రమాలను వదిలివేసి లా అండ్ ఆర్డర్ మీద చర్చ జరపడానికి అనుమతించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపైన, మైనారిటీల పైన, జర్నలిస్టులపైన జరుగుతున్న దాడులగురించి చర్చిస్తున్నాము. ఇదే సందర్భంలో జర్నలిస్టులు వారిపైన జరుగుతున్న దాడులకు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి హాజరయ్యారు. కరీంనగర్ జిల్లాలో అనేకచోట్ల పత్రికా విలేకర్లపైన, ఫొటోగ్రాఫర్ల పైన దాడులు జరుగుతున్నాయి. గోదావరిఖనిలో వర్తమానం పత్రికా విలేఖరి భూపల్లి రవీందర్‌ను పోలీసులు కిడ్‌నాప్ చేసి హింసించారు. పెద్దపల్లిలో పత్రికా ఫొటోగ్రాఫర్ రాధాకృష్ణపై దాడిచేస్తే కాళ్ళు విరిగాయి. దానిపై ముఖ్యమంత్రిగారే స్వయంగా క్షమాపణ చెప్పవలసివచ్చింది. మల్యాలలో వార్త విలేఖరి ప్రతాప్ శ్రీనివాస్‌పై 420 చీటింగ్ కేసును పెట్టడం జరిగింది. సారంగపూర్‌లో ఆంధ్రభూమి విలేఖరి సురేందర్‌ను కిడ్‌నాప్‌చేసి ఆయన పైన కేసు పెట్టారు. కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని డి.ఎస్.పి. శ్రీ వి. జనార్ధన్ ప్రత్యక్షంగానే విలేకర్లను బెదిరిస్తున్నారు. వారి అంతం చూస్తానని భయపెడుతున్నారు. వీటన్నింటిపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్‌వారు పోలీసు డైరెక్టర్ జనరల్‌తో అనేకసార్లు చర్చలు జరిపారు. ఇంత చేసినా ఇప్పటివరకు సరియైన చర్యలు తీసుకోలేదని మనవిచేస్తున్నాను. మా అనంతపురం జిల్లాలో కదిరిలో జరిగిన సంఘటన గురించి మంత్రి శ్రీ నెట్టెం రఘురాంగారు వచ్చారు. వారి వెంట నేను కూడా వెళ్ళాను. కదిరి ప్రశాంతంగా ఉండే పట్టణం. అక్కడ ఎవరైతే ఎక్సయిజ్ లైసెన్సులు పొందారో వారు ఆ ప్రాంతం వారు కాదు. వారు ఇతర ప్రాంతాలనుండి వచ్చి అక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. హోంమినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా సక్రమంగా లేదు. ఎవరైతే లైసెన్సులు పొందారో ఆ షాపులవారు వీరిని తీసుకువెళ్ళి హింసలు పెట్టారు. శ్రీమతి ముంతాజ్ జుడీషియల్ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసిన రోజు రాత్రి వారు ఆమెను తీసుకువెళ్ళి మానభంగం చేసి, శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లు మైకులో చెప్పలేని పద్ధతిలో ఆమెను హింసించారు. ఆ సంఘటన గురించి తెలిసినవెంటనే మంత్రిగారు వచ్చినందుకు చాల సంతోషం. ఈ రోజు కొంతమంది బ్రాంది షాపుల లైసెన్సులు పొంది విచ్చలవిడిగా అక్రమాలు చేస్తే వారికి ఎక్సయిజ్ డిపార్టుమెంటువారికి

ఫెషో దగ్గర బంధుత్వమున్నట్లు ఎక్సైయిజ్ కాంట్రాక్టర్లు, మేము ఒకటే, వారు మేము కలిసి ఒకటే పనిచేస్తున్నామని చెప్పుకుంటున్నారు. శ్రీమతి ముంతాజ్ను బలాత్కారం చేయడమే కాకుండా ఆమె కోడల్నికూడా అనుభవించడానికి పంపమని ముంతాజ్ను బలవంతంచేసి చిత్రహింసలు పెట్టారు. కాబట్టి దీనిని గమనంలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి.

1.50 మ. అదేవిధంగా హైదరాబాదులో జరిగిన సంఘటనకంటే మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన సంఘటన చాలా దారుణమయినది. దీనికంటే నీచమయిన సంఘటన మరొకటి లేదు. ఎందుకంటే పోలీసోళ్ళు ప్రత్యక్షంగా ప్రజల సమక్షంలో, సంబంధిత గ్రామసర్పంచు అప్పుపడినప్పటికి వారందరిని ఎ.కె-47తో బెదిరించి మహిళలను తీసుకొని పోవడం జరిగింది. సంఘటన ఏ అర్ధరాత్రో జరిగిందంటే అర్థం ఉంది కాని ఈ విధంగా అందరి ముందూ ప్రత్యక్షంగా కాల్పులు జరిపి మోటారు సైకిలు మీద తీసుకెళ్ళి, మహిళలను మానభంగం చేసిన వారికి ఉరిశిక్ష వేసినా అది చిన్న శిక్షే అవుతుంది కాని పెద్దది కాదు. ఈ విధంగా డిపార్టుమెంట్లో పోలీసు కానిస్టేబుల్స్ చేస్తుంటే శాఖాపరంగా స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్ ఎస్: గత వారం జరిగిన సంఘటనలపై హోం శాఖ మాత్యులు యిచ్చిన స్టేట్మెంట్ రిపోర్టు చూస్తుంటే.....

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:- సార్, నన్ను పూర్తి చేయనీయండి. పోలీసు వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి మార్పులు తీసుకురావాలి. నక్సలైట్లు సమూహానికి సెంట్రిగా వున్నప్పుడు, ఆ వ్యక్తి వాళ్ళ వారిని చంపితే, ఆ చనిపోయిన వానికి కూడా లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా యిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నేను ప్రభుత్వానికి మనవిచేసేదేమంటే, పోలీసు వ్యవస్థను కూలంకషంగా ప్రక్షాళన చేయకుండా ముఖ్యమంత్రిగారు వున్నారు. హోంమినిస్టర్గారు చేయగలమని అనుకుంటే ఫలితాలు శూన్యమని చెబుతున్నాను. ప్రతిపక్షంలో వున్న మేము ప్రశ్నలు వేస్తున్నాము. కాబట్టి అధికార పక్షంలో ఉన్న మీరు సమాధానాలు యివ్వాలనే పద్ధతి గాకుండా, పోలీసు వ్యవస్థను కూలంకషంగా ప్రక్షాళన చేసి సవరణలు తీసుకురావడానికి ప్రయత్నం చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్ ఎస్.: హృదయవిదారకమయిన ఈ సంఘటనల వల్ల రాజకీయాలను ప్రక్కనబెట్టి అందరూ ముక్తకంఠంతో దీన్ని ఖండించవలసిన అవసరం ఉంది. హైదరాబాదులో, ఫతేఖాన్ను తగులబెట్టిన విషయంలో, అనంతపురం జిల్లా, కదిరి ఎక్సైజ్ పోలీసుస్టేషన్లో శ్రీమతి ముంతాజ్పై జరిగిన మానభంగం సంఘటనను చూస్తుంటే, అదే విధంగా మహబూబ్నగర్ జిల్లా మేచారంలో శ్రీమతి హౌస్సేన్బీకి సంబంధించిన సంఘటనను చూస్తుంటే, కరీంనగర్ జిల్లాలో పత్రికా విలేకర్లపై పోలీసు జులుం చూస్తుంటే, A section of police are behaving brutally. అనాగరిక ప్రపంచంలో జరిగినటువంటి సంఘటనలను యివి గుర్తు చేస్తున్నాయి. ప్రజలను రక్షించవలసిన భటులు

ప్రజలను భక్షించడానికి దిగజారితే అది నీచమయిన, హేయమయిన దుష్కార్యమని అభివర్ణించడానికి నేను వెనుకాడడం లేదు. అయితే యిటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి, జరిగినటువంటి సంఘటనలను సీరియస్‌గా తీసుకొని కఠినంగా వ్యవహరించి, దోషులను శిక్షించడానికి వారిని సర్వీసుల నుంచి రిమూవ్ చేయడానికి ఆయన తీసుకున్న చర్యలను అభినందించక తప్పదు. సమాజంలో అన్ని రంగాలలో ఈ రోజు నైతిక ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. అదేవిధంగా పోలీసు డిపార్టుమెంట్‌లో ఒక సెక్షన్‌లో ఈ విధంగా జరుగుతోందనే విషయాన్ని మనం గుర్తించాలి. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. ప్రజావిశ్వాసాన్ని పోలీసు డిపార్టుమెంట్ కోల్పోతోంది. కేవలం ప్రజాసంక్షేమం కోసం, ప్రజా రక్షణకోసం వున్నటు వంటి రక్షణ భటులను చూసి ప్రజలు భయపడుతున్నారంటే అది చాలా విచారకరమయిన పరిస్థితని చెప్పవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో యిందాకా పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు The police should be a disciplined force.. వారికి డిసిప్లిన్ వుంటుంది. క్రమశిక్షణ వుంటుందని అనుకుంటాం. పై అధికారులు క్రింది వారిని తప్పులు చేయమని చెబుతారని నేను అనుకోవడం లేదు. పై అధికారులు యిచ్చిన ఆజ్ఞలను తూ.చా. తప్పకుండా నెరవేర్చకుండా, వారివారి కార్యక్రమాలను అమానుషంగా చేస్తూ, పై అధికారులను అనవసరంగా బాధ్యులను చేస్తున్నారు. యితరులకు సమాధానాన్ని చెప్ప వలసిన పరిస్థితిని వారికి కలిగిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన సంఘటనా విషయాలలో మైనారిటీల గురించి గాని, లేదా మైనారిటీ వర్గాల గురించి నేను మాట్లాడదలుచుకోలేదు. మైనారిటీలు, మెజారిటీ వర్గంవారు యిరువురూ కూడా స్నేహభావాలతో బ్రతకాలని కోరుకునే వారిలో నేను ఒకరిని. పోలీసులు ఈ విధంగా ప్రజలపై అనుచితంగా ప్రవర్తిస్తే, సమాజంలో మోరల్ దెబ్బతింటుంది. కాబట్టి రాబోవు కాలంలో పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసి, విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చి, వాళ్లకు కొన్ని అధునాతన మయిన పద్ధతుల్లో క్రైమ్ డిటెక్షన్ పెట్టాలని కోరుతూ, మహిళా నేరస్తులమీద చర్యలు తీసుకునే సందర్భంలో కేవలం మహిళా పోలీసులనే ఉపయోగిస్తే బాగుంటుందని ఒక సూచనను మీద్వారా ప్రభుత్వానికి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ఏమి న్యాయం సార్, మాకు అవకాశం యివ్వకుండా మళ్లీ అధికార పక్షంవారికే యిస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇదేమి పద్ధతండీ. ఈ విధంగా చేస్తే ఎలా?

ఛైర్మన్:- అచ్చంపేట ఎం.ఎల్.ఏ. మాట్లాడుతారు. తర్వాత మీరు మాట్లాడవచ్చు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, విషయాన్ని నీరు కార్చకండి. యిది చాలా ముఖ్యమయిన విషయం. మాకు ఒకసారి అవకాశం యివ్వండి. మా సభ్యులు మాట్లాడు తారు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, ఈ సమస్య తీవ్రతను తగ్గించడానికి ప్రయత్నం చేయవద్దు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సార్, యిది చాలా ఇంపార్టెంట్ విషయం. ఇపుడు రెండు గంటలు కావస్తోంది. మీరు హౌస్‌ను రెండు గంటలకు అడ్జర్న్‌చేస్తే నేను యిక్కడే కూర్చుంటాను. మంత్రిగారి నుంచి రిప్లై రావాలి. రిప్లైతో మేము సాటిస్ఫై కావాలి. అవసరమనుకుంటె నాలుగు గంటలదాకా హౌస్‌ను కంటిన్యూ చేయాలి. ఒకవేళ మీరు రెండుగంటలకే హౌస్‌ను అడ్జర్న్‌చేస్తే నేను యిక్కడే కూర్చుంటాను.

2.00 మ. శ్రీ పి. రాములు(అచ్చంపేట):- ఈ రోజ హౌసేన్‌బీ సంఘటన గురించి నేను మీద్వారా సభ దృష్టికి తేదలచాను. ఈమె మా నియోజకవర్గంలో మాచారం గ్రామానికి చెందిన వ్యక్తి. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారి సమక్షంలో 13-11-95నాడు నక్సలైట్ జీవితాన్ని విడిచిపెట్టి, ప్రజాజీవనంలో కలవడానికి లొంగిపోయిన సంగతి మీకు తెలవనిది కాదు. ఈమె బీద కుటుంబానికి చెందినది. ప్రజాజీవన స్రవంతిలో కలిసి జీవితాన్ని గడపాలని లొంగిపోయింది. తరువాత హైదరాబాదులో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని భార్యాభర్తలు కలసి ఉంటున్నారు. 8వ తేదీనాడు బక్రీద్ సందర్భంగా స్వగ్రామమైన మాచర్లకు ఉ. 10.30 గంటలకు రావడం జరిగింది. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు ముగ్గురు ప్రత్యేక కానిస్టేబుల్సు అచ్చంపేట నుండి మోటారుసైకిల్సుపై ఆ గ్రామానికి వచ్చారు. అందరూ నిద్రించె సమయం అది. వారు ఆ ఇంటికి వెళ్లి హుస్సేన్‌బీ తల్లిని లేపి హుస్సేన్‌బీ ఎక్కడ ఉందని అడిగి, ఆమెను బలవంతంగా తీసుకువెళ్లి దూరంగా ఉంచిన మోటారు సైకిల్సుపై బలవంతంగా తీసుకువెళ్లడం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్, కొంత మంది ప్రజలతో కలిసి, మీరు ఎందుకు ఆమెను తీసుకువెళుతున్నారని అడుగగా, పోలీసులు వారిని కాల్చి చంపుతామని బెదిరించి తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయం గురించి ఉ.9.00 గంటలకు నాకు హైదరాబాదు ఫోన్‌చేయడం జరిగింది. నేను వెంటనే జిల్లా పోలీసు అధికారులకు ఫోన్‌చేసి "ఏమి నేరం చేయని స్త్రీని ఎందుకు తీసుకు వెళ్లారని, ఆమెను తీసుకువెళ్లడానికి కారణమేమిటని వారు ఏమైనా తప్పులు చేశారా" అని "ఆమెకు ఏమి అపాయం జరగకుండా చూడవలసిన బాధ్యత వారికి ఉందని చెప్పాను. ఈ విషయం గురించి స్థానిక అధికారులకు కూడా చెప్పడం జరిగింది. దీనిమీద తప్పనిసరిగా చర్య తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. మరల 10.30, 11.00 గంటల తరువాత హుస్సేన్‌బీని మన్ననూరులోని నల్లమల అడవిలో శ్రీశైలం రోడ్డుదగ్గర రాత్రి అక్కడే ఉంచి, ఉదయం అత్యాచారం జరిపి విడిచిపెట్టారని చెప్పారు. ఆమె నేరుగా హైదరాబాదు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి, నిమ్స్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోవడం జరిగింది. నక్సలైట్ జీవితాన్ని విడిచిపెట్టి గృహిణిగా జీవితాన్ని నడుపుతున్న సందర్భంలో, ఆమెను అకారణంగా తీసుకువెళ్లి అత్యాచారం చేయడం చాలా తప్పు. ఈ సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటు అని తెలుపుతున్నాను. దీనిని ఎవరూ సమర్థించరు. దీనికి పెద్దలు రాజేశ్వర రావుగారు చెప్పారు.

(ఇంటరప్షన్)

దయచేసి మమ్ములను చెప్పనివ్వండి... ఈ రోజు పోలీసు వ్యవస్థ ఈ ప్రభుత్వానికి

సంబంధం లేదని, మాకు ఎవరితో సంబంధం లేదన్నీ, మేము స్వతంత్ర్య ప్రతిపత్తిగల శాఖగా ఉన్నామని కొంతమంది పోలీసు అధికారులు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతుంది. ఈనాడు పోలీసులు చేసిన అఘాయిత్యాలు, దౌర్జన్యాలు, చెడు ప్రభావం ప్రభుత్వంపైన పడుతుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, ఎంతో చేస్తున్న తరుణంలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ఇటువంటి పనులు చేయడం జరుగుతుంది. ఈ అత్యాచారానికి పాల్పడిన పోలీసులపై, కేసు నమోదు చెయడం, అరెస్టు చేయడం, ఉద్యోగం నుంచి తీసివేయడం జరిగింది. ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం ఉంది. అయితే.....

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am not coming in the way of anybody. The problem here is, now we have already crossed 2-00 p.m. and still the reply is yet to be given. Certain allegations were levelled against an Hon'ble Member, which comes under 281 and in the fairness of things the other Member should also be given a chance under Rule-284 to give his explanation. If it is not done, we are doidng injustice to the Member against whom the allegatiions were made. This exercise has to be completed before the reply. Then we have a Cabinet Meeting at 3.00 P.M. It does not matter, if the Cabinet Ministers do not have their lunches. My request is, atleast by then we shouldd complete the entire business.

శ్రీ పి. రాములు:- ఈ విధంగా అమాయకమైన ఒక స్త్రీని, ఏ నేరముచేయనటువంటి...

(అంతరాయం)

మీరు మాట్లాడేదానికి అర్థం లేదు. మేము మాట్లాడేదానికి అర్థం ఉంది. దయచేసి వినండి. ఏ నేరం చెయని ఒక మహిళను ఈ విధంగా చెయడంలో వారి యొక్క ఉద్దేశ్యం ఏమిటి? దానిమీద ప్రభుత్వం సమగ్రమైన న్యాయవిచారణ చేయవలసిన అవసరం ఉంది. ఆ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకొవటానికి ప్రభుత్వం ఆర్థికసహాయంచెయాలి. మా నియోజక వర్గంలో ప్రత్యేకమైన పోలీసులమనిచెప్పి చిన్నలపెడిగా సంచరిస్తూ ప్రజలను మోసంచెస్తున్నారు అందువల్ల ప్రజలు పోలీసులను నమ్మే స్థితిలో లేరు. దీనిపైన ఒక సమగ్ర విధానాన్ని రూపొందించి, ప్రభుత్వం అంటే ప్రజలలో నమ్మకం ఉండే విధంగా కృషిచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్(కర్నూలు):- అధ్యక్షా, ప్రభుత్వం నాలుగు స్టేట్‌మెంట్స్ ఇచ్చింది. కాని ఈ స్టేట్‌మెంట్స్ అన్ని ఫ్యాక్ట్స్‌ను కవర్ చేయలేదు. పత్రికలలో వచ్చిన వార్తలకు, వాస్తవాలు చూసి పర్యటించి వచ్చిన వారు చెప్పిన విషయాలు, ఈ స్టేట్‌మెంట్సులో

క్షీణంగా ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలో కదిరిలో ముంతాజ్‌బేగం చెప్పిన విషయం ఏమిటంటే, ఎక్సైజ్ సి.ఐ. తన కోడలిని బలవంతంగా తీసుకురమ్మని ఒత్తిడి చేస్తున్నారని, ముంతాజ్‌బేగం ఈ వృత్తి మానుకొన్నానని చెప్పినప్పటికి వినకుండా, ఎక్సైజ్ కాంట్రాక్టర్లు ఈ రకంగా ఒత్తిడి చేశారని ముంతాజ్‌బేగం చెప్పింది. అయినప్పటికీ, ఆమె వినకుండా ఉండేసరికి, తీసుకువెళ్ళి చిత్రహింసలు చేశారని ముంతాజ్‌బేగం వివరించింది.

హైదరాబాదులోని రషీద్‌ఖాన్ భార్య ఖాజాబేగం పత్రికా విలేకరుల సమక్షంలో ఆమెను మానభంగం చేశారని స్టేట్‌మెంట్ యిచ్చింది. ఇప్పుడు ఇచ్చిన వాటిలో ఈ కేసు లేదు. హుస్సేన్‌బీ కేసులో ఆమె ఏమి చెప్పిందంటే అడిషనల్ సూపరింటెండెంట్ ఆదేశాల ప్రకారం ఇలా చేశారని చెప్పింది. పోలీసులు హుస్సేన్‌బీని కాల్చాలా వద్దా అని అనుకున్నారని మరియు కాల్చాలని ఆర్డర్సు లేవు కాబట్టి ఈ విధంగా చేసి అడవిలో వదలి వెళ్ళారని పత్రికలలో వచ్చింది. ఇటువంటి విషయాలమీద ఎంక్వైరీ చేయించాలి. హుస్సేన్‌బీ ఇప్పుడు నిమ్స్‌లో ఉన్నది. కాని మీకు చిత్తశుద్ధి ఉంటే కానిస్టేబుల్స్‌ను మాత్రమే ఆర్టికల్ 311 క్రింద
2.10 మ. తొలగిస్తే పాపాన్నంతా కడిగివేసుకొన్నట్లా? బాధితులకు లక్షో, రెండు లక్షలో ఇచ్చి సమస్యంతా పరిష్కారమైపోయిందని ఆలోచిస్తే ఇదేం చిత్తశుద్ధి ప్రభుత్వానిది? అసలు సమస్య ఏమిటంటే ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులందరికి తెలుసు – కానిస్టేబుల్ ఒక్కడే ఈ పని చేయడు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ స్పెషల్ పార్టీ అనీ, క్రైం పార్టీ అనే, టాస్క్‌ఫోర్స్ అనీ, రైడింగ్ పార్టీ అని – ఇలా రకరకాల పేర్లతో ప్రతి ఇన్‌స్పెక్టరూ కొంతమంది పోలీసువాళ్ళను పెట్టుకొన్నారు. కేసుల్ని వారికి అప్పజెప్పి వారి ద్వారా అరాచకాలు చేయించి లక్షలు, కోట్ల రూపాయలు చేతులు మారుతున్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. రేప్ కేసులలో కానిస్టేబుల్సే కాదు. ఆ పైన వున్న అధికారులు కూడా ఉన్నారు. అందువల్ల మీరు చిన్న చిన్న చేపలను పట్టివేసి ఆర్టికల్ 311 క్రింద వారిని తొలగించామని చెపితే సమస్య పరిష్కారమైనట్లు కాదు. అసలు మూలకారకులు– ఆ ఇన్స్‌పెక్టర్లను గాని, డి.ఎస్.పి. లను గానీ, ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్– ఇలాంటివారిని వదలివేసి ఇద్దరు కానిస్టేబుల్స్‌ను మాత్రం తొలగించినట్లయితే రేపు పొద్దున్న నలుగురు కానిస్టేబుల్స్ ఇలాంటి పనులను చేస్తారు. అందువల్ల పైనుంచి క్రిందిదాకా మొత్తం పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసే విషయం గౌరవ ముఖ్యమంత్రిగారు పరిశీలించాలి. అసలు ఈనాడు ఎంతమంది ఐ.పి.ఎస్. ఆఫీసర్స్, ఎంతమంది డి.ఎస్.పి. ర్యాంక్ ఆఫీసర్స్ బంజారాహిల్స్, జుబ్లీహిల్స్‌లో ఇళ్ళు కట్టిస్తున్నారో, ఎన్ని కోట్ల రూపాయలు ఆస్తుల్ని సంపాదించారో దయచేసి ఎంక్వయిరీ చేయించండి. ఒక ఇన్స్‌పెక్టర్ నెలకు లక్షా, రెండు లక్షల రూపాయలు సంపాదిస్తున్న వ్యవస్థలో మనం బ్రతుకుతూ అరాచకాలన్నీ పోలీసులే చేస్తున్నారు. ఆఫీసర్లంతా మంచి వాళ్ళే అని మనం సర్టిఫికెట్ ఇస్తే ఎలాంటి సిగ్నల్ పోతుంది? అందువల్ల నేను మనవిచేసేది జరిగిన ఘోరం సభ్య సమాజం, మానవత్వం వుండే ఏ ఒక్కరూ క్షమించడానికి వీలులేనిది. అసలు చాలా విషయాలు బయటకు రావడంలేదు. కొన్ని విషయాలు మాత్రమే మన ముందుకు వస్తున్నాయి. వాటిని కూడా మనం పై పై మెరుగులతో పూర్తిచేస్తే చాలా విషయాలు మరుగున పడిపోతున్నాయి. అందువల్ల పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసే పద్ధతిలో, మీ వ్యవహారం వుండాలి. నిర్దాక్షిణ్యంగా పైనుంచి క్రిందిదాకా అధికారులను

అదుపుచేయండి. వారికి ఎకౌంటబిలిటీ ఫిక్స్ చేయండి. లేకుంటే మేము సుప్రీం. మేము ఎవరికీ ఎకౌంటబిలిటీ కాదు అన్న ధోరణి పోలీసు వ్యవస్థలో ఉంది. దయచేసి దానిని మీరు మార్చండి. ఇకపోతే రామచంద్రారెడ్డి మీద ఏమీ యాక్షన్ లేదు. ఆమె స్వయంగా చెప్పింది. అయితే ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి అబ్బె అలాంటి సంఘటన ఏమీ జరగలేదు కదిరిలో అని చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. ఆయనను సస్పెండ్ చేస్తామని మినిస్టరుగారు చెప్పారు. కాని మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో రామచంద్రారెడ్డి గురించి ఏమీ లేదు. అక్కడ నాగూరావ్ మీద, ఎడిషనల్ ఎస్.పి. మీద, అదేవిధంగా ఇక్కడ షంషేర్‌గంజ్‌లో జరిగిన సంఘటనలో ఎ.సి.పి.మీద, డి.సి.పి. మీద ఆర్టికల్ 311 క్రింద చర్య తీసుకొని వారిని తీసివేయండి. ఈ నాలుగు సంఘటనలలో 10, 15 మంది ఆఫీసర్లను ఉద్యోగాలనుంచి తీసివేస్తే మీ నిజాయితీని ప్రజలు గుర్తిస్తారు. ప్రజలు హర్షిస్తారు. ఆ రకంగా కాకుండా కేవలం పోలీసువారికే పరిమితం చేస్తే ఇదొక భక్షక వ్యవస్థగా తయారౌతుంది. దీనిని మనం అంతం చేయలేం. ఇంకా కొంతమంది దీనికి బలైపోతారు. అదేవిధంగా కరీంనగర్‌లో పత్రికా విలేఖరిని ఎత్తుకుపోతారా? వార్త వ్రాస్తే ఏం నేరం? ఇలా వార్త వ్రాసేవాడిని ఎత్తుకుపోతే ముఖ్యమంత్రి ఎంతమందిని కాపాడతారు? డి.జి.పి. గారిని కలిస్తే మీవాళ్లను ఏం చేయము, చంపము, కోర్టులో హాజరుపరుస్తామన్నారట. అదే డి.జి.పి. జోక్యం చేసుకొంటేనే తప్ప ప్రాణాలు వుంటాయో, లేదో చెప్పలేని పరిస్థితిలో విలేఖరులు వుంటే నిష్పాక్షికంగా సత్యాలు ఎలా బయటికి వస్తాయి? అందువల్ల కరీంనగర్‌లోని ఆఫీసర్లమీద కూడా చర్యలు తీసుకోవాలి. ఈ నాలుగు కేసులలో కూడా పై ఆఫీసర్లపై చర్యలు తీసుకొని ఆ రకంగా డిసిప్లెయిన్ మెయింటెయిన్ చేయండి. పోలీసు వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి మీరు పూనుకోండి. అప్పుడు మాత్రమే మేము హర్షిస్తాం. అదేవిధంగా బాధితులకు ఎక్స్‌గ్రేషియా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, గత 7వ తేదీనుండి హైదరాబాద్ సిటీలోగాని, మహబూబ్‌నగర్, కరీంనగర్‌లలోగాని, అనంతపురంలోని కదిరిలోగాని, మైనారిటీల మీద జరిగిన అత్యాచారాల విషయంలో హోం మినిస్టరుగారు చాలా సింపుల్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఈ మధ్యకాలంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళన చేయాలన్నే, అదే విధంగా ఈ డిపార్ట్‌మెంట్‌లో మంచి ఇంప్రూవ్‌మెంట్ తీసుకురావాలన్న ఉద్దేశంతో హోం మినిస్టర్‌గారు కొంతమంది ఉన్నతాధికారులతో కలిసి విదేశాలకు వెళ్లడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క డబ్బును, 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇజ్రాయిల్, మొదలైన ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. అదేవిధంగా కొంతమంది ఉన్నతాధికారులు - పోలీసు డిపార్ట్‌మెంటులో కొన్ని మార్పులు తేవాలని, ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర కొన్ని లోపాలు వున్నాయన్న ఉద్దేశ్యంతో డి.జి.పి. ఐ.జి.పి. ర్యాంక్ గల ఎనిమిది మంది ఉన్నతాధికారులు ఈ మధ్య కాలంలో ఢిల్లీకి వెళ్లడం జరిగింది. అక్కడికి వెళ్లి వారు 8 గుర్రాలను కొనడం జరిగింది. వాటిని ఎందుకు కొన్నారో మాకు అర్థం కాలేదు. 8 మంది ఉన్నతాధికారులు 8 గుర్రాలను కొనడానికి వెళ్లారంటే ప్రభుత్వ డబ్బు ఎంత దుర్వినియోగమైందో తెలుస్తోంది. వారు అక్కడినుండి ఇక్కడికి వస్తుంటే వారు కొన్న గుర్రాలలో ఒకటి మార్గమధ్యంలోనే చనిపోవడం జరిగింది...

ఛైర్మన్:— సబ్జక్ట్‌పై మాట్లాడండి...

శ్రీ డి. నాగేందర్:— అధికారులు ఇలాంటి పరిస్థితిలో వున్నారని చెపుతున్నాను. హైదరాబాదు సిటీలో పోలీసు డిపార్టుమెంట్ పనితీరు ఏ రకంగా వుందో చెపుతున్నాను. హైదరాబాదు సిటీలో ఫర్హద్‌ఖాన్‌ను ఎంత దారుణంగా కాల్చివేశారో మేము సి.ఎల్.పి. నాయకుడు, అదేవిధంగా సెక్రటరీ హాస్పిటల్‌కు వెళ్ళి చూడడం జరిగింది. వారిని దారుణంగా చంపివేయడం జరిగింది. మేము వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగింది. హోం మినిస్టరుగారు హైదరాబాదు సిటీలో వున్నా కూడా కనీసం పరామర్శించడానికి హాస్పిటల్‌కు రాలేదు. అందువల్ల నేను హోం మినిస్టర్‌గారికి మనవిచేసేది ఏమిటంటే ఇంతకుముందు మిత్రుడు గఫూర్‌గారు చెప్పినట్లు ఆర్టికల్ద 311 క్రింద క్రింది స్థాయిలో వున్నవారిని సర్వీస్‌నుంచి డిస్మిస్ చేస్తామంటే సరిపోదు. పైన వున్నవారు ఏం చేస్తున్నారు? పోలీసువారిని డిమోరలైజ్ చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. నేను మనవిచేసుది ఏమిటంటే పోలీసువారిపై గురుతరమైన బాధ్యత వుంటుంది. పోలీసువారి దగ్గరకు ఎవరవు వెళ్ళినా వారిని గౌరవించాలి. పోలీసువారు ప్రతివారిని గౌరవించాలి. నేరస్థులను కూడా గౌరవించాలి. ఈ మధ్య మనం చూశాం. కిరణ్‌బేడీగారు కొంతమంది నేరస్థులలో మార్పు తేవాలని ప్రయత్నం చేశారు.....

ఛైర్మన్:— కిరణ్‌బేడీ గురించి ఎందుకు? సబ్జక్ట్‌పై మాట్లాడండి...

శ్రీ డి నాగేందర్:— నేను ఇక్కడ జరిగిన ఇన్సిడెంట్ గురించి చెపుతున్నాను. ఈ రకమైన చర్యలకు, మానభంగాలకు పోలీసు అధికారులు పాల్పడుతుంటే హోం మినిస్టరుగారు సింపుల్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారేమో ఏం చేయాలో మీరు సూచించండి అంటారు. గతంలో మేము ఎన్నో సూచనలు చేశాం. ఫలానా లోపాలు ఉన్నాయి. ఈ లోపాలను సరిచేయండి అని మేము మంచి సూచనలు చేసినప్పుడు మాత్రమే వారు రియాక్టు కవుతారు. హోం మంత్రిగారు ఏవో జోక్స్ వేస్తుంటారు. వారికి సీరియస్‌నెస్ ఉందో లేదో మాకు తెలియదు. నేను కోరేది ఏమిటంటే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు హోం మినిస్టరుగారిపై గురుతరమైన బాధ్యత ఉంది. కేవలం అధికారులను కాపాడుకోవాలన్న ఉద్దేశంతో అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చదివే పద్ధతిని మీరు మానుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మీరు ధరోగా చెకప్‌చేయండి. మీరు అధికారం లోకి రాకముందు మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని చెప్పి మైనారిటీల ఓట్లు పొందడం జరిగింది. కాని ఈ రోజున ఒక పద్ధతి ప్రకారం మైనారిటీలను అణచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో 7వ తేదీనుండి జరిగిన సంఘటనలు చూడండి. తెలుగుదేశం పార్టీ బి.జె.పి.తో పొత్తు కుదుర్చుకొన్న తరువాత ఒక పద్ధతిప్రకారం చేస్తున్నారు...

(అధికార పార్టీ సభ్యులనుంచి అభ్యంతరం)

డాక్టర్ అబ్దుల్ రహమాన్.ఎస్:—ఇదేమిటి కొత్తగా?....

శ్రీ డి. నాగేందర్:— మైనారిటీస్ చెపుతారు. తొందరపడకండి. నేను డిమాండ్ చేసేది ఏమిటంటే హోం మినిస్టరుగారు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెపుతున్నారు.. మీరు డబ్బుతో ఏమేమి చేయగలుగుతారు? మీరు డబ్బుతో దేశాన్ని కొనదలచు

కొన్నారా? నేను చెప్పేది మనీ ఈజ్ నాట్ ఎ క్రైటీరియా. మీరు డబ్బుతోనే అన్నీ సాధించాలని అనుకొంటే ప్రజలు మీకు గుణపాఠం చెపుతారు. మీరు జాగ్రత్తపడండి--

(అంతరాయం)

2.20 మ. ఓన్లీ టూ మినిట్స్. రషీద్‌ఖాన భార్యమీద మూడురోజులపాటు మానభంగం చేశారు.

(ఇంటిరప్షన్స్)

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ....

శ్రీ డి. నాగేందర్:- కూర్చోండి చంద్రశేఖరరెడ్డిగారూ, మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. ప్రభుత్వానికి ఎంత డబ్బు కొడతారు? కొట్టి కొట్టి ఈ పరిస్థితికి తెచ్చారు.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఒకవైపున ఎక్స్‌గ్రేషియాలన్నీ, డబ్బుతో కొంటారని అంటున్నారు. ఇంకొకవైపు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటారు. ఈ టైప్ ఆఫ్ స్టేట్‌మెంట్ ఏమిటి? ఈ రకంగా మాట్లాడడం ఎంతవరకూ సమంజసం? వారి పార్టీలో ఒకరు, సి.బి.ఐ. ఎంక్వయిరీ అంటారు. ఒకరు జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంటారు. కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు. కూర్చొని మాట్లాడుకోండి. కాంక్రీట్ సజెషన్స్ ఇవ్వండి. ఎలిగేషన్స్‌తో కాలయాపన చెయ్యకండి.

శ్రీ డి. నాగేందర్:- రు. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ఎనౌన్స్ చేశారు. రు. 1 లక్షతో ఏం సాధిస్తారు? మేము డిమాండ్ చేస్తున్నాము. హోం మంత్రిగారిని కోరుతున్నాము. రషీద్‌ఖాన్ భార్యను వేధించారు. మానభంగం చేశారు. ముగ్గురు అధికారులు స్టేషన్‌కి రాకుండా, వారి ఇంట్లో వుండి, హౌస్ అరెస్టు చేసి, ఆమెను నానా రకాలుగా ఇబ్బంది పెట్టారు. వారు రాకుండా ఉండడానికి కారణం ఏమిటి? అధికారులు రాకపోతే ఏం చర్య తీసుకున్నారు? సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చామని ఏదో చెప్పడం కాకుండా సి.బి.ఐ. ఎంక్వయిరీ చేయించాలి. వారి కుటుంబాలకు రు.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

(ఇంటిరప్షన్స్)

ఈ డిమాండ్స్‌తో పాటు జరిగిన అన్నిటికి ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు బాధ్యత వహించాలి. హోం మంత్రిగారు వెంటనే రిజైన్ చెయ్యాలి.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ రోజు సభలో పూర్తికాలం గౌరవ సభ్యులు అనేకమంది ఇటీవల రాష్ట్రంలో జరిగిన అకృత్యాలు, అరాచకాలు, అత్యాచారాల మీద మాట్లాడారు. వారి భావాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. జరిగిన సంఘటనల మీద విచారం వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యంగా పెదకూరపాడు సంఘటన రెయిజ్ చేశారు. అది గుంటూరు జిల్లాకు సంబంధించినది కనుక ఆ సంఘటన వివరాలు నాకు తెలుసు. 9వ తేదీ ఉదయం త్రాగుబోతుల తగవు. ముఠా తగవుగా మారి ఇద్దరు అమ్మాయిల ప్రాణాలు పోయాయి. ఆరుగురికి మైనర్ ఇంజ్యురీస్ అయినాయి. గౌరవ హోం మంత్రిగారు

స్టేట్‌మెంట్ ఇచ్చిన సందర్భంలో చెప్పిన ఒక వాక్యాన్ని ప్రస్తావిస్తున్నాను. "కమ్మ వర్గం వారు ముస్లింలపైన బాంబులు విసిరారు" అని ఉంది. కాకతాళీయంగా వచ్చిందో, కావాలని ఇచ్చారో కానీ, ఎట్లా వచ్చినా, ఈ మాటపట్ల నేను నా బాధను వ్యక్తం చేస్తున్నాను. ఈ సమాజస్రవంతిలో అన్ని కులాలవారికి, అన్ని మతాలవారికీ సమానంగా హక్కులు ఉన్నాయి. బాధ్యతలు ఉన్నాయి. అంతేకాకుండా అందరికి రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ముఖ్యంగా మైనారిటీలు – ముస్లిమ్‌లు కావచ్చు, క్రిస్టియన్స్ కావచు, ఇతరులు కావచ్చు – వారికి ఇంకా ఎక్కువ రక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ముఖ్యమంత్రిగారు పూర్తిగా ఆ బాధ్యత నెరవేరుస్తున్నారు. అక్కడక్కడా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. ఈ సందర్భంగా రెండే రెండు విషయాలను ప్రస్తావిస్తాను. మొదటిది. నా పైన ఆరోపణలు, గుంటూరు జిల్లాలో, ఏం జరిగినా, ఏ మూల జరిగినా, అయిన దానికీ, కాని దానికీ నామీద ఆరోపణలు వెయ్యడం కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులకు ఆచారం అయిపోయింది. అలవాటు అయిపోయింది. 25 సంవత్సరాల క్రితం నుంచీ నాగార్జునసాగర్ కాలువ రిపేర్స్ చెయ్యకపోతే, రు.10 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రిగారు రిపేర్స్ చేయించమన్నారు. నేను బాధ్యత తీసుకుని చేస్తే, ఎక్కడయినా అవినీతి, అక్రమం జరిగిందేమో చూడమని పత్రికలలో ప్రకటన చేస్తే, మంత్రిగారు డబ్బు తిన్నారు అని అన్నారు. రు. 100 కోట్లు పంట ఆదాయం ప్రజలకు వచ్చేటది. 1,50,000 ఎకరాలకు అదనంగా ఆయకట్టు వచ్చింది.

(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సబ్జెక్టు మాట్లాడమనండి. ఫ్లోర్ లీడర్స్‌కు అవకాశం రావడం లేదు. మేము ఏదయినా మాట్లాడితే సబ్జెక్టు మాట్లాడమంటారు. సబ్జెక్టు చెప్పమనండి.

(అధికారపక్షంనుండి అంతరాయం)

డా. కోడెల శివప్రసాదరావు:– వారు మాట్లాడేటప్పుడు విన్నాను. జవాబు చెప్పే బాధ్యత ఉంది. గంటల కొద్దీ మాట్లాడారు. లేనిపోని ఆరోపణలు చేశారు. మేము విన్నాము. సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రూవ్ చేస్తాము. సి.బి.ఐ. ఎంక్వయిరీ వెయ్యండి.

డా. కోడెల శివప్రసాదరావు:– కోస్తా జిల్లాలలో తుఫానువల్ల ఎన్నో కోట్ల రూపాయలు నష్టంవస్తే, లక్షల రూపాయల మేరకు నా నియోజకవర్గంలో సహాయం చేస్తే, 100 క్వింటాల్స్ బియ్యం అమ్ముకునే ప్రయత్నం చేశారని నా మీద మరొక ఆరోపణ చేశారు. మనసులో ఉన్నది కనుక్కున్నట్లుగా చెప్పారు. జన్మభూమి కార్యక్రమం ఉద్యమంలాగా ఆదర్శంగా జరిగితే, నరసరావుపేట ఒక ఆదర్శ పట్టణంగా రు.3 కోట్లతో పనులు చేయిస్తే, దానికి కూడ నామీద ఆరోపణలు చేశారు. మొన్న 10వ తరగతి పరీక్షలలో కాంగ్రెస్ కౌన్సిలర్స్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పేపర్ లీకేజికి కారణం అయి, అసెంబ్లీలో రెయిజ్‌చేస్తే, మంత్రికి సంబంధం ఉందన్నారు. పెదకూరపాడులో జరిగిన దానికి

ఆ సాయంత్రం ముఖ్యమంత్రిగారి ఛేషన్‌నుంచి మాకు సమాచారం వచ్చింది. అయినా కూడా ఈ సంఘటనతో మంత్రి ప్రమేయం ఉందన్నారు. క్రొత్తగా ఈ మాట విన్నాను. కోదండ రెడ్డిగారు చెప్పారు. ఐ.ఎ.ఎస్. కాంట్రాక్టులు, ఇర్రిగేషన్ కాంట్రాక్టులు ఇప్పించాను అని అన్నారు. ఇది ఇంకొక ఆరోపణ ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఈ ఆరోపణలలో ఏవయినా కానీ, బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకూ ఈ రోజు చేసిన ఆరోపణలలో 1 శాతం కాదు. 0.1 శాతం నిజం ఉన్నా, ఎవరినో, అడగడం లేదు – ఫ్లోర్ లీడర్స్ కమిటీగా ఏర్పడి విచారణ చెయ్యండి. నామీద వచ్చిన వాటిలో ఏ ఒక్క విషయంలో, అయినా వ్యక్తిగతంగా అవినీతి, అశ్రద్ధ జరిగిందని రుజువయితే, రాజకీయాల నుంచి విరమించుకుంటాను. కాదంటే, వారు రాజీనామా చేస్తారేమో చెయ్యమనండి. కనీసం మందలించండి. బుద్ధి చెప్పండి.

(కాంగ్రెస్ పార్టీనుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము రెడీ, వెయ్యమనండి కమిటీ. సిద్ధంగా ఉన్నాం.

డా. కోడెల శివప్రసాదరావు:– ఐ యాం ప్రిపేర్డ్. ఇప్పుడే కాదు. పదే పదే ఆరోపణలు వచ్చినప్పుడల్లా చెబుతున్నాను. ఎంక్వయిరీ వెయ్యమన్నాను. పెదకూరపాడు సంఘటన చెబుతున్నారు. ఈ సంఘటనలో దాడిచేసిన వారు, మృతిచెందినవారు ఇరువైపులా తెలుగుదేశం పార్టీవారే. దయచేసి వినండి. సయ్యద్ బుజ్జి మృతిచెందిన వ్యక్తి. అతను ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో కౌంటింగ్ ఏజెంట్‌గా ఉన్నారు. అక్కడికి కాంగ్రెస్ పార్టీవారు, ముఖ్యంగా కన్నా లక్ష్మీనారాయణగారు ప్రచారానికి వస్తే నీవు వచ్చిన తరువాత తగాదాలు వస్తున్నాయి. మేము సామరస్యంగా ఉన్నాము. మాలో చిచ్చుపెట్టి పోవద్దు అని సయ్యద్ బుజ్జి వేడుకున్నాడు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అందుకే చంపారు.

(ఇంటరప్షన్స్)

డా. కోడెల శివప్రసాదరావు:– నేను ఆ రోజు సాయంత్రం వెళ్ళాను. మృతుల కుటుంబాల వద్దకు, శవాలను చూడడానికి వెళ్ళాను. కన్నా లక్ష్మీనారాయణగారు అక్కడ ఉన్నారు. నేను 'బ్రదర్ ఎప్పుడు వచ్చారు'. అంటే చాలా కోపంగా మాట్లాడి 'మంత్రిగారు వచ్చింది ఇప్పుడు, కేసులు మాఫీ చేయించడానికి, పోలీసును నిర్వీర్యంచెయ్యడానికి' అని ఆ రోజున కామెంట్ చేశారు. చాలా కోపంగా ఉన్నారు. రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారు అని అనుకుని ఆ మృతుల కుటుంబాల వద్దకు వెళ్ళి, వారిని శాంతపరిచి, ప్రభుత్వం తరఫున న్యాయం జరుగుతుంది అంటే అందులో కొందరు 'మాకు ప్రభుత్వం మీద నమ్మకం ఉంది. మాకు బాధ ఉంది జరిగిన దానికి అని, కన్నా లక్ష్మీ నారాయణగారు తగాదాలు సద్దుమణగకుండా రెచ్చ గొడుతున్నారు.' అన్నారు. శవాలమీద పేలాలు తినడానికి ప్రయత్నం చేసేవారు. మొసలి కన్నీరు కారుస్తున్నారు. ప్రభుత్వం అధీనంలో ఏదయినా న్యాయ విచారణ సంఘం వెయ్యండి. నిజాలు నిగ్గు తేల్చండి. దోషులను అరెస్టు చెయ్యండి. వారిని శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అనవసర ఆరోపణలు, అవాస్తవ ఆరోపణలు చెయ్యకండి అని మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. మంత్రిగారు నా పేరు రిఫర్ చేశారు.

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. సభ్యులనుండి అభ్యంతరాలు).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లక్ష్మీనారాయణగారికి అవకాశం ఇవ్వండి

ఛైర్మన్:- దేనిమీద అవకాశం ఇవ్వాలి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఎన్నోసార్లు నా పేరు రిఫర్ చేశారు. నాకు ఇవ్వండి.

2.30 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారికి అవకాశం ఇవ్వండి. వారి పేరు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- సర్.

ఛైర్మన్:- జనార్ధనరెడ్డిగారు, ప్లీజ్, వినండి. లక్ష్మీనారాయణగారు ఆరోపణ చేశారు అన్నారు కాని వారిమీద మంత్రిగారు ఆరోపణ చేయలేదు. కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to draw your attention to Rule 281 which means "No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned." Here, the personal explanation under Rule 284 does not arise

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా పార్టీమీద వారు ఛాలెంజ్ చేశారు. మాకు అవకాశం ఇవ్వండి.

(కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలను వదిలి వెల్‌లోపలకు వచ్చి తమకు చెప్పడానికి అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు).

ఛైర్మన్:- ప్లీజ్, వినండి. మీరు మాట్లాడేటప్పుడు మంత్రిగారి పేరు పెట్టి ఆరోపణ చేశారు.

(అంతరాయం)

జనార్ధనరెడ్డిగారు వింటారా? వినరా? ప్లీజ్ వినండి. జనార్ధనరెడ్డిగారు మీరు మంత్రిగారి పైన పేరుపెట్టి ఆరోపణ చేశారు. వారు దానికి వివరణ ఇచ్చారు. ఇక దానిపైన డిస్కషన్ లేదు. కూర్చోండి.

(అంతరాయం)

హోం మినిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, వారు ఫ్లోర్ లీడర్స్‌తో కమిటీ వేయమన్నారు. దాని గురించి మమ్మలను చెప్పనివ్వరా?

ఛైర్మన్:- కోదండరెడ్డిగారూ మీరు హోంమంత్రి ఇష్యూ చాలా సీరియస్ అని అన్నారు. బిజినెస్ అంతా పక్కకు పెట్టి దానిని టేకప్ చేశాము. దానిపైన మంత్రిగారు సమాధానం ఇస్తారు. శివప్రసాద్‌రెడ్డిగారూ మీరు మధ్యలో డిస్టర్బ్ చేయవద్దు.

(అంతరాయం)

ఒక విషయం వినండి. సీరియస్ మ్యాటర్ అని అది టేకప్ చేశాము. జనార్ధనరెడ్డిగారు దానిపైన మాట్లాడుతూ మంత్రిగారిపైన ఆరోపణ చేశారు. దానికి వారు జవాబు ఇచ్చారు.

(అంతరాయం)

ప్లీజ్ లిజన్ టు మి. శివప్రసాదర్‌గారు ఎక్కడా కూడా అస్కారం ఇవ్వలేదు. ఏమీ ప్రచారం చేయలేదు. కనుక దీనిపైన ఇంక డిస్కషన్ అవసరం లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక పాయింట్ చెబుతాను. వినండి.

(అంతరాయం)

ఛైర్మన్:- హోం మినిస్టర్‌గారి రిప్లయ్ అవసరం లేదనుకుంటే సరే. మీరు మెయిన్ ఇష్యూస్ డైవర్ట్ చేస్తున్నారు. ప్లీజ్ గో టు యువర్ సీట్స్.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, మంత్రిగారు ఒక మాట అన్నారు. దానికి మేము చెప్పాలి.

(అంతరాయం)

ఛైర్మన్:- ప్లీజ్ గో టు యువర్ సీట్స్.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మంత్రిగారు ఛాలెంజ్ చేశారు. ఆ ఛాలెంజ్‌కు మేము చెప్పకుండా ఉంటే ఎలా? ఎలా ఊరుకోమంటారు??

ఛైర్మన్:- ఆయన ఛాలెంజ్ చేయలేదు. కూర్చోండి. యు ఆర్ డైవర్టింగ్ ది ఇష్యూ. నేను ఎలౌ చేయడం లేదు. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఎలిగేషన్ చేస్తూ ఎంక్వయిరీ వేయమన్నారు. దానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రూవ్ చేస్తాము. వేయమనండి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్.

Chairman:- The Leader of the House is on his legs. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేసినా అవకాశం ఇవ్వరా?

ఛైర్మన్:- పాయింటాఫ్ ఆర్డర్ దేనికండీ? దీనిలో ఏముంది? ప్లీజ్, కూర్చోండి పాయింటాఫ్ ఆర్డర్ అడిగినప్పుడల్లా ఇస్తారా?

Sri Kanna Lakshminarayana:- So many times he(Hon'ble Minister for Panchayat Raj) referred my name.

Sri Gade Venkat Reddy:- Through you, I request the Hon'ble Minister. ఒకమాట మనవి చేస్తున్నాను. రూల్ 281 క్రింద ఒక సభ్యుని మీద పర్సనల్ ఎలిగేషన్ చేస్తే వారికి అవకాశం ఇవ్వాలన్న దానిలో, బేదాభిప్రాయం లేదు. 240 క్రింద మీరు అవకాశం ఇచ్చారు. దానిమీద శివప్రసాద్‌గారు మాట్లాడారు. ఇందులో రెండు విషయాలున్నాయి. పర్సనల్‌గా మంత్రిగారు లక్ష్మీనారాయణగారి పేరు ఎత్తారు. రెండవది కాంగ్రెస్‌పార్టీమీద ఎలిగేషన్ చేశారు. అశోక్‌గజపతిరాజుగారు ఉన్నారో లేదో. కాని వారు ఎప్పుడూ కౌల్ అండ్ షక్దర్ కోట్ చేస్తూ ఉంటారు. When there is an allegation against the Party, necessarily you must give opportunity to the party concerned. సర్, ఇంకో విషయం మనవిచేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్..

Chairman:- The Point of Order must be relevent. Your Point of Order is not relevent to the issue. You have to follow the rules.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆయన పాయింటాఫ్ ఆర్డర్ కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పార్టీమీద ఎలిగేషన్ చేశారు. వారు రాజీనామా చేయడానికి సిద్ధం అన్నారు. మేము సిద్ధంగా ఉన్నాము. సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయండి. ఈ విషయం తెలియవలసిన అవసరం ఉంది. లక్ష్మీనారాయణగారు చెప్పవలసిన అవసరం ఉంది. వారిని కూడా ఒక మాట చెప్పనివ్వండి. పెదకూరపాడు ఆయన కాన్‌స్టిట్యుయన్సీ వారికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- శివప్రసాద్‌గారు మాట్లాడినప్పుడు లక్ష్మీనారాయణగారిపై ఏమీ ఎలిగేషన్ చేయలేదు. యూ గో. త్రూ ది స్టేట్‌మెంట్. ఆయన ఏమీ చెప్పలేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- కాంగ్రెస్ పార్టీమీద అనవసరమైన ఎలిగేషన్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, నేను ఫ్లోర్ లీడర్స్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు ఉదయం నుంచి సీరియస్ సబ్జెక్టుపైన డిస్కషన్ చేస్తున్నాము.

(అంతరాయం)

మీరు చెప్పినప్పుడు నేను కామ్‌గా విన్నాను. నేను చెప్పేటప్పుడు వినే ఓపిక మీకుండాలి. ఆ మాత్రం సభ్యత మీకుండాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ సభ్యులనుండి అంతరాయం)

2.40 మ. | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఊరుకో., ఏమి బెదిరిస్తున్నావా?

(అధికార, ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

అధ్యక్షా, తమరు చెప్పండి. తమరిద్వారా అడుగుతున్నాము.

Chairman:- Leader of the House is on his legs.

శ్రీ ఎస్ చంద్రబాబునాయుడు:- వారికి వినే ఓపిక లేకపోతే ఎలా? వారిది కాలయాపన చేసే ఉద్దేశం.

(అంతరాయం)

ఒక్క నిముషం. ఐ వాంట్ టు అప్పీల్ టు ది హౌస్. నేను లీడర్ ఆఫ్ ది హౌస్. నేను అప్పీలు చేయాలని అనుకుంటున్నాను. ఆ రైట్ నాకు లేదా ఈ హౌస్‌లో? వారు లేవడానికి ముందు స్పీకర్‌గారు నన్ను పిలిచారు. వారు లేచినప్పుడు నేను గమ్మున కూర్చున్నాను. ముందు నాకు ప్రయారిటీ యిచ్చి, తరువాత వారిని మాట్లాడమనండి.

(అంతరాయం)

ఇది ఒక అసెంబ్లీ. మనం బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులము. ఎక్కడో గ్రామ చావడిలోనో, రచ్చబండదగ్గరో కూర్చున్నట్లు కూర్చుంటే ఎలా? ప్రజలు మనలను వాచ్ చేస్తున్నారు. ప్రజలు నిర్ణయిస్తారని చెబుతున్నాను. ఎంతో బాధతో చెబుతున్నాను. వారు ఒక్కరే కాదు. అన్ని పార్టీల మెంబర్స్ వున్నారు. అందరికీ సమాధానాలు కావాలి. ఈ రోజు స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. మేము చెప్పేది చెప్పాము. వారు అడిగినదానికి మరలా సమాధానం చెబితే, క్లారిఫికేషన్ చేస్తే ప్రజలకు మంచి జరుగుతుంది. డిస్కషన్స్ సందర్భంగా ఒకరి పేరు మరొకరు లేవనెత్తడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతూ వుంటే హౌస్ నడిచే పరిస్థితి వుండదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆయన ఛాలెంజ్ చేశాడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు క్లియర్‌గా చెప్పారు "నాలుగైదు ఆరోపణలు పదేపదే చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఆ ఆరోపణల మీద ఎంక్వయిరీ చేసి ఏ నిర్ణయం చేసినా రాజకీయాలనుండి వైదొలగుతాను" అని వారు చెప్పారు. ఇంతకు ముందు నాగార్జునసాగర్ విషయంలో ఆరోపణలువస్తే ఆ రోజు కూడా ఫ్లోర్ లీడర్స్‌తో అప్పీలు చేశాను. మీరందరూ వెళ్ళి రండి. వెళ్ళి చూసి నాకు రిపోర్టు యివ్వండి. యాక్షన్ తీసుకుంటాను అని అన్నాను. కానీ రిప్లయి లేదు. ఈ రోజు వారు చెప్పారు. మీటింగ్ పెట్టి ఆలోచించండి. ఆల్ ఫ్లోర్ లీడర్స్ వెళ్ళి వాస్తవాలను ఎంక్వయిరీ చేసి చెబితే యాక్షన్ తీసుకుంటాను. పదేపదే హౌస్‌ను డిస్టర్బ్ చేసే విధంగా యిదంతా ఎందుకండీ? ఈ రోజు మార్నింగ్ నుండి చూస్తున్నాను. నా ఉద్దేశం హౌస్ జరగాలని.

అందరి అభిప్రాయాలు వినాలని, ప్రజలకు న్యాయం జరగాలని నా అభిప్రాయం. కృష్ణన్ అవర్ వచ్చింటే ఆపేలువేసి యిస్యూ విత్‌డ్రా చెయ్యండని అన్నాను. దానిపైన డిస్కషన్ చేస్తున్నాము. బయట రెండు, మూడు మీటింగ్స్ ఉన్నా యిక్కడకే వచ్చి కూర్చున్నాను. నేను ఫ్లోర్ లీడర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పటికైనా ఇలాంటివి స్టాప్‌చేసి ఎజెండాకు పోదామని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, రు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా కావాలన్నే మేము డిమాండ్ చేశాము. దానికి రిప్లయ్ కావాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇంతకూ ఫ్లోర్ లీడర్స్ కమిటీ వేసినట్లేనా?

ఛైర్మన్:– మీరే వేసుకోవలసి ఉంటుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గవర్నమెంట్ ఎగ్రీ కావాలి కదా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ఫ్లోర్ లీడర్స్‌కే వొదిలిపెట్టాను. ఆల్ ఫ్లోర్ లీడర్స్ వెళ్లి ఎంక్వయిరీ చేయండని, యాక్షన్ తీసుకుంటానని అన్నాను. అట్లాగే వారికే వదిలిపెట్టాను.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, . . . .

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇంత విజ్ఞప్తి చేసినా వినకపోతే వారిని దేవుడే కాపాడాలి. ఎన్నిసార్లు రిక్వెస్ట్ చేసినా కూర్చోకపోతే వారిని దేవుడే కాపాడాలి. ఎవరో కాదు. ఎట్లా అంటే యిలా అయితే? దయచేసి కూర్చోవాలి.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు హౌస్‌లో మాట్లాడి నప్పటికి ఎవరూ సరియగు సజెషన్ యివ్వలేదు. తమ ఆజ్ఞ అవుతే నేను సజెషన్ యిస్తాను. ప్రజల మధ్య ఏదయినా గొడవ జరుగుతే పోలీసు స్టేషనుకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరుగుతుంది. పోలీసులే అరాచకం చేస్తే ఎవరికి చెప్పుకోవాలనేది ప్రశ్న. తమద్వారా ముఖ్యమంత్రిగారికి, హోంశాఖామంత్రిగారికి ఒక సజెషన్ యివ్వదలచుకున్నాను. ప్రతి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో పి.ఆర్.ఓ.ను పెట్టాలి. ఫిర్యాదీ పి.ఆర్ ఓ. దగ్గరకు వెడితే ఆయన ఎంక్వయిరీ చేసి డైరెక్టుగా ప్రభుత్వానికి విన్నవించుకుంటే ఏర్పాటుచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ఆలోచన చేశారు. కాని, యింప్లిమెంట్ చేయలేదు. మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో పి.ఆర్.ఓ.ను పెట్టి, డైరెక్టుగా ప్రభుత్వానికి విన్నవించే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇది మంచి సజెషన్. ఇంప్లిమెంట్ వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ రోజ ఏదయితే అసెంబ్లీలో మనమంతా చర్చించామో, యివన్నీ కూడా దురదృష్టకరమైన సంఘటనలు. ఒకవిధంగా చెప్పాలంటే మనమంతా నాగరక ప్రపంచంలో వున్నాము. పోలీసు వ్యవస్థను ఏర్పాటు

చేసుకున్నాము. లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేయవలసిన పోలీసులు, ఇలాంటి సంఘటనలకు పాల్పడినప్పుడు ఏ విధంగా ఖండించాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఈ రోజు చాలామంది సభ్యులు మాట్లాడారు . ఆ సంఘటన గురించి పేపర్‌లో చదివినప్పుడు ఫస్ట్‌హ్యాండ్ యిన్ఫర్మేషన్ వచ్చినప్పుడు నేను యిమ్మీడియట్‌గా రియాక్ట్ అయి కొన్ని చర్యలను తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా ఈనాడు క్రమశిక్షణ కలిగిన పోలీసులు, లా అండ్ ఆర్డర్‌ను కాపాడవలసి ఉంది. యూనిఫారం ధరించిన పోలీసులకు, క్రమశిక్షణ గల పోలీసులకు ఆ బాధ్యత ఎంతగానో ఉంది. అలాంటి పోలీసులు యిన్‌డిసిప్లిన్‌గా ప్రవర్తించినప్పుడు, నిర్దాక్షిణ్యంగా వారిపై యాక్షన్ తీసుకోవడం తప్ప మరో మార్గం లేదు. వారిపై ఆర్టికల్ 311ను కఠినంగా ఉపయోగించడం జరిగింది. ఈ సంఘటనలను పరిశీలించినట్లయితే ఆటోమేటిక్‌గా అందరినీ డిస్మిస్ చేసే పరిస్థితి ఉంది. అందరినీ ఉద్యోగం నుండి తీసివేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏలూరులో జరిగిన సంఘటన కానివ్వండి. యింతకుముందు హైదరాబాదులో కానివ్వండి. నిజామాబాదులో కానివ్వండి జరిగిన సంఘటనలకు సంబంధించి బాధ్యులైన వ్యక్తులు ఎవరయితే వున్నారో, వారిని ఉద్యోగాల నుండి తీసివేయడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యిప్పటివరకు 125 మందిని ఆర్టికల్ 311 ఉపయోగించి ఉద్యోగాలనుండి తీసివేయడం జరిగింది. 200 మందికి మేజర్ పనిష్‌మెంట్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా కేవలం ఉద్యోగం నుండి తీసివేసినంతమాత్రంచేత సరిపోదని భావించి వారిపై పోలీసు కేసులు, క్రిమినల్ కేసులు పెట్టాము. అరెస్టు చేశాము. మామూలు ప్రజలు క్రైమ్ చేస్తే ఏ విధంగా శిక్ష అనుభవిస్తారో అదేవిధంగా వీరు కూడా శిక్ష అనుభవించవలసిన అవసరం ఉంది. వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఈ డిపార్ట్‌మెంట్‌లో యిలాంటివి జరుగుతున్నాయనే భావంతో కొన్ని ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పెట్టాము. కానిస్టేబుల్స్‌ను మొదలుకొని సీనియర్ ఆఫీసర్స్ వరకు, నేషనల్ పోలీస్ అకాడమీ మొదలుకొని, జిల్లాలలో వుండే ట్రైనింగ్ సెంటర్స్‌ను కూడా ఉపయోగించి రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ మొదలైనవన్నీ పెట్టడం జరిగింది. గ్రేహౌండ్స్ ట్రైనింగ్ విగరస్‌గా క్రొత్తగా రిక్రూట్ అయినవారికి యిప్పిస్తున్నాము. రిఫ్రెష్‌మెంట్ ట్రైనింగ్ కూడా యిప్పిస్తున్నాము. అయినప్పటికీ కొన్ని కొన్ని యిలాంటి సంఘటనలు జరగడం బాధాకరం అని తెలియజేసుకుంటున్నాను. క్వార్టర్లీ, హాఫ్ యియర్లీ, యియర్లీ, లా అండ్ ఆర్డర్ ఏ విధంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారో యస్.ఐ. మొదలుకొని పై ఆఫీసర్ వరకు ఎవేల్యుయేట్ చేయడంకోసం పూనుకోవడం జరిగింది. ఈ సంఘటనలు జరిగిన తరువాత చర్యలు తీసుకోవడమే కాకుండా సీనియర్ పోలీసు ఆఫీసర్లను పిలిచి మాట్లాడడం జరిగింది. "ఈ రోజు పోలీసు అధికారుల యిమేజ్ దెబ్బతినే పరిస్థితి వస్తోంది. రాష్ట్రం డవలప్ కావాలంటే మీరంతా సహకరించి పనిచేయవలసి వుంటుంది. మీ క్రింద వుండె డిపార్ట్‌మెంట్‌లో యిన్‌డిసిప్లిన్ వుండడంవల్ల కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. కానిస్టేబుల్, యస్.ఐ. మొదలుకొని అందరూ డిసిప్లిన్‌తో వుండే విధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలి" అని వారితో చెప్పడం, రెండు, మూడు గంటలు మీటింగ్ పెట్టడం జరిగింది. అంతేకాదు. చాలా నిర్దాక్షిణ్యంగా వారికి చెప్పడం, ప్లాన్ చేయడం జరిగిందని మీకు తెలియజేసుకుంటున్నాను.

2.50 మ. ఈ రోజు చాలామంది మాట్లాడుతూ పోలీసుల యాటిట్యూడ్ ఛేంజ్ కావాలని అన్నారు. కరీంనగర్ యస్.సి. ఎ.యస్.పి. విషయం శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. ముఖ్యంగా నాకు కూడా కొన్ని అనుభవాలు ఉన్నాయి. కరీంనగర్‌కు, అదే విధంగా నేను పెద్దపల్లికి పోయినప్పుడు, అందరూ రావడం ఫోటోగ్రాఫర్‌ను కొట్టారని చెప్పడం, యింకా కొన్ని సంఘటనలు జరగడం, యివన్నీ నా అనుభవంలో ఉన్నాయి. ట్రాన్స్‌ఫర్ చేయాలని అనుకున్నప్పుడు కొన్ని సంఘటనలు జరగడంవల్ల కాలయాపన అయింది. తప్పకుండా చర్యలు తీసుకుంటానని తెలియజేసుకుంటున్నాను. మహబూబ్‌నగర్ సంఘటనను చూసినప్పుడు, ఆ యిద్దరు భార్యాభర్తలను తీసుకుని నా దగ్గరకు వచ్చారు. వారికి ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజ్. వారిని నా దగ్గరకు తీసుకువచ్చినప్పుడు, వారు ఎక్స్‌ట్రీమిస్టుల దగ్గర వున్నారని, ప్రభుత్వానికి సరండర్ అవుతారని నాకు చెప్పడం జరిగింది. 'మీకు అన్నివిధాలా సహాయం చేస్తాము' అని చెప్పి రు.2 లక్షలు ఆర్థిక సహాయం చేస్తామనడం జరిగింది. సహాయం చేయడంలో లేట్ అయిందని నాకు సమాచారం వస్తే నేను పర్సనల్‌గా యింటెలిజెన్స్ వారికి చెప్పి క్లియర్ చేయడం, హౌస్ సైట్ కూడా యివ్వడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. నేను పేపర్ చూసినప్పుడు ఆ అమ్మాయి ఫోటో కనబడడం జరిగింది. నేను ఎంక్వయిరీ చేసేలోపు ఆ అమ్మాయే నా దగ్గరకు వచ్చింది. హోమ్ ఆవరణలోపలే వచ్చింది. ఎంక్వయిరీ చేస్తే అన్నీ వాస్తవాలని తెలిసాయి. ఆ రకంగా ఆ అమ్మాయి నా దగ్గరకు వస్తే ఎంతో బాధ కలిగింది. ఏదో రిసీవ్ చేయాలి. ఒక జీవితం నుండి యింకో జీవితంలోకి వచ్చినప్పుడు ఆమెకు ప్రొటెక్షన్ వుంటుందని అనుకుంటే, మీరు ఈ విధంగా చేసారే అని బాధపడి, యిమ్మిడియట్‌గా నిమ్స్‌కు పంపించానని తెలియజేసుకుంటున్నాను. నాకు మళ్లీ కంప్లయింట్ చేస్తే ఏను నిర్దిష్టమైన ఆర్డర్స్ యిస్తూ 'ఎవరయినా సరే పర్మిషన్ లేకుండా ఆమెను డిస్టర్బ్ చేయడం, వేధించడం జరగకూడదు' అని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. ఆ అమ్మాయి షాపు పెట్టుకుంది. ఇంటి జాగా యిచ్చినందున ఇల్లు కట్టుకుంటాము అని చెప్పింది. రెండు లక్షల రూపాయలు యిల్లు కట్టుకోవడానికి యిమ్మిడియట్‌గా యిస్తామని, అవసరమైతే పర్సనల్‌గా ఆర్థికసహాయం చేస్తానని చెప్పాను. మీరు నిమ్స్‌లో వున్న తరువాత తిరిగి వెళ్లేటప్పుడు నాకు కనబడి వెళ్లండి. అని కూడా చెప్పాను. ఆ తరువాత ఆమెకు జీవితంలో స్థిరపడడానికి అన్నిరకాల సహాయం చేస్తానని తెలియజేస్తున్నాను. వారి మానసిక గాయాలను ఎలాగూ మాన్పలేము.

ఇక ఓల్డ్‌సిటీ విషయం. ఇది యిష్యూనే కాదు. దొంగలను పట్టుకోవడానికి పోయి నప్పుడు దొంగతనం చేశారు అనే అభియోగంమీద పోలీసుల వెళ్లి, రెండు మూడు రోజులు ఉండి, కాల్చి చంపడం అనేది, ఊహించరాని సంఘటన అని తెలియజేసుకుంటున్నాను. సాధారణంగా కోపం వస్తే ఒక దెబ్బ కొడతాము. ఇంత ఘోరంగా చేయడం అనేది వుండదు. ఇలా చేయడ అనేది అనాగరికం, దారుణం. దాని విషయంలో వెంటనే రియాక్ట్ అయినాను. కమీషనర్ ఆఫ్ పోలీస్, నాకుఫోన్ చేస్తే 'ఫర్మ్ యాక్షన్ తీసుకొని, యిమ్మిడియట్‌గా రిపోర్ట్ చేయండి.' అని చెప్పాను. ఇమ్మిడియట్‌గా ఆర్డర్స్ యిచ్చాను. యిదంతా యిన్‌హ్యూమన్‌గా చేశారు ఖచ్చితంగా యిమ్మిడియట్‌గా యాక్షన్ తీసుకోండి అని చెప్పడం, ఆర్టికల్ 311 క్రింద చర్య తీసుకోవడమే కాకుండా క్రిమినల్‌గా ప్రాసిక్యూట్ చేయవలసి వుందిగా చెప్పడం జరిగింది. తప్పకుండా వారిని జైల్లో వేయాలని, వారు పనిష్‌మెంట్ అనుభవించాలని కూడా చెప్పడం జరిగింది.

కొల్నూరి సంఘటనకు సంబంధించి, ఆ విధంగా జరిగినప్పుడు వారికి ఉద్యోగాలు యిచ్చాము. ఈ సంఘటనకు సంబంధించి (ఓల్డ్ సిటీ) వీరికి ఉద్యోగాలు యిస్తారా అని శ్రీ అమానుల్లాఖాన్ ప్రశ్నించారు. ఉద్యోగాలు యివ్వడానికి ఎన్నిరోజులు పడుతుంది అని వారడిగారు. ఇమీడియట్‌గా, రెపో, ఎల్లుండో వారు పేరుయిస్తే ఉద్యోగం యిస్తాననీ తెలియజేసుకుంటున్నాను. అందులో ఎటువంటి సందేహానికి తావులేదు. రు. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా కావాలని అమానుల్లాఖాన్‌గారు అడిగారు. ఉద్యోగం యిచ్చి రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం అంటే అదొక బ్యాడ్ ప్రిసిడెంట్ అవుతుంది. రు.1 లక్ష ఎక్స్‌గ్రేషియా ఉద్యోగం కాకుండా యింకేదయినా సహాయం చేస్తానని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— హౌస్ సైట్ పట్టా కావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— హౌస్ సైట్ పట్టా యిద్దాము. కదిరి సంఘటనకు సంబంధించి మొదట నా నోటీసుకు వచ్చింది. పేపర్‌లో చదవగానే, ఉదయం ఆరున్నర గంటలకు కమీషనర్ ఆఫ్ పోలీసుకు, మంత్రిగారికి ఫోను చేసి మాట్లాడాను. అంతేకాకుండా రెండు, మూడు గంటల్లో సమాచారం తెప్పించాను. అది వాస్తవం అని తేలగానే మంత్రిగారిని యిమీడియట్‌గా అక్కడికి వెళ్ళమన్నాను. ఆయన వెరిఫై చేసి అది వాస్తవం అని కన్‌ఫర్మ్ చేశాడు. అక్కడ రేప్ కంటే కూడా యింకా అసభ్యంగా, చాలా అనాగరికంగా బిహేవ్ చేశారని తెలియజేసుకుంటున్నాను. ఇంతకు మునుపు చెప్పినట్లు అక్కడ సి.ఐ. ఎవరు అనే విషయం మాట్లాడాను. గౌరవసభ్యులు రామకృష్ణ, యింకా కొందరు సభ్యులు మాట్లాడుతూ ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. చాలా అసభ్యంగా, బాధాకరంగా బిహేవ్ చేయడం జరిగింది. ఆ అమ్మాయిలు ముగ్గురువున్నారు. ఇద్దరికి, ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా యిచ్చాము. ఇంటి జాగా, పెన్షన్ కూడా యిచ్చాము. దెబ్బలు తగిలిన మూడవ అమ్మాయికి రు.50 వేలు ఎక్స్‌గ్రేషియా యిస్తున్నామని తెలియజేసు కుంటున్నాను. అదేమాదిరిగా పెదకూరపాడు సంఘటనను గురించి చెప్పారు. శివప్రసాద్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. రెండు ఫ్యాక్షన్స్ వున్నాయని, మా వాళ్ళు, మా వాళ్ళు తెలుగుదేశం ఏజెంట్స్‌గా వున్నట్లుగా చెప్పారు. నేను మెరిట్స్‌లోకి పోవడం లేదు. ఏది ఏమైనప్పటికీ లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఎవరినీ క్షమించేది లేదు. చర్యలు తీసుకుంటున్నామని, అన్నిరకాల యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. యస్.పి. డి.ఐ.జి. అక్కడకు వెళ్ళారు. అన్ని రకాల యాక్షన్ తీసుకుంటున్నాము. స్పెషల్ కోర్టు లేదా జ్యుడీషియల్ ఎంక్వయిరీ అని అడిగారు. నా ఉద్దేశంలో జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు. అందరినీ ఉద్యోగాల నుండి తీసివేస్తున్నాము. క్రిమినల్ లా ప్రకారం ప్రాసిక్యూషన్ చేసి, కేసు ఎస్టాబ్లిష్ చేసినాము. అంతకుముందు హైదరాబాదు బాంబు సంఘటనకు సంబంధించి స్పెషల్ కోర్టును కానిస్టిట్యూట్ చేయవలసిందిగా హైకోర్టును అడుగుతే యింతవరకు ఏర్పాటుచేయలేదు. హైకోర్టును సంప్రదించి వీలైనంత త్వరలో సెషన్సు కోర్టును స్పెషల్ కోర్టుక్రింద కన్వర్ట్ చేసేందుకు లీగల్‌గా కూడా చూసుకొని యిమీడియట్‌గా చేస్తామని తెలియజేసుకుంటున్నాను. నెల లేదా రెండు నెలల్లో, వీలైనంత త్వరలో వారు చేయగలుగుతే గవర్నమెంట్ కూడా కోఆపరేట్ చేసి వీరికి పనిష్‌మెంట్, యింప్రిజన్‌మెంట్ వచ్చేవరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలియజేసు కుంటున్నాను. గుంటూరులో 15 మంది ఎక్యూజ్డ్ వుంటే 25 మందిని అరెస్టు చేశారు.

వారందరిపైన యాక్షన్ తీసుకుంటారు. సంఘటనలు జరుగుతున్నాయి. నిన్న, మొన్న పేపర్లలో చూస్తే మధ్యప్రదేశ్‌లో ముగ్గురు గిరిజన మహిళలను తీసుకువెళ్ళి 16, 17 రోజులు తమవద్ద వుంచుకొని రేప్‌చేయడం జరిగింది. నేను కామెంట్ చేయడం కోసం చెప్పడం లేదు. అన్నిటికంటే బాధాకరమైన విషయం, ఇక్కడ జరిగిన సంఘటనలు చాలా వరకు మైనారిటీస్ మీద జరిగాయి. హైదరాబాద్, కదిరి, మహబూబ్‌నగర్ సంఘటన అన్నింటిలో మైనారిటీస్ యిన్‌వాల్వ్ అయినారు. కొంతమంది మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగిందని, ఈ రెండు నెలల్లోనే జరిగిందని, బి.జె.పి.కి సపోర్టు చేశామని అన్నారు. నేను సెక్యులర్‌గా వున్నాను. తగు చర్యలు తీసుకుంటున్నాము. ఇవన్నీ కాకతాళీయంగా జరిగిన సంఘటనలు. పోలీసులందరూ చెడ్డవారనేది కాదు. కొద్దిమందివల్ల ఏ ఐదుమందో, ఆరుమందో, పదిమంది వల్లనో పోలీసు వ్యవస్థకే మచ్చవచ్చే పరిస్థితి ఏర్పడింది. పోలీసులు కొన్ని ప్రదేశాల్లో బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు. ఎక్స్‌ట్రీమిస్టులు వున్న ఏరియాస్‌లో గ్రేహౌండ్స్ ట్రైనింగ్ యిచ్చి పంపుతున్నారు. క్రొత్తగా రిక్రూట్ కాబడిన యస్.ఐ.లు ఎక్స్‌ట్రీమిస్టులు వున్న ఏరియాస్‌కు వెళ్ళి, తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడుతున్నారు. ఎంతోమంది ఎంతో చక్కగా పనిచేసినా, కొద్దిమంది వల్ల అందరికీ చెడ్డపేరు వస్తోంది. ప్రభుత్వానికి, పోలీసులకు మాయనిమచ్చగా తయారవుతోంది. ఈ రకంగా ప్రవర్తించే కొద్దిమందిని ఆ రకంగా చేయవద్దని కోరు తున్నాను. పోలీసులందరినీ యూనిఫార్మ్‌గా తీసుకొని పోలీసులంతా తప్పుచేశారు. ప్రభుత్వం తప్పుచేసింది. అధికారులందరూ తప్పుచేశారు' అని కొందరు మాట్లాడడం సబబు కాదు. మంచిని మంచిగా, చెడును చెడుగా చూడడం నేర్చుకుంటే మంచిని చూసే అవకాశం వస్తుంది. ఈ ప్రభుత్వం ఎవరినీ స్పేర్ చేయదు. ఎంత పెద్దవారయినా సరే స్పేర్‌చేసే ప్రశ్నే లేదు. నిజామాబాదు జైలు సంఘటన విషయంలో డిజిపి గారిని లీవ్‌లో పోవలసిందిగా చెప్పాను. నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకుంటున్నాము. ఎంక్వయిరీ చేస్తున్నాము. ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితి లేదు. చేయము. గఫూర్‌గారు మాట్లాడుతూ ఎంతపెద్ద వారయినాసరే యాక్షన్ తీసుకుంటే తప్ప న్యాయం జరగదు అని అన్నారు. నేను భయపడే సమస్య లేదు. తప్పు ఎవరు చేసినా వారిపైన యాక్షన్ వుంటుంది. ఎంక్వయిరీ చేస్తున్నాము. తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడంకోసం అన్నివిధాలా ప్రయత్నం చేస్తాము. జరిగింది జరగ లేదని చెప్పలేదు. జరిగిన సంఘటనలను ఖండిస్తూ, మంచిని ప్రమోట్ చేయాలని ప్రతివారిని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**Chairman:**- The Paper to be laid on the Table of the House is deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the 20th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited, Hyderabad for the year 1994-95, as required under Section 619-A(2) of the Companies Act, 1956.

Chairman:- The Demands for Grants are deemed to have been moved. The Cut Motions from No. 411 to No. 527 are also deemed to have been moved. The other business listed for today is postponed to 16th April, 1998.

1998-99 వార్షిక ఆదాయ వ్యయపట్టిక
గ్రాంట్లకొరకు అభ్యర్థన ఏడవ రోజు

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.958,75,67,000/- under Demand No. XXXIX - Power Development.

That the Government be granted a sum not exceeding Rs.9,39,31,000/- under Demand No. XLV - Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 77,41,35,90/-- under Demand No. XLI - Industries".

Sri T. Nageswara Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs, 2089,68,03, under Demand No. XXXVII - Irrigation.

Dri A. Chandrasekhar: Sir, I beg to move:

That the Government be granted a sum not exceeding Rs.4,88,62,000 under Demand No. XLII - Mines and Minerals."

Sri B. Gopalakrishna Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.180,162,91,000/- under Demand No. XXXVIII - Minor Irrigation.

Sri T. Srinivas Yadav:- Sir, I beg to move:

"That the Government be granted a asum not exceeding

Rs.29,25,55,000/- under Demand XXIII.- Labour and Employment."

Sri N. Kistappa:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.102,92,85,000/- under Demand No. XL - Village and Small Industries."

Chairman:- Demands moved.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలలో జరుగుచున్న అవినీతికి నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రాష్ట్రంలో ప్రయివేట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలు పుట్టగొడుగుల్లా వెలసి అమాయకులను మోసగిస్తున్నా ప్రభుత్వం వారిపై తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

ఉపాధిసంస్థల ద్వారా నిరుద్యోగులకు తగినన్ని ఉపాధి అవకాశాలు కలుగచేయనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

ఎ.పి. గవర్నమెంట్ ఐ.టి.ఐ. మరియు డి.ఎల్.టి.సి. స్టాఫ్ అసోసియేషన్ ది. 19-3-1997న ప్రభుత్వానికి తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించమని యిచ్చిన రిప్రజెంటేషన్‌పై ఇంతవరకు ఎలాంటి చర్యగైకొనకుండా తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs 100/-

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురానందుకు, కనీస కూలి అమలుచేయ నందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

ఆచంట నియోజకవర్గములో ప్రభుత్వ ఐ.టి.ఐ. స్థాపించాలని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ప్రారంభించడానికి ఎటువంటి చర్య తీసికొనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

నల్లగొండ జిల్లాలో ఉన్న అనేక పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించమని కోరుతున్నా స్థానికులకు ఉద్యోగ అవకాశము కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

రాష్ట్రములో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయించడంలో కార్మిక శాఖ వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

నల్లగొండ ప్రాంతంలోని పారిశ్రామిక కార్మికులకు ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్గ చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండల పరిధిలో ఉన్న పౌల్ట్రీఫారాలలో మరియు ద్రాక్షతోటలలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాల చట్టము అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలంలో ఉన్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా, మహేశ్వరం పరిధిలో ఉన్న ద్రాక్షతోటలలో, పాల ఉత్పత్తి కేంద్రాలలో పౌల్ట్రీఫారాలలో పనిచేయుచున్న కార్మికులకు కనీసవేతనాల చట్టం వర్తింప చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలములోని, వ్యవసాయ కార్మికులకు, కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారమండల పరిధిలో ఉన్న జామ, మామిడి తోటలలో పని చేయుచున్న కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపటన్ మండలములో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా యాచారమండలములో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపటన్ మండలము పరిధిలో ఉన్న పౌల్ట్రీఫారాలలో ద్రాక్ష, మామిడి, జామ తోటలలో పనిచేయుచున్న కార్మికులకు కనీసవేతనాల చట్టం అమలపరచ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.29,25,55,000/- for Labour and Employment by Rs.100/-

రంగారెడ్డిజిల్లా మంచాల మండలములో వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల చట్టం అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

రంగారెడ్డిజిల్లా లేబరు ఆఫీసరు కనీసం మూడునెలలకొకసారైనా మండలకేంద్రము లలో పర్యటించనందుకు నిరసనగా.

Smt.P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

శాతవాహన నూలుమిల్లు తెరిపించి కార్మికులకు జీవనం కల్పించనందుకు నిరసనగా.

Sri N. Rama Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న ఎ.సి.సి. సిమెంటు ఫ్యాక్టరీ (పౌచ్.ఎమ్.పి. ఫ్యాక్టరీ)ను మూసివేసి 5 సంవత్సరాలు అయినను ఏమాత్రం చర్య తీసికొనలేదు. ప్రభుత్వం ఇల్లీగల్ లాక్‌అవుట్ అని జి.ఒ. ఇచ్చికూడా ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

ఖమ్మంలో ఉన్న లేబర్ ఆఫీసర్ గ్రామాల్లో కనీస వేతనాల చట్టము అమలుజరుగు తున్నదా లేదా చూడవల్సి ఉన్నను చూడనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

విజయవాడలో కార్మికశాఖకు స్వంత భవనము నిర్మాణానికి చర్యలుచేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of రూ.29,25,55,000/- for Labour and Employment by రూ.100/-

సినిమా థియేటర్ కార్మికులకు గత 6 ఏండ్లకుపైగా కనీస వేతనాలను సవరించ నందుకు నిరసనగా

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

చిన్నతరహా పరిశ్రమలకు తగినంతగా ప్రోత్సాహకాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

గ్రామాలలో చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పాలనుకొంటున్న ప్రోత్సాహికులకు తగినంత ఋణసౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులకు తగినంత మార్కెటింగ్ సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

రాష్ట్రంలోని చిన్న పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతున్న ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి.ని మూసివేసేందుకు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

సహకార రంగానికి ఇవతల వున్న రెండున్నర లక్షల మంది చేనేత కార్మికులకు ఉపయోగపడుతున్న 'ఆప్కో'ను మూసివేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

సుమారు 57 లక్షల చర్మకారులకు ఉపయోగపడుతున్న లిడ్‌కాప్‌ను మూసివేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

రాష్ట్రములో చేనేత కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు శేవర్స్ సొసైటీలకు చెల్లించనందున వివిధ పర్యాయములు వెంటనే చెల్లించమని కోరినను యింతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- I beg to move:

To reduce the allotment of Rs.102,92,85,000/-for Village and Small Industries by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల స్థితిగతులు రోజురోజుకు క్షీణించి పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేనందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,41,35,000/- for Industries by Rs.100/-

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక సంస్థలద్వారా రుణ సదుపాయాన్ని ఇతర సాంకేతికపరమైన సహాయం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 77,41,35,000/- for Industries by Rs.100/-

రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశ్రమలను మూసివేసి వేలాది కార్మికులు ఆకలి చావుకు కారణమవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 77,41,35,000/- for Industries by Rs.100/-

ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రయివేటుపరం చేయాలని చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,41,35,000/- for Industries by Rs.100/-

మహబూబ్‌నగర్‌జిల్లా, షాద్‌నగర్ తాలూకా, కొత్తూరు మండలం, రంగాపూర్ తండా దగ్గరమ్మైత్రికి ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవల్ల చుట్టుప్రక్క జలకాలుష్యం, పంటలు నష్టపోవుతున్నా ప్రభుత్వం కంపెనీప్పై ఏ చర్య తీసుకొనక ప్రజలకు రక్షణ లేకుండా పోవుచున్నందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 77,41,35,000/- for Industries by Rs.100/-

నల్గొండజిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం అనంతపురంలోని నిజాం షుగర్‌లో లే- ఆఫ్ ప్రకటించి, కార్మికులకు, ఉద్యోగులకు యితర ఫ్యాక్టరీలకు తరలించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs.4,88,62,000/- for Mines and Minerals by Rs.100/-

గనులలో పనిచేస్తున్న కార్మికులకు తగిన వేతనాలు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,88,62,00/- for Mines and Minerals by Rs. 100/-

గనులకు ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,88,62,00/- for Mines and Minerals by Rs. 100/-

కోట్లాది రూపాయలు విలువచేసె రంగురాళ్లను అక్రమంగా క్వారీ చేస్తున్నందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

కె.సి.కెనాల్ ఆధునీకరణలో ప్రభుత్వంచేస్తున్న జాప్యం గురించి నిరసిస్తూ.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఇరిగేషన్ వర్క్‌షాపులను మూసివేయాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

తెలుగుగంగ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఎస్.ఎల్.బి.సి.కి. బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

రాష్ట్రప్రభుత్వం ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ని ప్రైవేటీకరణకు పూనుకుంటున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ ఆ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రయత్నించక పోగా, అభివృద్ధి గురించి అడిగిన యూనియన్ నాయకులను, ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీలు, డిప్యుటేషన్లు, సస్పెన్షన్‌లకు గురిచేస్తూ ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రభుత్వం నడిపించకుండా రైతులకు ఒప్పచెప్పినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండజిల్లా సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కరెంట్ మోటార్ల క్రింద వ్యవసాయం చేస్తున్న రైతులవద్ద నుండి రెండురకాల శిస్తులు వసూలు చేస్తున్నారు. కరెంటు బిల్లుతోపాటు నీటితీరువా శిస్తు వసూలు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రిందగల మేజర్లకు, కాలువలకు తూములకు షట్టర్లు రిపేర్లకు కావలసిన నిధులు కేటాయించి పనులు చేపట్టనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రాజెక్టుకు బడ్జెట్టులో 70 కోట్లు మాత్రమే పెట్టి ప్రాజెక్టుకు అవసరమైన 370 కోట్లు కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

శ్రీశైలం ఎడమగట్టు కాల్వపనులను సత్వర నిర్మాణమునకు అవసరమైన స్పెషల్ అధికారిని నియమిస్తానని నేటికీ నియమించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

శ్రీరాంసాగర్ రెండవదశకు నిధులు కేటాయించి 1997-1998లో ఖర్చు చెయనందుకు నిరసనగా·

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా కాకరవాయి నోలిపురం గ్రామాలమధ్య ఇరిగేషన్ స్కీంలకోసం సర్వేలు చేసి ఇరిగేషన్ సౌకర్యములు కల్పించవలసివున్నను కల్పించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా నర్సింహులగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తి చేయవలసివున్నను పూర్తిచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా ముత్తాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేయుటకు హామీలు ఇచ్చినను పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా·

Sri K. Venkata Narsaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా మధిర మండలం మల్లవరం గ్రామానికి వైరానదిపైన లిఫ్ట్ నిర్మాణం చేస్తామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా మధిర మండలం ఇల్లూరు, మహాదేవపురం, రాయపట్నం గ్రామాలకు వైరానదిపైన, లిఫ్ట్ నిర్మించుతామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

ఖమ్మంజిల్లా మధిర మండలం దెందుకూరు - ఇల్లెందుపాలపాడు గ్రామాలకు వైరానదిపైన లిఫ్ట్ నిర్మాణం చేస్తామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

పోచంపాడు ఎత్తిపోతల పథకము(వరద కాలువ) పనిని ప్రభుత్వము నిధులు కేటాయించకుండా పనులు ప్రారంభించలేదు. ప్రజా ఆందోళన కూడా గుర్తించనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, i beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

శ్రీరాంసాగర్ వరదకాలువకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు జూన్ 30, 1993వ శంఖుస్థాపనచేసి ఐదు సంవత్సరములు గడిచినా ఇదిగో అదిగో అంటూ ప్రారంభించబడుటలేనందుకు నిరసనగా.

Sri P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2089,68,03,000/- for Irrigation by Rs.100/-

రాష్ట్రంలో నీటిసంఘాలను ఏర్పాటుచేసి, వాటికి సరియైన నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Dr. D.L. Ravindra Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

For not maintaining Minor Irrigation Tanks resulting in depletion fo Ayacut.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

For not taking up Laxmi Saraswathi Lift Irrigation Scheme in Balakonda Constituency in Nizamabad District.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

తుఫానులవలన తెగిపోయిన చెరువులు, కుంటలు వెంటనే రిపేరు చేయనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

పశ్చిమగోదావరిజిల్లా సిద్ధాంతం నుండి లక్ష్మీపాలెం వరకు బ్యాంక్ కెనాల్ సిల్టు వేసినందున గట్టుబలహీనంగా వున్నందున గట్టు బలపడడానికి, సిల్టు తీయడానికి గ్రాంటు మంజూరుచేయమని వివిధ పర్యాయములు కోరిననూ యింతవరకూ ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

పశ్చిమగోదావరి జిల్లా పెరవలినుండి నర్సాపురం వరకు మెయిన్ కాలువ త్రవ్వ నిమిత్తం చర్యలు చేపట్టాలని వివిధ పర్యాయములుకోరిననూ యింతవరకు ఏ చర్య చేపట్టనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజక పరిధిలోని నేరేడుచర్ల మండలం జాన్ పహాడ్ వద్ద చెక్ డ్యాం నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని కనగల్లు ఆనకట్ట నానబార్డు పథకం క్రింద మంజూరీ అయినా నేటికీ పనులు చేపట్టకపోవడం వలన రైతాంగానికి నష్టం జరుగుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో పానగల్లు చెరువుక్రింద సాగునీటి ఆనకట్ట నిర్మాణము ద్వారా దుప్పలపల్లి, ముశంపల్లి, రామలింగాలగూడెం, తిప్పర్తిచెరువులకు మళ్లించు పథకాన్ని చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గములోని శివనేనిగూడెం, వనిపాకల, వట్టిమర్తి, నార్కట్పల్లి చెరువులకు గోకారం గ్రామం చెరువునుండి ఫీడర్ చానల్ నిర్మాణం పనులు చేపట్టనందుకు నిరసనగా.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

భద్రాచలం నియోజకవర్గంలోని సర్వే చేయబడిన పిడుగురాళ్లపల్లి చెరువు నిర్మాణం చేయాల్సివుండగా యింతవరకు సదరు చెరువు మొదలగు చెరువులు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

భద్రాచలం వి.ఆర్.పురం మండలం చిన్నమట్టపల్లి పాతచెరువు క్రింద 200 ఎకరముల పంట ఎండిపోయింది. చెరువు నిర్మాణం యిప్పటికీ చేపట్టకుండా పంటలు రక్షించనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో 1363 సర్వే నెంబరులో బుడబుంగవాగుకు ఆనకట్ట నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామంలో మొండికట్ట చెరువు నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో పాయిలీ చెరువు మరమ్మత్తు మరియు ఊటచెరువు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఎల్లసానికుంట మరమ్మత్తు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో దద్దనాలకుంట నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా. (ఊటచెరువు నిర్మాణం)

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపటన్ మండలం కొంగరకలాన్ గ్రామంలో పెద్దబ్బందము చెరువు నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

Sri K. Venkata Narsaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లా మధిర మండలం ఎన్.ఎస్.పి. ఇల్లూరు మైనర్‌లో వున్న రాళ్ళు తొలగించి నీటిని సక్రమంగా యిస్తామని చెప్పి యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లా వైరా మండలం కె.జి. సిరిపురం నుండి పుణ్యపురంకు వాగుపై కాజ్‌వే నిర్మించుతామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 180,62,91,000/- for Minor Irrigation by Rs. 100/-.

ఖమ్మంజిల్లా బోనకల్లు మండలం రామన్నపేట గ్రామానికి వైరానదిపై లిఫ్ట్ నిర్మించుతామని చెప్పి నిర్మించనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 180,62,91,0,00/- for Minor Irrigation by Rs. 100/-.

1. మహ్మదాపురం, చింతల్మొద్ది నుండి బైరోని చెరువులోనికి తేబడే కట్టుకాలువ పథకం ప్రారంభించి పది సంవత్సరములు గడిచినా కొంతచేసి వదిలిపెట్టినందుకు నిరసనగా.

2. ఇందుర్తి సంగోజిపేట చెరువులోనికి నవాబుపేట వాగు నుండి తేబడే కాలువపని కూడా పూర్తిచేయనందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

For not taking up power Generation Project in Shankarampet, Ranga Reddy District.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

For not providing adequate number of Agriculture Power connections.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

వినియోగదారులపై విపరీతంగా విద్యుత్ ధరలు పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రంలో వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం కలిగిస్తున్న చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానే వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో జరుగుతున్న అలస్యాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

విద్యుత్‌రంగంలో ఉత్పత్తి పెరుగుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఎ.పి.ఎస్.ఇ.బి.లో పరిధిలో పనిచేస్తున్న విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్సుకు సర్వీసులను క్రమబద్ధీకరణ చెయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఎ.పి.ఎస్.ఇ.బి. జనరేషన్ స్టేషన్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు లేబర్ సర్వీసులను క్రమబద్ధీకరణ చెయనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండజిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అనేక గ్రామాలలో లో ఓల్టేజి సమస్య వున్నందున అట్టి లో ఓల్టేజీ సమస్యను తీర్చడానికి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండజిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోగల మూడు గ్రామాలు 1. వేములపల్లి, 2. పాలకీడు, 3. అమరారంలలో సబ్‌స్టేషన్లు మంజూర్ అయి చాలాకాలం అయినప్పటికీ వాటికి కావలసిన మెటీరియల్ సప్లయి చెసి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండజిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అనేక గ్రామాలలో కరెంటు వ్యవసాయ పంపుసెట్లకు మంజూరు చేసినప్పటికీ ఇంతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో 220 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణమునకు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన చేయబడి రెండు సంవత్సరములు దాటినా నేటికీ పనులు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండజిల్లా కనగల్లు మండలంలోని గ్రామాలకు లో ఓల్టేజి విద్యుత్ సరఫరా పులిమామిడి 33/11 కె.వి.ద్వారా సరఫరా అగుచున్నది. లో ఓల్టేజి సమస్య పరిష్కారమునకు తెలకంటిగూడెం 33/11 కె.వి. సబ్‌స్టేషన్ మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓ.వై.టి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చినవాటికి మ్యాచింగ్ మెటీరియల్ ఇవ్వక పూర్తిగా లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ పట్టణంలో సి.యఫ్.సి. ద్వారా మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్ మంజూరీ చేస్తామని శాసనసభలో వాగ్దానం చేసి నేటికీ మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 30 కాలనీలకు పేదబలహీనవర్గాల కాలనీలకు విద్యుత్‌సరఫరా చేపట్టకపోకడం వలన ప్రజలు చీకటిలో మగ్గుచున్నారు. వాటిని చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని చెర్లపల్లి గ్రామం పవర్‌లూం వారికి పారిశ్రామిక వారికి ఇచ్చినట్లు 18 గంటల విద్యుత్ ఇవ్వక పవర్‌లూం పరిశ్రమ మూతపడే

పరిస్థితి వచ్చింది. ప్రత్యేక విద్యుత్ లైన్‌వేసి 18 గంటల విద్యుత్ సరఫరా చెయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

నల్లగొండ జిల్లాలో రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తులు పెట్టుకొని చాలాకాలమైనా నేటికీ కనెక్షను మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

రాష్ట్రంలోని వ్యవసాయ రైతులకు 9 గంటలే విద్యుత్ సరఫరా చెయడంవలన వ్యవసాయం తగ్గిపోయి రైతులు నష్టపోవుచున్నారు. రైతులకు 18 గంటలు విద్యుత్ సరఫరా చెయాలని కొరుచున్నా అమలు చెయనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా పాడేరు నియోజకవర్గంలో స్తంభాలు యిచ్చి వాటికి కండక్టర్ యివ్వాల్సివున్నను యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కూసుమంచి, తిర్మలాయపాలెం మండలాలలో లో ఓల్టేజి తీర్చుటకు 30 ట్రాన్స్‌ఫారంలు యివ్వవలసివున్నను యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా ,బచ్చారం (నేలకొండ పల్లి మండలం) లో 33 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణమునకు స్థలం సెకరించినను నిర్మానం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

ఖమ్మంజిల్లా కూసుమంచిలో 132 కె.వి. సబ్‌స్టేషన్ మంజూర్తి అయి నిర్మాణం ప్రారంభమయి మధ్యలో ఆగినది. అట్టి నిర్మాణమునకు పోషి యిచ్చి నిర్మానం పూర్తి చెయనందుకు నిరసనగా.

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

గుంటూరుజిల్లా, సత్తెనపల్లి రూరల్ మండల్ కేంద్రంలో జిల్లాపరిషత్తు ఖాళీ స్థలం వున్నప్పటికీ అందులో సబ్‌స్టేషన్ ఏర్పాటుచేయమని ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

గుంటూరుజిల్లా ఫిరంగిపురం మండల కేంద్రంలో స్థలం యివ్వడానికి దాతలు సిద్ధంగా వున్నప్పటికీ సబ్‌స్టేషన్ మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

గుంటూరుజిల్లా ముసాళ్ళమండలం, మాదాల గ్రామంలో స్థలం, బిల్డింగు యివ్వడానికి సిద్ధంగా వున్నప్పటికీ సబ్‌స్టేషన్ యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

గుంటూరుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ కరెంటు సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

జనగామ నియోజకవర్గంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు 100 వరకు అవసరమున్నా యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

వరంగల్‌జిల్లాలో ఓ.వై.టి. క్రింద రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కొరకు డబ్బులు కట్టినా యింతవరకు మెటీరియల్స్ యివ్వనందుకు నిరసనగా.

Sri K. Venkata Narsaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 958,75,67,000/- for Power Development by Rs. 100/-.

మధిర నియోజకవర్గంలో లో ఓల్టేజి సమస్యను తీర్చుతామని తీర్చనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of రూ. 958,75,67,000/- for Power Development by రూ. 100/-.

ఇందుర్తి నియోజకవర్గంలో సముద్రాల రెగొండ మధ్య ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్లు మంజూరి, అదేవిధంగా 40 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరి చేయనందుకు నిరసనగా

Sri N. Rammohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of రూ. 958,75,67,000/- for Power Development by రూ. 100/-.

మంగళగిరి నియోజకవర్గంలోవున్న వివిధ గ్రామాలలో వున్న ఆర్ డబ్ల్యు ఎస్ స్కీములకు కరెంటు కనెక్షన్స్ యివ్వనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of రూ. 958,75,67,000/- for Power Development by రూ. 100/-.

పశ్చిమగోదావరిజిల్లా యలమంచిలి మండలము కనకాయలంక గ్రామములో ఏడు హరిజన పేటలకు విద్యుద్దీకరణ 22 పోల్స్ అవసరమగును వెంటనే విద్యుద్దీకరణ చేయుటకు చర్య తీసుకోమని కోరిననూ యింతవరకు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of రూ. 958,75,67,000/- for Power Development by రూ. 100/-.

పశ్చిమగోదావరిజిల్లా ఆచంట మండలం భీమలాపురం పంచాయతి సాధువు ఆశ్రమం ఏరియాకు కరెంటు వెయమని వివిధ పర్యాయములు కోరిననూ యింతవరకూ వెయనందుకు నిరసనగా

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of రూ. 9,39,31,000/- for Science, Technology and Environment by రూ.100/-.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరిశోధనలకు కాలానుగుణంగా తగినన్ని నిధులను కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,39,31,000/- for Science, Technology and Environment by Rs.100/-.

కాలుష్యం నివారణకు తగిన చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

Chairman:- Cut motions moved.

The House is adjourned to meet again at 9.00 tomorrow.

(The House then adjourned at 2.58 p.m. to meet again at 9.00 A.M. on Thursday the 16th April, 1998.)

పేజి నెం.

5. హోంశాఖామంత్రి స్టేట్‌మెంట్‌పై చర్చ: .514

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము. .577

7. 1998 – 99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
గ్రాంట్లకొరకు అభ్యర్థన – ఏడవరోజు. .577

అభ్యర్థన నెం. XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి
అభ్యర్థన నెం. XLV - శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలు, పర్యావరణం
అభ్యర్థన నెం. XVI - పరిశ్రమలు
అభ్యర్థన నెం. XXXVII - నీటిపారుదల
అభ్యర్థన నెం. XLII - గనులు, ఖనిజాలు
అభ్యర్థన నెం. XXXVIII - చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. XXIII - కార్మిక ఉపాధికల్పన
అభ్యర్థన నెం. XL - గ్రామీణ మరియు చిన్నతరహా
పరిశ్రమలు.

(ప్రతిపాదించబడినవి)

---

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 104